THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

OFFICIAL REPORT

Hundred and eleventh day of the First Session of
The Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Monday, the 15th July, 1968.

The House met at Half-Past Eight of the Clock.

(Mr. Deputy Speaker in the Chair)

BUSINESS OF THE HOUSE

Sri C. V. K. Rao (Kakinada) :—Mr. Deputy Speaker, may I know whether the Speaker can go out of the Station when the House is meeting. I am glad that you are presiding.

Mr. Deputy Speaker :—There is no rule governing that point.

Sri C. V. K. Rao :—So, can he go like Ministers ?

Mr. Deputy Speaker :-The hon. Minister needs no clarification on that.

Sri C. V. K. Rao : I am glad that you are presiding. Apart from that I would like to equip myself with the necessary information.

Mr. Deputy Speaker :—Some opportunity has to be given to the Deputy Speaker also .....

(Laughter).

ORAL ANSWERS TO QUESTIONS.

CHILLIES PRODUCTION

2676 —

*5524 Q.—Sarvasri Tulabandula Nageswara Rao (Mangalagiri) and S. Vemayya (Sarvepalli) :—Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) the average annual production of Chillies in Andhra Pradesh ;

(b) the quantity exported to Ceylon from Andhra Pradesh every year since 1964 ; and

(c) the measures taken to gear up exports to U. S. A., Canada and other non-traditional market ?

The Minister for Agriculture (Sri P. Thimma Reddy) : -

(a) The average annual production of Chillies over the last five years is 1·07 lakhs tonnes.

(b) The total exports from India to Ceylon are as follows :

1964-65	..	11;759 Tonnes
1965 66	..	9,343 Tonnes
1966-67	..	5,877 Tonnes

Chillies from Andhra Pradesh were exported through other States. Direct exports to Ceylon from Andhra Pradesh were negligible.

(c) The Government of India are contemplating to send sale-cum-study teams to U. S. A , Canada, Middle East and South East Asian Countries for promotion of export of Chillies.

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—అసలు మనకు చిల్లీస్ గురించేకాదు. క్రాప్స్ చాలా కంట్రోలులేకుండా చేయడం జరుగుతున్నది. అంటే దేశంలో ప్రజల అవసరాలు యెంత, యితర దేశాలకు యెగుమతి చేసేటప్పుడు యెంత యెగుమతి సౌకర్యం వీటికి సంబంధించి యెంత ప్రొడక్షను సరిపోతుంది అనే పద్ధతిలో క్రాపు కంట్రోలు లేకుండా పోతుంది. దానికి యేదయినా కంట్రోలు మెజర్సు పెట్టి యే యే యెగుమతులు యెంతెంత పోతుంది, అవి మార్కెట్టుకు డంపు కాకుండా ఒడుదుడుకులు లేకుండా ఉంచడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. మరి పల్నాటి మిరపకాయ కారంగా ఉంటుందంటే అంత కారంగా లేదేమోనని పిస్తున్నది, పల్నాటి మనుష్యులను చూచినతరువాత. ఇటువంటి విషయాలు కేవలం మిరపకాయల మీదనే కాకుండా అక్కడ గడ్డ ఇటువంటిది కాబట్టి దాని మహత్మ్యం ఉండవచ్చు.

(శ్రీ) వి. సి. కేశవరావు (సంతనూతలపాడు) :—ప్రొడక్షన్ ఆఫ్ చిల్లీస్ కంట్రోలు లేకుండా పోతుంది, రైతులు ప్లాను, సిస్టులేకుండా వేస్తున్నారని చెబుతున్నారు. సమితుల దగ్గరనుంచి పైవరకు అగ్రికల్చరు డిపార్టుమెంటు వని చేస్తూనే ఉంది. వారు యేమి సలహాలు యిస్తున్నారు ? వారి యిష్టం వచ్చినట్లు పండించుకోనడానికి పర్మిషను యెందుకు యిస్తున్నారు ?

(శ్రీ) పి. తిమ్మారెడ్డి :—పండించుకోనడానికి పర్మిషను అవసరం లేదు, యిప్పుడున్న పరిస్థితులలో. రైతుకు యేది గిట్టుబాటుగా ఉంటే ఆ పంట వేసాడు. ఒక సంవత్సరం దేనికి మార్కెట్టు ఉందో చూచి దేనికి ఎగుమతి సౌకర్యముం దో చూచి గిట్టుబాటును బట్టిపంట వేస్తూ ఉంటారు.

(శ్రీ) జి. వెంకటరెడ్డి (పరచూరు) :—అధ్యక్షా, యు. ఎస్. ఏ. యితర మార్కెట్టు గల దేశాలు చూడడానికి డెలిగేషను సెంట్రలు గవర్నమెంటు పంపించడానికి ఆలోచిస్తున్నారని తలవిచ్చారు. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాన్ని విచారించారా ? ఎవరిని పంపించడానికి నిర్ణయం జరిగింది ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— డెలిగేషను పంపడానికి నిర్ణయం అయినట్టు ఉంది. ఎవరు పోతారనే వార్తలు కొద్దిగా వింటున్నాము. అది అగ్రికల్చరు మినిస్ట్రీ కాదు, కామర్సు మినిస్ట్రీ చేసేటట్లుగా ఉంది. డెలిగేషన్ను పంపేటప్పుడు యే రాష్ట్రంలో ఆయా పంటలు పండుతాయో యెక్కడ సమస్యగా ఉందో ఆ రాష్ట్రాలను సంప్రదించి యెవరిని పంపాలని ఆలోచన చేసి పంపితే బాగుంటుందని మనవిచేశాను. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వానికి ఆ ఆచారం ఉన్నట్లు లేదు. ఆ ఆచారాన్ని కొంచెం గట్టిపరచడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవిచేస్తున్నాను.

శ్రీ ఆర్. సత్యనారాయణరాజు (నర్సపూర్) :— లక్ష యేడువేల టన్నులు ఉత్పత్తి అవుతుందని చెప్పారు. జిల్లాలవారీ ఉత్పత్తి తెలిపిస్తారా ? చిల్లీసును ఉత్పత్తిచేసే రైతాంగానికి లోన్సు యిస్తున్నారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— జిల్లాలవారీగా అన్ని వివరాలు లేవు కాదగ్గర. ఇదివరకు ఒకటి రెండు దఫాలు యిచ్చినట్లు జ్ఞాపకం. రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యేదానిలో మూడవ భాగం గుంటూరు జిల్లాలో పండుతుందనుకుంటాను, తరువాత యిన్ ఆర్డర్ ఆఫ్ ప్రయారిటీ వచ్చేది కర్నూలు జిల్లా. తరువాత ఖమ్మం, తూర్పుగోదావరి.

శ్రీ సి. వి. కె. రావు :— అధ్యక్షా, మంత్రిగారు తెలిపిస్తూ కారం మనుషులకు యెక్కువయిందన్నారు, మిరపకాయలనుంచి మనుష్యులకు యెక్కిపోయిందని మంత్రిగారి అభిప్రాయమా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ప్రత్యేకంగా తూర్పుగోదావరిజిల్లాలో గొల్లపూడి మిరపకాయలు ప్రత్యేకమైన రంగు కలిగినవని వినికిడి అది కొంచెం విచారించి చెప్పవలసిన విషయం.

శ్రీ ప్రగడ కోటయ్య (చీరాల) :— అధ్యక్షా, ఇదే సమస్య గడచిన బడ్జెటు సెషనులో వచ్చినప్పుడు చిల్లీసు విడుదల రెండు సంవత్సరాలుగా తగ్గిపోయింది. ఎక్స్‌పోర్టు మార్కెట్టు పడిపోయింది. యెసెన్సు యెగుమతి చేయడానికి అవకాశాలు కనిపిస్తున్నాయి. అందుకు అవసరమైన మెషినరీ తీసుకువచ్చి చిల్లీస్ యెసెన్సు విదేశాలకు పంపించే యేర్పాటు చేయాలని ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు. మరి, గత బడ్జెటు సెషను అనంతరం నాలుగు మాసాలు జరిగిపోయినవి. దానిగురించి జరిగినటువంటి ప్రయత్నం యేమిటో తెలిపిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— బల్గేరియాలో ప్రత్యేకంగా యీ మెషినరీ ఉన్నట్టుంది. బల్గేరియా యెంబాసిడరు, ఆఫీసర్సు వచ్చినప్పుడు ముఖ్యమంత్రి గారుకూడా వారిని కలుసుకున్నారు, చర్చ చేసినారు. మన ఆఫీసర్లు నేను కూడా చర్చ చేసినాము. ఈ మధ్య కొంతమంది ఫారిన్ కంట్రీసుకు వెళ్ళి వివరాలు తెలుసుకోమని చెప్పడం జరిగింది. అగ్రో ఇండస్ట్రీయలు కార్పొరేషను ఫార్ములేటు చేసినారు. దాని ఆధ్వర్యం క్రింద యెక్కడ ఆ యిండస్ట్రీ పెడితే బాగుంటుందో పరిశీలన ప్రత్యేకంగా జరుగుతుందని మనవిచేస్తున్నాను.

(↓) కె. అంజనరెడ్డి (హిందూపూర్):—మనము ఏదో రైతులపైన అధిమానాన్ని ఒలకపోస్తూవుంటాము, ధరలు పెరిగినపుడు ప్రజలకు సౌకర్యము చేయాలని control చేస్తూ ధరలు తగ్గించేదానికి ప్రయత్నము చేస్తాము. ధరలు పడిపోయినపుడు రైతును save చేయాలనే ప్రయత్నము చేయడము లేదు. ఇప్పుడు ధరలు పడిపోయినవి. ఇప్పుడున్న సరుకును ఎరువుగా మార్చు చేయడానికి మార్గమేదయిన వుందేమో ఆలోచన చేస్తారా?

(↓) పి. తిమ్మారెడ్డి:—అది చక్కని సలహా రైతులకు చెప్పవలసినదిగా కన్పిస్తున్నది గౌరవసభ్యులు చెప్పినది. రైతుకు సహాయము చేయాలన్న sympathy అయినా express చేయడము తప్పు అనేటట్లుగా వుంటే అది చెప్పేదానికి లేదు రైతులగురించి ప్రభుత్వము ఎంత శ్రద్ధ చేస్తున్నదనేసంగతి గ్రామాలలో రైతులదగ్గర తెలుస్తుంది. Production కి అవసరమైన దోహదము చేయాలనే విషయముగురించి ఈ రాష్ట్రములో కావచ్చు. దేశములో కావచ్చు ఎక్కడైనాకూడ చూపవలసినంత శ్రద్ధ చూపలేకపోతున్నామనే విషయము మనవి చేస్తున్నాను. చిల్లీస్ గురించి చెబుతున్నారు. Adjournment motion యో, call attention యో వచ్చినట్లువుంది. చాల పంటలగురించి దేశములో ఈ రకముగావుంది. వచ్చేకాలములో మిగిలిన పంటలకు ఇలాంటి అధ్యాన్న దశ వచ్చే పరిస్థితులున్నవి అని మనవి చేస్తున్నాను. గౌరవసభ్యులు చాల ఆశక్తి చూపుతున్నారు. ఈ శక్తికి కొంచెము continuity వుండేటట్లుగా వుంటే నేను చేయగలిగిన పని ఎక్కువచేసే దానికి అవకాశమువుంటుంది.

(↓) ఎస్. వేమయ్య;— అధ్యక్షా, ఈ ప్రశ్న చాలముఖ్యమైనది. గత సంవత్సరమునుంచి ఎంత stock మూటలు కట్టి పడివున్నది? ధరవస్తే పంపుదామని చాలమంది చూస్తున్నారు అందువలన ఎంత stock వున్నదీ బోగట్టా వుంటే చెబుతారా?

(↓) పి తిమ్మారెడ్డి;—దానికి ఏర్పాట్లులేవు. దేశములో ఏ పంటకు సంబంధించి ఎంతెంత stock రైతులదగ్గరవున్నది అని చెప్పేదానికి మంచి ఏర్పాట్లు లేవు. అక్కడక్కడ వ్యాపారస్తులు. రైతులు, గౌరవసభ్యులు చెప్పిన దానినిబట్టి it is a rough assessment and not a clear calculation.

TURMERIC PRODUCTION

2677 *5523 Q.—Sri Tulabandula Nageswara Rao:—Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) the total area and the total production of Turmeric in Andhra Pradesh in the year 1964-65, 1965 66 and 1966-67;

(b) the quantities exported to foreign countries in the said years;

(c) the problems confronting the prospects of exports; and

(d) the measures to be taken to promote export of Turmeric?

Sri P. Thimma Reddy:— (a)

years	Area in Acres	Production in tons
1964-65 ..	49761	47232
1965-66 ..	43473	37135
1966 67 ..	35791	36499

(b) Direct export from Andhra Pradesh to foreign countries is negligible as turmeric is mainly exported from Bombay and Madras ports.

(c) Pakistan and China have emerged as powerful competitors to India. India's loading position in turmeric exports to Japan, Middle East and South East Asiatic Countries has been affected due to those countries importing from Pakistan, China, Burma and Thailand.

(d) The present demand for turmeric is mainly for being used as a safe colouring matter for food materials as its industrial importance has dwindled with the advent of cheaper synthetic dyes. Unless possibilities of utilising turmeric for other purposes are explored, the prospects of increasing the exports of turmeric from India in the near future appear to be somewhat limited on account of its limited uses in the importing countries and the keen competition from other producing countries.

(ఓ) టి. నాగేశ్వరరావు:—అధ్యక్షా, turmeric ని ఆదనముగా ఉపయోగించేదానికి new industrial and pharmaceutical uses వున్నవేమో రీసెర్చి చేస్తారా? మైసూరులో C. F. C. R. I ఒకటి వుంది. మనకు రీజనల్ రీసర్చి లేబొరేటరీ వున్నది. దుగ్గిరాలనుంచి ముడి కొమ్ములపైన polish చేసి మద్రాసునుంచి ఎగుమతి చేస్తూ వుంటారు. వాటిని Madras fingers అంటారు. అది powder form లో export చేస్తే foreign exchange earvings ఎక్కువ అవుతాయి. Would the Government encourage setting up of such industres?

(ఓ) పి. తిమ్మారెడ్డి:—Food Research Station లో గాని industrial or chemical research station లో గాని చూడవలసిన విషయము ఏమి జరుగుతున్నదో మనకు భోగట్టా లేదు, కనుక్కోవాలని చెబుతాను. export పనుపు కొమ్ములుగా చేయాలా లేకపోతే powder గా export చేయాలా అనే వివరాలు మన దగ్గర లేవు. ఏది export చేసినా receiving market యొక్క natureని బట్టి వుంటుంది. వారు powderగా తీసుకోంటారా అనేది కొంచెము భోగట్టా చేయించే దానికి ప్రయత్నము చేస్తాను.

(ఓ) కె. సి. శ్రీరంగయ్యనెట్టి (పిండ్లమాల):—అధ్యక్షా, పొగాకు exportకి council ఏర్పాటు చేసినట్లు పసుపు export కి కూడ ఏర్పాటు చేస్తారా? పసుపు ఆహార పదార్థాలకు సంబంధించినది దీనిని అన్ని దేశాలకు export చేసేదానికి ప్రయత్నము చేస్తారా?

(ఓ) పి. తిమ్మారెడ్డి:—చూస్తాము మంచి సలహాకే కమిటీ ప్రస్తుతము అవసరములేదు గవర్నమెంటు ఆఫ్ ఇండియాది Spices Committee అని వుంది. Turmeric కూడ spicesలో భాగమే దీని ఉపయోగాలు చాల వున్నవి.

(ఓ) వావిలాల గోపాలకృష్ణయ్య (నత్తెనపల్లి):—అధ్యక్షా ఏ commodity విషయము చెప్పినప్పటికి చైనా, పాకిస్తాన్, సిలోన్ పోటీ వస్తున్నవి అంటున్నారు. ఇక్కడున్న commodities release కోసము ప్రయత్నము

చేస్తారా? లేక దానిమీద వుంది అంటే కాని త్రవ్వడానికి పలుగుపార కొనడానికి ప్రయత్నము చేస్తారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—అంత సులభముగా ఇక్కడ కూర్చొని నిర్ణయము చేసే విషయము కాదు ఇది. అంతర్జాతీయ వ్యాపారానికి సంబంధించినది.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :— ఎన్ని సంవత్సరాలనుంచి అని. 20 సంవత్సరాలనుంచి ప్రతి సంవత్సరము పొగాకుకు, వేరుసనగకు, మిర్చికి తగాదా వచ్చి రైతాంగము ఇబ్బంది పడుతున్నది. ఆలోచిస్తున్నాము అంటే ఎన్నాళ్లు ఆలోచిస్తారు. రైతు చనిపోయే వరకు ఆలోచిస్తారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఎన్నాళ్ళు అంటే ఎన్నాళ్ళు అయినా పడవలసి వస్తుంది. ఆలోచిస్తున్నాము అనే మాట నేతకాని తనము అని చెప్పేదానికి బదులు వర్ణాయ పదముగా వాడవలసిన పరిస్థితి వుంది కొన్ని విషయాలలో అని మనవి చేస్తున్నాను.

(శ్రీ వై. వెంకటరావు (వేమూరు) :—అధ్యక్షా, దుగ్గిరాలనుంచి పసుపు export అవుతున్నది. మే 1 వ తేదీన దాదాపు 8 లక్షల రూపాయల పసుపు వర్షమువల్ల తడిసిపోయింది. దాచుకోడానికి sheads లేకుండా వున్నది. నేను ప్రశ్న వంపాను. ఇంకా రాలేదు. ఇది శీఘ్రముగా ఆలోచించి తొందరగా sheads ఏర్పాటు చేసే విషయమాలోచిస్తారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—అది తప్పని సరిగా చూడవలసినదే చూస్తాము.

ఒక గౌరవసభ్యుడు :—అధ్యక్షా, దుగ్గిరాల దగ్గర పెద్ద ఫాల్‌లో పసుపుకు సంబంధించి research station వుండేది. దానిని ఈ మధ్య ఎత్తి వేయడము జరిగింది. Production ని ఏ విధంగా improve చేయాలని పలవో రైతులకు ఇవ్వవలసిన పరిస్థితులలో ఇటువంటి research stations ని ఎత్తి వేయడము మంచిదికాదు. 1964-65 నుంచి ఇప్పటి వరకు చూస్తే చాల acreage తగ్గిపోయింది. పంట ఉత్పత్తి చాల వరకు తగ్గుతున్నది. ధరలు నిలకడగా వుండడమువల్ల రైతులు ఉత్సాహము చూపించేదానికి అవకాశము లేకపోతున్నది. మంత్రి నారాయణరెడ్డిగారు foreign countries కి వెళ్ళి వచ్చి, దానికి ఎక్కువ మార్కెటు వుండే అవకాశాలు వున్నవి అని చెబుతూ వచ్చారు అందువల్ల ఎక్కువ శ్రద్ధ తీసుకొని research station ని అక్కడ నెలకొల్పేదానికి తగిన వసతి కలుగచేస్తారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆ వివరాల గురించి శ్రద్ధ చేస్తాము.

(శ్రీ పి. గున్నయ్య (పాత పట్టణం) :— అధ్యక్షా, పసుపును ఇతర దేశాలకు ఎగుమతి చేస్తున్నాము అంటున్నారు. మందులలో ఉపయోగిస్తారు. స్త్రీలు ముఖానికి వ్రాసుకొంటారు. సినిమాలలో సబ్బులు వాడకముపైన advertise చేసినట్లుగా పసుపు గురించి కూడ advertisement చేయడానికి ఆలోచిస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఆలోచిస్తుంది.

శ్రీ పి. సుబ్బయ్య :— అధ్యక్షా, పసుపు పండించే రైతులలో నేను కూడ ఒకణ్ణి Turmeric yield పడిపోవడానికి తెగుళ్లు కారణము. ఇప్పుడు వచ్చే తెగుళ్ళను నివారించడానికి అగ్రికల్చర్ డిపార్టుమెంటు ఏ శ్రద్ధ తీసుకొనడము లేదు Dyes Chemicals కి వాడే పదార్థము. రంగులకు వాడే పదార్థము. ఫ్రాన్సుకు export చేసే వారము. ఇప్పుడు export చేయకుండా వుండడానికి కారణమేమి? ఉత్పత్తి తగ్గడమేనా? Quality లో ఏమైనా తేడా వచ్చినదా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— మొదలు ఇవాబు చదివినప్పుడు వినివుంటే తెలిసేది. Cheaper synthetic dyes వచ్చినందువల్ల, foreign market లో alternatives వచ్చినందువల్ల దీని export తగ్గినది. తెగుళ్ళు నివారణ చూడ లేదని చెప్పడము అన్యాయము.

శ్రీ పి. సుబ్బయ్య :— చూడలేదని కాదు. తెగుళ్ళు కనుక్కొని నివారించడానికి ఇంతవరకు పథకము తీసుకోలేదు.

శ్రీ పి. తిమ్మారెడ్డి :— చేయగలిగినంత శ్రద్ధచేస్తున్నారు. Research అనేది ఇక్కడ డబ్బు పెడితే అక్కడ ఫలితాలు వస్తాయనేది కాదు. It is a long drawn process ప్రయత్నాలు చేస్తున్నారు కొన్నింటిలో succeed అయినారు. కొన్నింటిలో కాలేదు.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) :— అధ్యక్షా, పసుపు. దనియాలు మిర్చిని రైతులు ఎక్కువగా పండిస్తున్నారు. మనము ధాన్యమును ఇతర దేశాల నుంచి తెప్పించుకొంటున్నాము. ఫలానా పంట తక్కువ భర్తు అవుతుంది కాబట్టి ఈ పంటలను రైతులు తక్కువగా పండించాలి. ధాన్యమును ఎక్కువ పండించా లనేది రైతాంగానికి చెప్పడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— ఏ వస్తువు ఉపయోగము ఎట్లా పెరుగుతుందో, తరుగుతుందో చెప్పడము కష్టము. Fore cast కొంతవరకు ఇవ్వడము సాధ్యము కాని clear fore cast యిచ్చినట్లయితే ఒక్కొక్క సారి ఒడుదుడుకులు మనము create చేసినవారమవుతాము అనిపిస్తున్నది.

శ్రీ కె. బుచ్చిరాయుడు (కొవ్వూరు) :— అధ్యక్షా, ఈ పొడరు వాడకము వల్ల పసుపు వాడకము మనదేశములో తగ్గుతున్నదేమో! అందువల్ల powder imports ని తగ్గించి పసుపును ఎక్కువగా వాడేటట్లు చేస్తారా?

శ్రీ పి. తిమ్మారెడ్డి :— అది నిజమే. దాన్ని గురించి ఏదైన చెబితే బాగుంటుంది. ఈ మధ్య నా దగ్గరకు కొంత మంది వచ్చారు. Powder లో ఇతర వస్తువులు కలపడము వల్ల ఆడవారి ముఖాన వెంట్రుకలు ఎక్కువ అయిపో తున్నవి. అది లేకుండా ఉండేదానికి foreign market లో నుంచి demand వుంటుందేమో చూడండి అని చెప్పారు. మంచిది అని చెప్పాను.

శ్రీ ఎం చినవ్వాగయ్య (ప్రత్తిపాడు) :—అధ్యక్షా, రైతుల యందు ప్రేమ చూపుతున్నట్లు కన్పిస్తున్నది. నాటుపొగాకుకు మిర్చికి, పసుపు మార్కెట్టు మంద

ండిగా వుంది. తిరిగి వ్యవసాయము చేసుకొనలేని స్థితిలో వున్నారు. కాబట్టి రైతుల దగ్గరవున్న సరుకును warehousing godowns కి తెప్పించి loans అయినా ఇప్పిస్తారా అని అడుగుతున్నాను.

(శ్రీ పి. తిమ్మారెడ్డి :— Warehousing godowns లో పెట్టుకొనే దానికి కావలసిన వసతులు చేసేదానికి ప్రభుత్వము సిద్ధముగా వున్నది. కాని పండించిన దానిని మార్కెటు చేసేదానికి ఒక్క రాష్ట్ర ప్రభుత్వమే కాకుండా రైతుకు అవసరమైనంత సహాయము చేయగలిగిన పద్ధతిలో లేదని మనవిచేస్తూ కేంద్రప్రభుత్వానికి వివరాలు ఎప్పటికప్పుడు వ్రాస్తున్నాము. గౌరవ సభ్యులు మిగతా వాటిని తగ్గించి వ్యవసాయము వ్యవసాయ వస్తువులు వాటి ధరలు processing export గురించి ఎక్కువ శ్రద్ధ సహకారము ఇచ్చినట్లుగా వుంటే ఇంతో అంతో సాధించగలము అనే ధైర్యం వుంటుంది.

PURCHASE OF TRACTORS ON HIRE PURCHASE

2678—

*5318 Q —Sri T, C. Rajan (Palamaner) : -Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether it is a fact that one ryot who has been alloted a tractor on hire purchase system in the year 1954 in Alur Taluk, Kurnool District is not traceable ;

(b) if so, what was the cost of the tractor and how much he is due towards that loan ;

(c) is it a fact that the same tractor was traced in September, 1961 by the Police but not seized ;

(d) what is the name of that ryot ; and

(e) what action does the Government propose to take to recover the above loan ?

Sri P. Thimma Reddy :—(a) No, Sir.

(b) The cost of the tractor supplied is Rs. 22,577/-. A sum of Rs. 22.269 40 together with penal interest at 6% per annum is still due from the loanes.

(c) Yes, Sir, This tractor was seized finally in 1967.

(d) The name of the ryot is Sri Siddanna Goud.

(e) Action is being taken to recover the amount under the Revenue Recovery Act.

(శ్రీ టి. సి. రాజన్ :—అధ్యక్షా, మొదటిప్రశ్నకు P. A. C. ముందు ఆయన అడ్రసు తెలియలేదని ప్రభుత్వము చెప్పినది. మంత్రిగారు మొదటి ప్రశ్నకు 'no' అంటున్నారు. ఆయన అడ్రస్ తెలియనందువల్ల వసూలుకావడము లేదని చెప్పారు. అది ఎంతవరకునిజము ?

(శ్రీ పి. తిమ్మారెడ్డి :—బహుశా గౌరవ సభ్యులు P. A. C. కి పోయినపుడు ఆతను trace కాలేదేమో. తరువాత trace అయిఉండవచ్చు. పేరు మనవిచేశాను. చాల కాలము నుంచి pending లో వున్నది. ఆలూరు

తాలూకా కరువుప్రాంతము. 10 సంవత్సరాలలో 8 సంవత్సరాలు famine అనే పేరుతో వసూలు చేసేదానికి వీలులేకుండా postpone జరుగుతున్నది. ఈ tractor ఎక్కడ వున్నది చూసి seize చేశారు. ఆ రైతు మీద prosecution పెట్టారు Land Revenue Recovary Act.క్రింద వసూలుచేయడానికి ప్రయత్నము చేస్తున్నారు.

(శ్రీ ఎ. భాస్కరరావు (కంకిపాడు):—అధ్యక్షా, Agriculture Refinance Corporation ద్వారా tractors సప్లైచేసే పథకము ఏమైనవున్నదా?

Sri P. Thimma Reddy:—We have not formulated a policy, Sir.

(శ్రీ జి. సి. వెంకన్న:—అధ్యక్షా, చాల tractors spare parts లేక చెడిపోయి పడిఉంటున్నవి. అటువంటివాటికి సహాయము చేసి ఉపయోగించడానికి ప్రయత్నము చేస్తారా:—

(శ్రీ పి. తిమ్మారెడ్డి:—చాలా ముఖ్యమైన విషయము కాని ఇప్పటి ప్రశ్నకు సంబంధించలేదు.

(శ్రీ జి. మల్లారెడ్డి (పెద్దపల్లి):—అధ్యక్షా, మన రాష్ట్రములో tractors tyres లేకుండా idle గా పడివున్నది. వాటిగురించి ప్రభుత్వము చర్యతీసుకోనంత వరకు అవి దొరకవు అంటున్నారు. వాటి గురించి ప్రయత్నము చేస్తారా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:—Tractors తో సంబంధమువున్న అందరము రేపు మధ్యాహ్నము కొత్త అసెంబ్లీ హాస్టలులో పైన సమావేశము అవుదాము. ఆఫీసర్సును పిలుస్తాము tractors కి సంబంధించి ఏమిచేయాలి ఎట్లాచేయాలి నిర్ణయము చేసుకొందాము. I will circulate the time also to-day.

(శ్రీ చౌదరి సత్యనారాయణ (పొందూరు):—అధ్యక్షా, ముందు డబ్బు deposit చేయనిదే tractors సప్లై చేయరుగదా వీరుఇంతబాకీ వుండడానికి కారణమేమి?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఏదో రైతులు బ్రతుకుదామని అప్పులు చేస్తారు. Tractors తీస్తున్నారు. Spares లేక, నడుపుకోవడము చేతకాక, దానికి తోడు tractor నడుపుకోడానికి oil ధర పెరగడము. అన్నింటికన్న పెద్దది వర్షాలు కురవక వాటిని ఉపయోగించుకోనలేక పోయారు. దానిమీద వడ్డీజాస్తి అయి దెబ్బతినడము జరుగుతున్నది. అందువల్ల అప్పులు తీసుకొని అప్పుడప్పుడు ఇబ్బందులు పడుతూ వుంటారు.

(శ్రీ కె. మునుస్వామి (సత్యవేడు):—అధ్యక్షా! Tractor లు జిల్లా పరిషత్తు leval లో వారి అధీనంలో వుండడంవల్ల, కొన్ని సమితిలకు అందడం లేదు. ఈ Tractors సమితి level లో వుంది వాళ్ళ ద్వారా అక్కడవున్నటు వంటి రైతులకు అందజేసి సహాయం జేయడానికి అవకాశాలైనా వున్నయా?

(శ్రీ పి. తిమ్మారెడ్డి:—ఇపుడు జిల్లా పరిషత్తు దగ్గరలేవు, పరిషత్తుల దగ్గరలేవు, గవర్నమెంటు వద్దనూలేవు. ట్రాక్టర్లై లేకుండా జేసుకున్నాము.

ఇపుడు Buldogersలే వున్నాయి. కాని ట్రాక్టర్లు గవర్నమెంట్ నడపడం లేదు.

శ్రీ డి. వెంకటేశం (కుప్పం) :—అధ్యక్షా ! మంత్రిగారు యీ ప్రశ్న పైన సమాధానమిస్తూ ట్రాక్టర్లు పైర్లులేవు, యీ విషయాన్నిగురించి మీరేమైనా ఆలోచిస్తారా అంటే, conference పెట్టి మాట్లాడతాము అంటున్నారు. అయితే మాట్లాడిన యెన్ని సంవత్సరాల లోపల పైర్లు వస్తాయో దయచేసి తెలపిస్తారా ?

శ్రీ పి. తిమ్మారెడ్డి :—ఇవి యెన్నో సంవత్సరాల నుంచో యెన్నో యుగాలనుంచో పైరులనే వాళ్ళ మొహాలు చూడకుండా ప్రభుత్వాలు నడిచినాయి. యిప్పుడైనా కొంచము శ్రద్ధ వేస్తునందుకు సంతోషపడదాము. వీరు తెలుసుకుంటే అన్ని విషయాలు మాట్లాడుకోవచ్చు.

DELIMITATION OF MANDASA AND ITCHAPURAM SAMITHIS

2679—

*5353 (A) Q.—Sarvasri G. Latchanna and S. Jagannatham (Narsannapeta): Will the the hon. Minister for Panchayati Raj be pleased to state :—

(a) whether it is a fact that panchayat samithis of Mandasa and Ithcapuram in Srikakulam district have been delimited and reconstituted by an order dated 7-11-1967 ;

(b) if so, the reasons therefor ;

(c) whether a copy of the G. O, be placed on the Table of the House ;

(d) whether any representation dated 2-8-1967 received by the Government from Sri S. Jagannadham, M. L. A. for delimitation and reconstitution of Panchayat Samithis of Narasannapeta, Kotabommali, Pathapatnam and Kothuru in the same district ; and

(e) if so, the action taken thereon ?

The Minister for Panchayat Raj (Sri T. Ramaswamy) :—

(a) Yes, Sir.

(b) The redelimitation was ordered to reduce the vastness of the area of Mandasa Panchayat Samithi and to make equitable distribution of work among the Block Development Officers of Mandasa and Itchapuram.

(c) A copy of the G. O. has been laid on the Table of the House.

(d) Yes, Sir.

(e) The Government have informed Sri S. Jagannadham, M. L. A., that after careful examination of the matter, the Government have considered it not necessary to disturb the present set up of blocks.

PAPER PLACED ON THE TABLE OF THE HOUSE

(Vide answer to L. A. Q. No. 2679 (*5353 starred)

GOVERNMENT OF ANDHRA PRADESH

ABSTRACT

Panchayati Raj— Srikakulam District—Mandasa and Ichapuram blocks—Redelimitation—Reconstitution of concerned Panchayat Samithis—Orders—Issued.

Panchayati Raj (Samithi I) Department.

G. O. Ms. No. 795 Dated 7th November, 67.

Read the following :

1. G.O.Ms. No. 532, Panchayatiraj Department, dated 15-5-64.
2. From the District Collector, Srikakulam, Lr. No.Rc. 3144-67 E1. dated 22-6-67.

ORDER :

Mandasa block in Sompeta taluk of Srikakulam district was delimited in the G.O. first read above with the following firkas :

1. Sompeta firka (full)
2. Kanchili firka (full)
3. Kolluru firka (full)
4. Baruva firka (full)
5. Karlam firka (full)
6. Mandasa firka (full)
7. Sirupuram firka (full)
8. Haripuram firka (full)
9. Makharajola firka (full)

2. In his letter second read above, the District Collector, Srikakulam, has reported that Mandasa Panchayat Samithi is the biggest block and that its neighbouring block Ichapuram is the smallest block in the district. In order to reduce the vastness of the area of Mandasa Panchayat Samithi and to make equitable distribution of work among the Block Development Officers of Mandasa and Ichapuram, the District Collector, Srikakulam has submitted proposals for tagging on Kanchili and Kolluru revenue firkas of Sompeta taluk to Ichapuram Panchayat Samithi.

3. The Government have after careful consideration, accepted the proposal of he District Collector, Srikakulam as this will not involve any financial commitment the Government accordingly direct that the appended Notification to I be published in the Andhra Pradesh Gazette. Consequent on the redelimitation, the following will be the revised specifications of the two Blocks.

	Panchayats	Area in Sq. miles	Population
Ichapuram	66	140-40	1,19,610
Mandasa	66	158-63	1,18,638

4. Consequent on the redelimitation of Mandasa and Ichapuram blocks the Panchayat Samithis constituted for the Mandasa and Ichapuram blocks have to be reconstituted. The Government also direct that the appended Notification II be published in the Andhra Pradesh Gazette.

5. The Director Government Printing Press, Hyderabad is requested to send 50 printed copies of each of the two Notifications to Government in Panchayati Raj Department and one copy of each of the two Notifications to the District Collector, Srikakulam, the Secretary, Zilla Parishad, Srikakulam and the Block Development Officers, Mandasa and Ichapuram blocks.

APPENDIX

NOTIFICATION I

In exercise of the powers conferred by sub-section (2) of section 3 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 (Andhra Pradesh Act No. XXXV of 1959,) the Governor of Andhra Pradesh hereby makes the following amendments to the Notification issued with G.O. Ms. No. 532 Panchayati Raj Department dated the 15th May, 1964 and published in Andhra Pradesh Gazette Part VII—Extraordinary dated the 18th May, 1964.

AMENDMENTS

In the Schedule to the said Notification relating to Srikakulam district.

(1) in colum (5) against Mandasa Block relating to Tekkali Revenue Division delete 2 Kanchili firka (full) and 3. Kolluru firka (full) and renumber the serial number 4,5,6,7,8 and 9 as 2,3,4,5,6 and 7 respectively;

(2) in column (5) against Ichapuram Block relating to Takkali Revenue Division and "3. Kanchili firka (full) and 4. Kulluru firka" (full).

NOTIFICATION-II

In exercise of the powers conferred by Sub-section (3) of section 3 and sub-section (12) of Section 14 of the Andhra Pradesh Panchayat Samithis and Zilla Parishads Act, 1959 (Andhra Pradesh Act XXXV of 1959), the Governor of Andhra Pradesh hereby reconstitutes (1) the Mandasa and Ichapuram Panchayat Samithis as redelimited by the Notification issued with G.O. Ms. No. 795 Panchayati Raj Department, dated the 4th November, 1967 and published in the Andhra Pradesh Gazette; and

(2) the various Standing Committees of the said Panchayat Samithis and directs that the Presidents, Vice-Presidents, the elected and the nominated members of the said Panchayat Samitais and also the members of all the Standing Committees thereof who were in office immediately before the re-delimitation of the said Blocks and who are otherwise qualified to hold such offices in the reconstituted Panchayat Samithis or its Standing Committees, as the case may be, shall continue to hold such offices in the reconstitued Panchayat Samithis or its Standing Committees as if they were elected or nominated so such offices, as the case may be.

(శ్రీ) ఎస్. జగన్నాధం :— Delimitation అన్నది, యెవరైనా దరఖాస్తు పెడితే, మీరు delimitation proposals పెట్టారా? లేకపోతే ప్రభుత్వం మీ అంతట మీరే delimitation ప్రారంభించారా?

(శ్రీ) టి. రామస్వామి :—అధ్యక్షా! 1964 వ సంవత్సరములో ఒక High Power Committee ని వేసి delimitation చేసినామండి. ఇపుడెవరేని petition పెడితే delimitations చేస్తామండి.

(శ్రీ) ఎన్. రాములు :—మందస సమితిలోని కొంత భాగం తీసి యిచ్చాపురం సమితిలో కలిపారు. Government తమంతటతామే యీ చర్య తీసుకొన్నదా? లేకపోతే దరఖాస్తు పెడితే కలిపారా?

Sri T. Ramaswamy :—A representation was made by Sri M Tulsi Rao, Advocate, member, Panchayat Samiti, Mandasa. వారి ప్రతినిధి పంపిన మీద examine చేసి చేసినామండి.

(శ్రీ) జి. శివయ్య (పుట్టూరు) :—జిల్లాకొక సమితి పెట్టేలాగ ప్రభుత్వం ఆలోచిస్తున్నదని వినబడుతున్నదండి. అది నిజమేనా? అది Congress Party లో discuss చేసి, చాళ్ళంతాకూడ recommend చేసినారనికూడ వినబడుతున్నదండి. తరువాత అట్లా చేయకుండాపోతే పుత్తూరు పంచాయితీసమితి చాలపెద్దది. It is bigger and right from Tirupati to Madras border. చానినేమైనా రెండుగా చేయడానికి అవకాశం వుందా?

(శ్రీ) టి. రామస్వామి :—అధ్యక్షా తాలూకాకొక పంచాయతి సమితి వుండాలని suggestions వచ్చినాయండి. అది దీర్ఘకాలికమైన ఆలోచన చేయాలి. చాలా విషయాలు ఆలోచించాలి. ఇప్పుడు పుత్తూరు సమితి గురించి గౌరవ సభ్యులు అడిగినారు. If any representation is given I will get it examined by the Collector. If there is possibility, I will certainly look into the matter.

(శ్రీ) పి. గున్నయ్య :— పాత పట్నం నుంచి కొన్ని గ్రామాలను కొత్తూరు సమితికి, కొత్తూరు సమితిలోని కొన్ని గ్రామాలను పాతపట్నం సమితికి కలపమని, యీ మధ్యనే ఒక Representation యిచ్చినాము. అవి యేరవతల కొన్ని, యేరు యివతల కొన్ని వున్నాయి. అవికూడ విభజన చెసే యేర్పాటు చేస్తారా?

(శ్రీ) టి. రామస్వామి :—అధ్యక్షా! వేరే ప్రశ్న వేస్తే సమాధానము చెప్తానండి.

(శ్రీ) ప్రగడ కోటయ్య :—అధ్యక్షా! తాలూకాకు ఒక సమితిని యేర్పాటు చేయాలనే ప్రతిపాదన గురించి ఆలోచించేటప్పుడు యీ Blocks revise చేసి తాలూకాలతోపాటు, Co-terminus చేస్తారా, లేకపోతే ఇప్పుడు వున్నటువంటి సమితుల సంఖ్యకు అనుకూలంగా, తాలూకాలన్నీ revise చేయాలనేటటువంటి ఆలోచన ప్రభుత్వము ముందున్నదా?

(శ్రీ) టి. రామస్వామి :—అధ్యక్షా! యింకా నిర్ణయంమీ తీసుకోలేదండి. తాలూకాను, సమితిగా మార్చాలా? సమితిని Co-terminus గా చేయాలా?

లేకపోతే సమితికి తాలూకా Co-terminus గా చేయాలా అనే నిర్ణయం ఇంకా తీసుకోలేదండి, దానికి చాలా administrative difficulties వున్నాయి. దానికి అవన్నీ విచారించి నిర్ణయం తీసుకోవాలండి.

(శ్రీ) కె. ప్రభాకరరావు :—అధ్యక్షా ! రేపురాబోయే సమితి elections లో యివుడు వుండేటటువంటి సమితి limits ను యిట్లాగేవుంచి statistics maintain చేస్తారా ? లేకపోతే distrub చేయడానికి proposals యేమైనా వున్నాయా ?

(శ్రీ) టి. రామస్వామి :—ప్రస్తుతం అటువంటి ఆలోచన యేమి లేదండి.

(శ్రీ) కె. మల్లారెడ్డి :—అధ్యక్షా ! ఇప్పుడు పంచాయతి సమితుల విషయంలో delimitation జరిగిన తరువాత సరిహద్దుల గురించి ప్రతిజిల్లాలోమీకు ఆక్షేపణలు వస్తాయి. ఆ ఆక్షేపణలు మీకు ముఖ్యంగా ప్రతి సమితి విషయంలో రాక పోవచ్చు. కాని కొన్ని సమితుల విషయంలో మాత్రం చాలా అన్యాయం జరిగిందని, అక్రమం జరిగిందని, అన్‌వర్డి అయినటువంటివనే ఆక్షేపణలున్నవి. అటువంటప్పుడు ఆయా జిల్లాలలోని శాసన సభ్యులనందరిని పిలిచి మీరు ఒక్కొక్క జిల్లా చొప్పున మీరు నిర్ణయాలు తీసుకొని రేపురాబోయే పంచాయతి సమితుల, గ్రామపంచాయతీల elections కు ముందే చేస్తే బాగుంటుందని, నాదొక సలహా. మీరు ఆ కార్యక్రమం యిప్పటినుంచే ప్రారంభిస్తారా ?

(శ్రీ) టి రామస్వామి :—అధ్యక్షా ! నాకేమీ అభ్యంతరంలేదండి. గౌరవ సభ్యుల suggestion బాగానేవుందండి. కాని ముందుగా ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొన్న తరువాత, అపని చేస్తే బాగుంటుందేమోనండి. ఎందుచేతనంటే యేది సమితిగావుండాలి ? తాలూకాకొక సమితివుండాలా ? లేకపోతే రెండు లక్షల జనాభాకు వుండాలా ? ఈ నిర్ణయం మేము తీసుకున్న తరువాత ఆలోచన చేస్తే బాగుంటుంది.

(శ్రీ) సిహెచ్. రాజేశ్వరరావు (సిరిసిల్ల) :—ఈ development blocks అనేదృక్పథం ప్రారంభమైనప్పుడు గ్రామములకు చిన్నచిన్న groups గా చేసి వాటి అభివృద్ధి పైన ఎక్కువ corcentrate చేయాలనే అభిప్రాయంతో ప్రారంభమై చివరకు తాలూకాలలో merge చేసి తాలూకాలు, బ్లాకులు ఒకటే అని అసలు development దృక్పథానికే తిలోదకాలిచ్చే కార్యక్రమాలనీ, తాలూకాకు ఒక block గా కాకుండా చిన్నచిన్నవి ఎక్కువగాచేసే అభివృద్ధి చేసే ఆలోచించి అలాగే చేయడానికి వెంటనే ప్రయత్నం చేస్తారా ?

(శ్రీ) టి. రామస్వామి :—మొట్టమొదట ఆలోచన గౌరవ సభ్యులు చెప్పినట్లుగానే తక్కువ గ్రామాలలో development బాగా జరగాలని ఆలోచన చేయడం జరగింది, అందుచేతనే 443 పంచాయితీ సమితులను ఏర్పాటు చేయడం జరిగింది. కాని ఖర్చులు ఎక్కువవుతున్నాయని కొంత economise చేయాలనే ఉద్దేశ్యంతో వాటిని 821 బ్లాకులకు తగ్గించడం జరిగింది. కాని యింకా తాలూకాకొక బ్లాకుఅనే విషయంలో మాత్రమే ఆలోచించాలి. దాని కి చాలా కష్టాలున్నాయి. ఉద్యోగస్థులకు కూడా పాపం కొన్ని కష్టాలు కల్గుతాయండి. ఈ విషయాలనన్నటిని తలోచించి చేయాలి. నేను personnel గా

దానికి వ్యతిరేకిస్తాను. ఎందుచేతనంటే తాలూకా కొక block చేసినట్లయితే చాలా కష్టాలు వస్తాయి.

(శ్రీ) వి. సి. కేశవరావు :—అధ్యక్షా, పంచాయితీ సమితులలో తాలూకా set up కి Assembly constituencies set upకి ఎక్కడా ఏమీ సంబంధం లేదండి వీటన్నింటిని కలిపి Revenue Department, పంచాయితీ రాజ్ Department, రెండింటికీ coordination తీసుకువచ్చి ఏమైనా సమన్వయంచేసి constituenicies ఇవన్నీ సక్రమంగా, సమంగా వుండేటట్లు చేయడానికి ప్రభుత్వానికేమైనా proposal వుందండి ?

(శ్రీ) టి. రామస్వామి :—Assembly Constituencies కి వీటికి ఏమీ సంబంధం లేదండి. ఇవి administrative units. Assembly Constituencies 10 సంవత్సరాల కొకసారి మారుతూంటాయండి. వీటిలో అట్లా మార్పులు రావడం అంత మంచిది కాదండి. Administrative units కావడంవల్ల యివి కొంచెం యించుమించుగా permanent గా వుండాలి.

(శ్రీమతి జె. ఈశ్వరీబాయి (ఎల్లారెడ్డి) :—అధ్యక్షా ఈ సమితి ప్రెసిడెంట్లు చాలా అవకతవకలు చేస్తున్నారండి. Talukawise గా చేసి, ఈ సమితులకు ఎత్తి పారేసే programme ఏదైనా ప్రభుత్వం దగ్గర వుందాండి ?

(శ్రీ) టి. రామస్వామి :—గౌరవ సభ్యుల అభిప్రాయంతో నేను ఏకీభవించడంలేదండి. పాపం ఏమీ ఆవకతవకలు వారు చెయడంలేదు. కొద్దిగా ఎప్పుడో ఏదో ఆవకతవకలు వుంటే వుండవచ్చును. ప్రపంచంలో తప్పు అసు ఉండవనినేననడం లేదండి. కాని అందరూ చేస్తున్నారు. లేకపోతే ఎక్కువ మంది చేస్తున్నారనే విషయంతోనేను ఏకీభవించనండి. సమితులు ఎత్తి వేయడం ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదని మనవిచేస్తున్నాను.

Ousting of Teachers in Zilla Parishads

2680—

* 2699-(X) Q.—Sri Vavilala GopalaKrishnayya :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the Teacher and staff working for a long time were ousted and fresh personnel selected ignoring the existing staff by the Zilla Parishads in Panchayat Raj Institutions ; and

(b) if so, will the Government consider allowing preferenc to the existing staff to save them from forced un-employment ?

[The Minister for Panchayath Raj deputised the Minister for Education and answered the questions] (Sri T. Ramaswamy):—(a) Appointments in the institutions under the Parishads and Samithis are made from the lists of candidates selected by the District Selection Committees. If no selected candidates are available, temporary appointments will be made, and they will be ousted as and when the candidates selected by the District Selection Committees become available. While such oustings are made, it is possible, that persons who have put in some service also get effected.

(b) It is for the candidates to appear before the District Selection Committee and get themselves selected for continuing in service. If any specific instances of hardship are pointed out, Government will enquire into such cases.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా! ప్రపంచం ఎట్లా వుంటుందన్న ప్రశ్నకు చెప్పే జవాబున్నట్లున్నదండి జవాబు. మీకూ తెలుసు మాకూ తెలుసు ఎంతమంది teachers ను తీసేసి వెళ్లగొట్టేస్తున్నారు. అసలు Selection Committee అని అంటున్నారు. ముందుగా వచ్చిన వాళ్లను వెళ్లగొట్టేస్తున్నారు. ఇది రోజూ జరుగుతున్న దానిని గురించి specific instances ఏమైనా వుంటే మా దృష్టికి తీసుకురండి అంటారు. సముద్రంలో సీళ్లు కొలవడానికి మానిక తీసుకువస్తే అన్నట్లుగా దీనికి జవాబు చెప్పడానికి ఆలోచిస్తున్నట్లు. ఇది general గా జరుగుతూనే వున్నది; మీరు 5 సంవత్సరాలుగా, 6 సంవత్సరాలుగా వున్న వాళ్లను కూడా తీసిపారేస్తున్నారు. వీళ్లకేమైనా preference యిచ్చే ఆలోచన ఏమైనా ఉందా? అసలు వాళ్ళను తీసివేయడానికే ఈ కమిటీని వేశారా?

శ్రీ టి. రామస్వామి :— జిల్లా సెలక్టు కమిటీలంటే Public Service Commission ఎట్లాగయితే State కి వుందో అట్లాగే జిల్లాకు కావలసినటువంటి ఉద్యోగస్థులందరినీ select చేయబడినటువంటి సెలెక్షన్ కమిటీలండి. ప్రతివారు సెలెక్టు కావాలండి. Service Commission candidates లేకపోతే temporary గా వేస్తారు. తరువాత Public Service Commission candidates వచ్చిన తరువాత వారిని oust చేస్తున్నారు కదా. ఆ విధంగానే వీరిని oust చేయవలసి వచ్చిందండి 5, 6 సంవత్సరాలుగా work చేస్తున్నటువంటి వారినెవరినైనా తీసినట్టయితే మా దృష్టికి తీసుకువస్తే గవర్నమెంటు దానిని తప్పకుండా ఆలోచిస్తుంది.

శ్రీ పి. గోవర్ధనరెడ్డి (మునుగోడు) :—అధ్యక్షా! ఈ ప్రశ్న మన selection committee question కాదనుకుంటాను. ఎందుకంటే selection committee select చేయకూడదని, Government G. O. pass చేసింది. ఆ G. O. తరువాత temporary ఉద్యోగులను జిల్లా పరిషత్తుల్లో వేసుకుంటున్నారు. కాని గవర్నమెంటు retrench చేయమన్నప్పుడు కొంతమంది ఉపాధ్యాయులను తొలగించడం జరుగుతున్నది. మరల కొత్త వారిని వేసుకోవడం జరుగుతున్నది. కాని వేసుకున్నప్పుడు పాత వారినే వేసుకోవాలి అని ప్రభుత్వం ఒక ఉత్తర్వు జారీ చేసింది. కాని మా నల్లగొండ జిల్లా పరిషత్తు మాత్రం దానిని ఖాతరు చేయడం లేదు. తమవారినే కొత్తగా వేసుకోవడం జరుగుతున్నది. ఈ విషయంలో వెంటనే ప్రభుత్వం చర్య తీసుకుని అటువంటిది కాకుండా, ఇది వరకు పని చేసిన తాత్కాలిక teachers నే మరల వేసుకునేట్లు ప్రయత్నం చేస్తారా?

శ్రీ టి. రామస్వామి :—అధ్యక్షా! Temporary candidates ను వేసుకున్నప్పుడు మూడు మాసాలకంటే ఎక్కువ కాలం పుంచకూడదు, మరల reappoint చేయాలి వారిని. అందువల్ల ఎల్ల కాలం వుంచడానికి వీలులేదు. Temporary candidates must go.

(శ్రీ పి. గోవర్ధన రెడ్డి :—మన రాష్ట్రం లో మొన్న academic year ప్రారంభం అయినప్పుడు ఎంత మంది teachers ను తీసివేసారు? మొదట ప్రభుత్వం యిచ్చిన వాగ్దానాలకు విరుధంగా ఈ teachers ను large scale లో ఎందుకు retrench చేసారో తెలపిస్తారా?

(శ్రీ టి. రామస్వామి :—అధ్యక్షా! అది వేరే ప్రశ్నండి.

(శ్రీ పి. గోవర్ధన రెడ్డి :—ఇందులో ousted అని వుంది కదండి.

(శ్రీ టి. రామస్వామి :—ఇందులో ousted teachers number చెప్పలేదు.

(శ్రీ కె. గోవిందరావు (అనకాపల్లి) :—మరి State మొత్తం మీద ఎంత మని oust చేసారో ఆ number చెప్పకపోతే ఎట్లా?

Mr. Deputy Speaker :—The question is "Whether the teachers and staff working for a long time were ousted and fresh personnel selected ignoring the existing staff by the Zilla Parishads in Panchayati Raj institutions?"

(శ్రీ కె. గోవిందరావు :—అవును. ఎంత మందో తెలియచాండి?

(శ్రీ టి. రామస్వామి :—అధ్యక్షా! నేను అర్థం చేసుకున్నంతవరకు District Selection Committees సెలెక్టు చేసిన condidetes వచ్చిన తరువాత temporary గా వున్న వారిని oust చేస్తున్నారా లేదా అనే ప్రశ్నగా అర్థం చేసుకున్నానండి. Number of teachers కావాలంటే I will place the information on the Table of the House, Sir.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు అర్థం చేసుకునే జవాబు చెబుతున్నారా?

(శ్రీ టి. రామస్వామి :—నేను అర్థం చేసుకుని జవాబు చెప్పకపోతే, మరి ఎట్లా చెబుతానండి?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—వావిలాల గోపాలకృష్ణయ్యగారు అడిగిన దాంట్లో "whether the teachers and staff working for a long time were ousted and fresh personnel...." అని ఉంది.

(శ్రీ పి. గోవర్ధన రెడ్డి :—అధ్యక్షా! నేను అడిగిన ప్రశ్న వేరు, వారు యిచ్చే జవాబు వేరు. అది వాస్తవానికి పూర్తిగా దూరంగా వున్నది. Temporary Candidates one year 1 1/2 years గా పని చేస్తున్నారు. వారిని తొలగించినప్పుడు క్రొత్త వారినివేసే ప్రశ్న ఉత్పన్నం కాదు. ఖాళీలు వచ్చినప్పుడు పని చేసిన వారికే తిరిగి వేసుకోవాలిగాని, three months అనేది ఎక్కడా లేదండి. One year, 1 1/2 year temporary వారు continue అవుతున్నారు. ఇప్పుడు District Select Committee ప్రశ్న arise కాదు.

(శ్రీ టి. రామస్వామి :—ఇప్పుడు, ఇటువంటివారిని District Selection Committee Candidates వచ్చినప్పుడు oust చేస్తారా అని అడిగారండి. District

Select Committee Candidates వచ్చినప్పుడు ఈ temporary గా పనిచేసే వారిని oust చేస్తారండి.

(శ్రీ ఆర్. మహానంద (పర్కి) :—అధ్యక్షా! మంత్రివర్యులు సెలవియ్యడంలో

(శ్రీ వాసిరాజు గోపాలకృష్ణయ్య :—మీ రు అడిగినదానికి clarification రాలేదండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—తమరు అడిగింది ఏది ....

Sri T. Ramaswamy: The question is: "Whether the teachers and staff working for a long time were ousted and fresh personnel selected ignoring the existing staff by the Zilla Parishads in Panchayati Raj institutions?" I said "as and when the candidates selected by the District Selection Committee are available, they will be ousted"

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :—అదే జవాబండి. ఒక సంవత్సరం, 2 సంవత్సరాలు వుంచే కూడా oust చేస్తారా? ఎంత మందిని వేసారు అని. ఆ సంఖ్య లేదేమో!

(శ్రీ టి. రామస్వామి :—ఆ సంఖ్య లేదండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకరు :—బహుశా probably అడగలేదని ఆ సంఖ్య తీసుకోలేదు అంతే. It arises out of that. It does not arrise.

(శ్రీ ఆర్. మహానంద :—మంత్రివర్యులు తెలియజెప్పడంలో Select Committee వారు select చేసినటువంటి candidates on hand వున్నట్లయితే తప్పక temporary వారిని oust చేస్తారని చెప్పారు. అసలు, select committee వారి list లేకుండా వుండి, temporary గా వున్న వారిదే oust చేస్తున్నారు. దానికి కారణం ఏమిటి? రెండవది గవర్నమెంటు G. O. 1183 dated 24-5-68 ప్రకారం G. O. No. 1064, eduction, dated 13-5-68 ప్రకారంగా కొన్ని వేల మంది oust అవుతున్నారు. ఈ G. O. యివ్వడంలో పంచాయితీ department వారు, education department వారు ఏమైనా ఆలోచనచేసి చేస్తున్నారా? లేదా? ఈ G. O. ప్రకారం వేల కొలది oust అవుతున్నారు. తమరు చెప్పిందేమంటే select committee వారి list కనుక దగ్గరవుంటేతప్ప oust చేయడానికి వీలులేదని. కాని కొన్ని వందల వేలమందిని oust చేస్తున్నారు. దానికి conflict రావడానికి కారణమేమిటో తెలవిస్తారా?

(శ్రీ టి. రామస్వామి :— అధ్యక్షా! question కి జవాబులో నేను మనవి చేసాను. As and when the candidates selected by the District selection commitee are available they will be ousted' అని మనవిచేసానండి.

(శ్రీ జి. సి. వెంకన్న:— గౌరవనీయులైన మంత్రిగారు చెప్పడం, తమరు అర్థంచేసుకున్నది correct అండి. ఇది ఎందుకు జరుగుతున్నదంటే, selection committee వారు వెంటనే సమావేశం అయి, candidates ను interview చేయకుండా select చేయకుండా వుండేదానినుంచి temporary candidates చేస్తున్నా

రండి. Temporary candidates ఒక 6, 5 నెలలు వున్నతరువాత పిరు selections ప్రారంభంచేసి అవి మరల decide చేసేసరికి one year పడుతున్నది. వాళ్ళ యిష్టంవచ్చినట్లు selection చేస్తున్నారు ఈ temporary candidates యొక్క service count చేయరు. కాబట్టి చాలామంది పనిచేస్తున్నవారు వాపసు పోతున్నారు. ఆ విధంగా కాకుండా immediate గా ఎప్పటికప్పుడు ఈ select committee సమావేశమయ్యే యేర్పాటు చేస్తారా?

శ్రీ టి. రామస్వామి :— ఎప్పుడైతే ఖాళీలు ఉంటాయో, అప్పుడు selection committee వారు meet అవ్వాలి, select చేయాలి అని instructions యివ్వడం జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి (నల్గొండ) :— అధ్యక్షా! మంత్రిగారు, select committee చేత select గాని అని మధ్యలో చెబుతున్నారు. అట్లా కాదండి. ఇప్పుడు కొంతమంది teachers oust చేస్తున్నారు. తిరిగి ousted candidates ని appoint చేయకుండా. temporary వారినిగాని, కొత్తవారినిగాని తీసుకుంటున్నారు. అసలు ousted candidates, అక్కడ select committee లో select అయినవారిని అట్లావుంచి ఈ training vacancies లో కొత్తవారిని వేయడానికి కారణం ఏమిటి?

శ్రీ టి. రామస్వామి :— అధ్యక్షా! ఈ oust చేసినవారిని తీసుకోకుండా కొత్తవారిని తీసుకోవడానికి కారణం మేమందులేదు వారు District selection committee చేత select కాకపోవడమే.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— Select committee వారిచేత select అయిన వారినికూడా అట్లావుంచి తమ యిష్టం వచ్చిన కొత్తవారిని తీసుకుంటున్నారండి అనేది నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. Ousted candidates కి first preference యివ్వాలని మీరు ఏమైనా ఉత్తర్వులు జారీచేస్తారా?

శ్రీ టి. రామస్వామి :—ఇప్పుడు District selection committee చేత select చేయబడినవారుపోలే, temporary people continue కావడానికి అవకాశం లేదండీ. అటువంటివి ఏమైనావుంటే నా దృష్టికి తీసుకువస్తే తప్పకుండా instructions యిస్తామండి

శ్రీ కె. సోమేశ్వరరావు (నిడుమోలు) :—జిల్లాపరిషత్తుల్లో selectఅయిన candidates వుండగా, దానిని observe చేయకుండా సమితి presidents, జిల్లా పరిషత్తు అధ్యక్షులు వారి influence వున్నవారిని కొంతమందిని temporary గా వేసి summer లో oust చేస్తున్నారు. కనుక దానిగురించి, అట్లా చేయకూడదని మీరు specific orders ఇస్తారా ?

శ్రీ టి రామస్వామి :—అధ్యక్షా ! గౌరవసభ్యులు చెప్పినటువంటి cases లు వుంటే మా దృష్టికి తీసుకువస్తే. తప్పకుండా instructions యిచ్చి వారిని oust చేయమని చెబుతామండి.

డాక్టర్ టి. యస్. మూర్తి (వరంగల్లు) :—అధ్యక్షా ! ఈ District Selection Councils, Public Service Commission లోలాగే చాలా నిష్పక్షపాతంగా పనిచేస్తున్నాయని వారియొక్క ఉద్దేశం అనుకోండి. కాని ఉన్నవారిని oust చేసి క్రొత్తవారిని వేయడానికి ఆలస్యంచేయడంవల్ల, schools లో చాలా చోట్ల teachers లేకుండా పోతున్నారు. School నడపడమే కష్టంఅవుతున్నది. ఈ temporary వారిని regularise చేసే పద్ధతి districts councilsకు అప్పగిస్తే బాగుంటుంది. 8, 4 ఏండ్లు temporary గా పనిచేసిన తరువాత వారికి కొంత experience వచ్చింది. అదే పెద్ద qualification వారికి. వారిని regularise చేసి, ఇంకా ఖాళీలు వుంటే తీసుకోవచ్చు కదా ! వారిని, పాపం ఎందుకు అన్యాయముగా తీసివేయాలి.

శ్రీ టి. రామస్వామి :—అధ్యక్షా ! నేను యిదివరకే మనవిచేశానండి. వీరుకూడా select committee ముందు appear కావచ్చునండి.

డాక్టర్ టి. యస్. మూర్తి :—Selection Committee ముందు appear కావడం కాదండి. వారిని తీసుకువచ్చి regularise చేసి తరువాత vacancies వుంటే క్రొత్తవారిని తీసుకోవచ్చు.

శ్రీ టి. రామస్వామి :—ఇప్పుడు, యీ selection committee వారు కూడా, వారి యిష్టంవచ్చినట్లు చేయడానికి అవకాశం లేనండి. ప్రతిదానికి మార్కులు వేయాలి. ఈ selection committee వారి చేతుల్లో రెండు మార్కులే వుంటాయండి.

డాక్టర్ టి. యస్. మూర్తి :—మార్కులు ఎవరు వేస్తారు ? Machine వేస్తుందా ! మానవులు వేస్తారు. వారియొక్క ఇష్టాలు, అయిష్టాలు, అభిమానాలు, దురభిమానాలు వుంటాయికదా !

TRANSFER OF TEACHERS IN ZILLA PARISHAD, WEST GODAVARI

2681 —

* 5212 Q.—Sri K. Butchirayudu :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whether the Government are aware of the fact that in connection with the orders issued by the Government during 1967 prohibiting the transfers of the teachers, the Zilla Parishad of West Godavari has transferred many teachers ; and

(b) if so, the action taken by the Government thereon ?

Sri T. Ramaswamy :—(a) Yes, Sir.

(b) The Chairman, Zilla Parishad, West Godavari has been requested to avoid transfers of teachers in the middle of the academic year and minimise the transfers.

(శ్రీ) కె.బుచ్చిరాయుడు :—అధ్యక్షా! Last 67 సంవత్సరంలో, quarterly examination సమయంలో రెండురోజుల్లో examinations start అవుతాయనగా 14 మంది Head Masters ని ఒకేరోజు transfer చేశారు. ఆ విషయమై మంత్రిగారికి D. O. letter వ్రాశాను దాని గురించి. Examinations middle of the year లో Head Masters ను transfer చేస్తే institutions ఏమిఅవుతాయి? గవర్నమెంటు instructions ఇచ్చిన తరువాతకూడా, వాటిని ఖాతరుచేయకుండా తిల్లాపరిషత్తువారు అట్లా చేస్తే Government instructions యొక్క విలువ ఏమి వుంటుంది? కాబట్టి ఇకముందైనా middle of the year లో అల్లాచేయకుండా strict orders issue చేస్తారా?

(శ్రీ) టి. రామస్వామి :—ఇప్పుడు గౌరవ సభ్యులు నాకు ఉత్తరంవ్రాశారండి. 12 మంది Head Masters ను transfer చేశారండి. అది మేము examine చేశామండి. అందులో నలుగురు at request అండి. ఒకరు 15 రూపాయల allowance లో వున్నవారు. రూ. 25లు allowance ఇవ్వవలసినచ్చి transfer చేశారండి. ఎందుచేత higher allowance వస్తుందని. He is entitled to higher allowance. Three transfers were cancelled. Four transfers were made on administrative grounds.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—అధ్యక్షా! 'At Request' అన్న దాంట్లో oral requests చాలా వున్నాయి. ఇప్పుడు Select Committees cancel చేశారు. ఇదివరకు Select Committeee వేసిన వాళ్లను తీసి పారేశాము. వాళ్లను తీసేసి మళ్లీ వేస్తున్నారు. టీచర్సు యొక్క అయోమయ స్థితిని తప్పిస్తారా? కమిటీలను రద్దు చేశారు. కమిటీలను appoint చేయకకూడదని అసెంబ్లీలోనే మీరు చెప్పారు. వున్న వాళ్లను తీసేస్తున్నారు. దీనికి అర్థం ఏమిటి?

(శ్రీ) టి. రామస్వామి :—కమిటీలుఅంటే నాకు అర్థం కాలేదండి. అంటే District Selection Committees ను రద్దు చేయాలని వారి ఉద్దేశ్యమా?

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—District Selection Committee ను Selection ఆపు చేయమని చెప్పామని క్రిందటి సారి అసెంబ్లీలో చెప్పారు. వాళ్లు Selection చేయడం లేదు. అంతకు ముందువున్న వాళ్లను మార్చి పారేస్తున్నారు. Selection Committee కి పూర్వం వున్న వాళ్లను అప్పుడు తీసి పారేశారు: Selection Committee list యిప్పుడు లేదు కనుక వున్న వాళ్లను తీసేసి కొత్త వాళ్లను వేస్తున్నారు. ఈ రెండింటికీ ఒక దారి చూస్తారా?

(శ్రీ) టి రామస్వామి :—ఈ Selection Committees ను select చేయవద్దని instructions యివ్వడం జరిగింది. 10 % cut లో revert అయిన వాళ్ళందరికీ మళ్లీ ఉద్యోగాలు యిచ్చిన తరువాత గాని Select చేయవద్దు అని చెప్పాం. ఈ మధ్యనే మళ్లీ applicadnt పిలిచి select చేయమని Select Committee వారికి instructions యివ్వడం జరిగింది.

(శ్రీ) వి. విజయకుమారరాజు (భీమవరం) :—నాలుగు సంవత్సరాల నుండి సర్వీసులో ఉన్న వాళ్ళను కూడా డిస్ట్రిక్టు సెలెక్టు కమిటీ వారు తీసేస్తున్నారు. మా జిల్లాలలో ఆ విధంగా తీసివేయడం జరిగింది గత సంవత్సరం select చేసిన list release చేసి, ఇప్పుడు penal list పంపుతున్నారు. రెండవది—ట్రాన్స్‌ఫర్ విషయంలో, ఆ ట్రాన్సుఫర్సు అన్నీ Administrative groundsలో జరిగాయికాబట్టి గవర్నమెంటు పర్మిషను అక్కడ లేకుండానే జిల్లా పరిషత్తు వారు చేశారు అని యిప్పుడు మంత్రిగారు అంగీకరించారు. మా విస్సాకోడేరు పంచాయితీ సమితిలో ఒక టీచరును ట్రాన్సుఫరు చేస్తే, ఆయన మళ్ళీ 'స్టే' అడిగితే 'స్టే' యిచ్చినారు. అలా జరగడానికి కారణం సమితిని మంత్రి గారిని అడుగుతున్నాను.

(శ్రీ) టి. రామస్వామి :—జిల్లా పరిషత్తు వారు ట్రాన్సుఫర్ చేయడానికి గవర్నమెంటు పర్మిషను అక్కర లేదా? పంచాయతీ సమితులకు మాత్రం గవర్నమెంటు పర్మిషను కావాలండి.

(శ్రీ) సి. హెచ్. రాజేశ్వరరావు :—అధ్యక్షా! పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తుల ఆధ్వర్యంలో వున్నటువంటి ఉపాధ్యాయుల transfers విషయంలో ఏ స్కూలులో ఎవరు అవసరమో, ఎవరిని ఎక్కడకు transfer చేయాలి అనే విషయం అట్లావుంచి అక్కడి B. D. O. లు, సమితి అధ్యక్షులు వాళ్ళ స్వార్థాలకు లంచ గొండి తనాలకూ ప్రధాన అగ్రతరంగా పెట్టుకొని transfers చేస్తున్నారు. సంవత్సరం పొడవునా అట్లా చేస్తూనే ఉన్నారు. ఇటువంటి రాజకీయ, స్వార్థ పూరిత పద్ధతులను అరికట్టడానికి ప్రభుత్వం ఖచ్చితమైన చర్య తీసుకుంటుందా?

(శ్రీ) టి. రామస్వామి :—అధ్యక్షా! B. D. O. లకు ఖచ్చితమైన instructions యివ్వడం జరిగింది. దానికి విరుద్ధంగా జరిగితే మేము action తీసుకోవడం కూడా జరుగుతోంది.

(శ్రీ) వి. పాలవెల్లి (కోడవరం) :—ఇప్పుడు selected candidates యొక్క list ను publish చేయడానికి ప్రభుత్వం ఏమైనా ఆలోచించిందా? సమితుల్లో selected candidates లేనప్పుడు Presidents చేసుకొని ratification ను పంపించినప్పుడు వాటిని ratify చేయడానికి ప్రభుత్వం సమ్మతిస్తుందా?

(శ్రీ) టి. రామస్వామి :—Ratify చేయడానికి జిల్లా పరిషత్తు చైర్మన్‌కు అధికారం లేదండి. ప్రభుత్వానికి మాత్రమే ఉంది. ప్రభుత్వానికి appeal చేస్తే ప్రభుత్వమే ratify చేస్తుంది.

SUSPENSION OF HEADMASTER, MALAKPET SCHOOL

2682—

*5356-B Q.—Sri C. V. K. Rao :—Will the hon. Minister for Education be pleased to state;

(a) whether it is a fact that the Ex-Headmaster of the Government High School, Malakpet Colony was placed under suspension in 1966 on charge of misappropriation of the school funds;

(b) whether it is also a fact that he was reinstated and posted to one of the High Schools in the city even before the charges were disposed of finally; if so, the reasons for the same; and

(c) whether the funds alleged to have been misappropriated have been recovered from the Headmaster and whether any enquiry was made into the charges; If so, what action has been taken?

The Minister for Education (Sri T. V. Raghavuln):—(a) Yes, Sir.

(b) It is not correct to say that he was reinstated in service, before the charges were disposed of finally. Criminal prosecution was launched against him under Section 409 of the Indian Penal Code and he was convicted. But he was released under Section (4) of the probation of offenders Act, 1958 on consideration of evidence of ill-health and good conduct and character.

(c) Out of the amount of Rs. 18,908-20 alleged to have been misappropriated by the teacher, an amount of Rs. 484-37 was recovered in the case.

(శ్రీ) సి. వి. కె. రావు :—8,918 రూపాయలు misappropriate చేస్తే అందులో 484 రూపాయలు మాత్రమే తిరిగి పుచ్చుకున్నారు. మిగతా డబ్బు విషయం?

(శ్రీ) టి. వి. రాఘవులు :—మిగతా డబ్బు విషయం accounts కు సంబంధించినటువంటిదండి. ఇది ఒక clear cut item. ఒక టీచరు medical advance తీసుకొని దాన్ని Head-master కు జమ చేశాడు. అది గవర్న మెంటుకు కట్టలేదు. ఇప్పుడు కేసు జరిగేటప్పుడు అది కూడా కట్టాడు. అయినప్పటికీ offence ఉంది. అందుచేతనే దాని వ్యవహారం చూడాలి.

श्री बदली विशाल पित्ती :—अध्यक्ष महोदय, कोई व्यक्ति क्रिमिनल केस मे कनविक्ट होने के बाद उस को हेड मास्टर की जगह पर रखना क्या मंत्री महोदय इस को उचित समझते हैं। इस का विध्यार्थियों पर क्या असर पडेगा।

(శ్రీ) టి. వి. రాఘవులు :—ఆ influence పిల్లలమీద పడే మాట వాస్తవమే కానీండి. నేను Act గురించి చెబుతున్నానండి. Sec. 409 I. P. C. క్రింద convict చేశారు. కాని sentence award చేయకుండా Probation of offenders Act 1958 క్రింద వారికి good conduct, good antecidents ఉన్నాయని one year good behavior కు bond out చేసి వారిని రిలీజు చేశారు. Section 12 of the Probation Act క్రింద it has the effect of nhullifying any disqualification that he would have otherwise incurred. Therefore, he was entitled to be reinstated and the bar has been removed.

(శ్రీ) సి. వి. కె. రావు :—ఆయన డబ్బు దుర్వినియోగం చేసినందుకు convict అయ్యాడు అని చెప్పారు. కాని అతనికి ఒక సంవత్సరంలోగా good

conduct ఉంటుందనేది Probationery offenders Act క్రింద సంపాదించాలంటున్నారు. దాని విషయంలో గవర్నమెంటు ఏమైనా సహాయం చేసిందా?

(శ్రీ) టి. వి. రాఘవులు :—గవర్నమెంటు గాని, సి. వి. కె. రావు గారు గాని ఏమి చేయలేరండి. అది కోర్టు చేసింది. డిస్ట్రిక్టు మేజిస్ట్రేటు గారు చేశారు.

PENSION OF NON-TEACHING STAFF OF AIDED SCHOOLS

2683—

* 5848 Q.—Sarvasri Badrivishal Pitti, T. Nagi Reddy (Ananthapur), K. Govinda Rao and Vavilala Gopalakrishnayya :—Will the hon. Minister for Education be pleased to state :

(a) whteher the non-teaching staff of the aided schools getting Government Grants are eligible for pension and other facilities ; and

(b) if not, the reasons therefor ?

Sri T. V. Raghavulu :—(a) Pensionary benefits have not been extended to the non-teaching staff of the aided schools receiving grants from Government. But the scheme of Teachers' Provident Fund is applicable to the staff employedin Secondary Schools.

(b) The question of extension of pension scheme to the non-teaching staff in aided schools is under consideration.

श्री बद्रीविशाल पित्ती :—कब तक कनसिडरेशन मे रखा जायगा और कब फैसला किया जायगा।

(శ్రీ) టి. వి. రాఘవులు :— Financial commitments బాగా ఆలోచించుకొని చేయాలండి.

(శ్రీ) టి. నాగిరెడ్డి :— గవర్నమెంటు దృష్టిలో కొంతమందికి పెన్షను యివ్వడానికి, కొంతమందికి యివ్వకపోవడానికి ప్రత్యేకమైన కారణాలు ఏమైనా వున్నాయా? ఏ కారణాలచేత వారిని యింతకాలం పెన్షను లిస్టులో చేర్చకుండా వున్నారు? ఎప్పుడంటే financial commitment అనేది చేర్చకుండానే ఎందుకున్నారు?

(శ్రీ) టి. వి. రాఘవులు :— Original Scheme కేవలం teachers కొరకు triple benefit scheme అని ప్రారంభం అయిందంటే. Non-Teaching line లో వుండేవారి గురించి అసలు original scheme లో లేదు. ఇప్పుడు Provident Fund Schem వరకే extend చేయడం జరిగింది.

(శ్రీ) టి. నాగిరెడ్డి :— Teachers ను ఎప్పుడైతే చేర్చుకొన్నామో, అప్పుడు ఆ category లో ఉండేటటువంటి ఈ Government grants కు eligible కావలసినటువంటివాళ్లకు ఎందుకు కాలేదు? ఇప్పుడు teaching staff non-teaching staff అనేవి ఉన్నాయి. కాని ఇవన్నీ ఆ aided schools లో భాగాలే కదా?

(శ్రీ టి. వి. రాఘవులు :—Aided schools లో భాగాలేనండి. ఒక్క teachers కోసం మాత్రమే అప్పుడు ఉద్దేశించారు అని చెప్పుతున్నాను, original scheme.

(శ్రీ టి. నాగిరెడ్డి :—ఎందుకు అట్లా ఉద్దేశించారండి?

(శ్రీ టి. వి. రాఘవులు :—అప్పుడు ఉద్దేశించారండి. అదే నేను చెప్పగలను. ఎందుకు అలా ఉద్దేశించారంటే ఇప్పటికీ pension లేనివారు అనేక మంది ఉన్నారు, pension కు opt చేయనివారు అనేకమంది ఉన్నారు కదా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— చెప్పారు కదా— they are going to consider again అని.

(శ్రీ టి నాగిరెడ్డి :—Financial Commitments ఆలోచించి చేయవలసి వస్తుందని ఇప్పుడు అన్నారు. So, there is a reason now. What was the reason then?

Mr. Deputy Speaker :— Probably, he is not aware of that reason.

Sri T. V. Raghavulu :—The purview of the scheme was confined to teachers.

Mr. Deputy Speaker :— Questions and Answers are over. Answers to the other questions will be laid on the Table of House, except questions 2686, 2689, and 2692.

Powers to Srisailam Temple Board

2686—

* 5694 Q.—Sri P. O. Satyanarayana Raju (Yemmiganur) :— Will the hon. Minister for Endowments be pleased to state :

(a) whether there are proposals before the Government to amend the H. R. & C. E. Act to give more powers to Srisailam Temple Board ; and

(b) if so, when is it likely to be amended ?

[The Minister for Excise and Prohibition deputised the Minister for Endowments and answered the question] (Sri V. Satyanarayana Rao) :—(a) The answer is in negative.

(b) Does not arise.

Complaints Against Sarpanch of Darsi

2689—

* 5348-D Q.—Sri R. Mahananda :—Will the hon. Minister for Panchayati Raj be pleased to state :

(a) whether there are written complaints of misappropriation and mal-administration against Sarpanch Darsi Panchayat, Darsi taluk, Nellore district by the previous Member, Legislative Assembly Darsi in 1965-66 ;

(b) whether there are any further petitions from the members and villagers of the same Panchayat in 1957; and

(c) if so, the action taken thereon ?

Sri T. Ramaswamy :—(a) Yes, Sir.

(b) The Collector, Nellore reported that one petition dated 1-9-67 from certain members of Darsi Gram Panchayat and another two petitions dated nil have been received by him.

(c) Collector Nellore is examining the matter; his final report is awaited.

శ్రీ ఆర్. మహానంద :—అధ్యక్షా, (a)కి జవాబు చెబుతూ 'yes' అన్నారు. 1965-66 లోని petition ఇచ్చారు. అక్కడ ఉండేటటువంటి Assembly members దాదాపు 45 వేలు పై చిల్లర misappropriation జరిగిందని వారు ఇచ్చారు. దాఖలాలు ఉన్నాయి. పుస్తకాలన్నీ manipulate చేశారని Audit వాళ్లుకూడా report ఇచ్చినారు. దాని దరిమిలా నేను మనవిచేసేది, 1965 లోనే petitions ఇస్తే M.L.As ఇచ్చిన దానికి దిక్కు దివానం లేదు. మళ్లీ 1967 లో majority members ఇస్తే, దానికికూడా విచారణలేకుండా, ఇన్నాళ్ళు collector దగ్గర ఉండడానికి కారణం ఏమిటి ? దాంట్లో ఏదో కుంభకోణం —కుంభకోణం అని అనకూడదు ఏమో కుంభకోణం ఏమైన జరుగుతున్నదా ?

శ్రీ టి రామస్వామి :— P.V. రమణారెడ్డిగారు ఇది వరకు M.L.A గా ఉండేవారు 1965 లో, వారు 11-9-65 న petition ఇచ్చారండి; ఆయన D.P.O enquiry చేసి ఈ Surpanch తాలూకు power withdraw చేసినారండి. Enquiry కొంచెము ఆలస్యం అయిందండి. మేము Collector గారికి phone ద్వారా, reminders ద్వారాకూడా ఆయనకు త్వరగా ఈ enquiry complete చేసి పంపించమని తెలియ పరచడమైంది. ఆయన ఏమి వ్రాసినారంటె నేను examine చేస్తున్నాను personal గా ప్రతి item కూడా, నేను 15 దినాలలో మీకు రిపోర్టు పంపిస్తాను అని 16-6-68 తేదీన final గా పంపించామండి. ఆయన ఇంకా పంపనందున. మళ్లీ ఒక D.O. letter పంపించామండి, 5-7-68 న.

శ్రీ ఆర్. మహానంద :—నా ప్రశ్న ఎప్పుడు వారి Department కు వచ్చిందండి; ఎప్పుడు వారి దగ్గరకు వచ్చింది ?

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :—15 దినాలలో వస్తుందని చెప్పారు.

శ్రీ ఆర్. మహానంద :—7. 8 మాసాల క్రిందట నేను ప్రశ్న ఇస్తే, 7. 8 మాసాలనుంచి ఉండనటువంటి ఆదుర్దా, ఆందోళన ఈ 16 రోజులలోనె ఎట్లా వచ్చిందని. ఈ 15 రోజులలోనె మేము trunk call చేశామని ఆ విధంగా చెప్పితే, దీంట్లో ఏదో గూడుపుఠాని ఉన్నట్లు ఉన్నది.

మిష్టర్ డిప్యూటీ స్పీకర్ :—మళ్లీ ఆలస్యం కాకుండా చూడండి.

Sri T. Ramaswamy :—No. Sir. We talked on the phone to the Collector on 5-3-68. ఈ 15 రోజులలో కాదండి,

Percentage of Passes in S. S. L. C., P. U. C. etc.

2692–

* 3047 Q.–Sarvasri S. Vemavya, G. Sivaiah, C. V. K. Rao and Badrivishal Patti :–Will the hon. Minister for Education be pleased to state :

(a) percentage of passed students in Matriculation, S. S. L. C., VII Form and P U.C., in the State during 1966-67 and 1967-68 ; and

(b) the reasons for the low percentage of passes of students if any in the 1967-68 when compared to that of the previous year ?

Sri T. V. Raghavulu :–(a) and (b) A Statement is placed on the Table of the House.

STATEMENT PLACED ON THE TABLE OF THE HOUSE

[Vide L. A. Q. No. 3047 (Starred) (* 2692)]

Statement showing the percentage of passes in Matriculation, S. S. L. C., VII Form and P. U. C. Examinations.

Name of the Examination	Name of the University	PERCENTAGE OF PASSES					The Reasons for the percentage of students if any in 1967—68 when compared to that of the previous year.
		March/April 1966	Sept./Oct. 1966	March/April 1967	Sept./Oct. 1967	March/April 1968	
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)
Matriculation	Andhra	34. 9	30. 7	27. 6	29. 0	not furnished	It is not known whether the percentage of passes in 1968 has increased or decreased.
,,	Osmania	20. 2	25. 0	37. 7	30. 7	-do-	
,,	S. V. University	18. 0	not furnished	22. 9	not furnished	-do-	
P. U. C.	Andhra	41.08	32.00	37. 9	35. 2	-do-	-do-
,,	Osmania	34.90	38.00	38.08	37.15	-do-	
,,	S. V. University	46. 6	not furnished	35. 8	not furnished	-do-	
S. S. L. C.	State percentage	not furnished	27.36	54.07	30.77	56.51	Does not arise
VII Form	-do-	-do-	20.42	50.03	20.55	64.329	-do-

T. V. RAGHAVULU,
Minister for Education.

(శ్రీ సి.వి.కె. రావు :—ఇప్పుడు మార్చి-ఏప్రిల్ పరీక్షలు అయిపోయినాయి కదా 1968 వి. ఆ సందర్భంలో figures, percentage ఇప్పుడు మార్చి 1967 లెక్కలు తీసుకొంటే, 1967 లో Osmania University లో Matriculation లో 37.7% అయినట్లయితే Sept. 1967 లో పడిపోయింది. ఎందుచేత? అదేవిధంగా Andhra University లో కూడా State percentage 54 per cent ఉన్నట్లయితే, March, April 1967 లో, September-October 1967 లో ఇప్పుడు 30 per cent పడిపోయింది. ఈ విధంగా results పడిపోతున్నాయి. ఎక్కడ లోపము ఉన్నది? అసలు విద్యార్థులలో లోపము ఉన్నదా? ఎక్కడ లోపము ఉన్నది? ఉపాధ్యాయులలో లోపము ఉన్నదా లేకపోతే భౌతిక పరిస్థితులలో లోపము ఏమైనా ఉన్నదా? దయచేసి వివరిస్తారా?

(శ్రీ టి.వి. రాఘవులు :—అధ్యక్షా; ఇది యూనివర్సిటీనుంచి నేరుగా వచ్చే బోగట్టా. నేను నేరుగా ఇచ్చేది కాదు. లేకపోతే Commissioner for Government Examination నుంచి కాదండి. తరువాత Matriculation కు సంబంధించినంతవరకు private గా కూర్చొంటూ ఉంటారండి. ఒకవేళ ప్రత్యేకించి ఈ సంవత్సరంలో ప్రశ్న పత్రాలలో ఏమైనా లోపము ఉందా ఏమిటి అనేది నేను చెప్పలేనండి. నాకు అందిన బోగట్టా నేను ఇవ్వగలిగానండి.

(శ్రీ ఎస్. వేమయ్య :—ఈ Table మీద పెట్టినదానిని చూచినచో, Andhra, Osmania Universities కంటె Sri Venkateshwara Universityలో 18 per cent 1966 లో మరల ఒక దఫా ఏమో not furnished అని అన్నారు. తరువాత 22 per cent అండి. తరువాత 1967 లో "not furnished" అని సెలవిచ్చారండి. పై Universities కంటె కూడా Sri Venkateshwara University లో మరి ఇంత అధ్వాన్నంగా ఉండడానికి కారణం ఏమిటి? ఇప్పుడు బోగట్టా ఏమో not furnished అని చెప్పారు కదా. ఎందువల్ల ఈ యూనివర్సిటీలలో ఇంత disparity ఉంటుంటో దానిని పరిశీలించారా. అయితే దానిని ఎట్లా rectify చేస్తున్నారు.

(శ్రీ టి వి. రాఘవులు :—Information వచ్చినతరువాత S.V. University ని అడిగి తెలుసుకొంటానండి.

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय, ६०% बिल विद्यार्थी नापास होते हैं। इस के बारे मे मुझे कहनें का अवसर मिलना चाहिए। मैं यह प्रश्न पूछना चाहता हूं कि उसमानिया मे पास होनेवाले लगभग २०% ३०% हैं और ७०% नापास होजातें हैं तो क्या इस का कारण अंग्रेजी की लाजमीं पढाओ है या कोई और वजह है।

Sri T. V. Raghavulu :—It is not for me to say.

SHORT NOTICE QUESTIONS AND ANSWERS

Enquiry Against the Former I. G. P.

2705—A :

S.N.Q. 6531-I : Q.—Sarvasri T. Nagi Reddy, R. Satyanarayana Raju and C. V. K. Rao :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether it is a fact that the Government instituted an enquiry into the allegations of corrupt practices by the former Inspector General of Police Sri A. K. K. Nambiar ;

(b) if so, what is the agency that is conducting the enquiry ;

(c) whether the enquiry is completed ; and

(d) if so, what are the findings of the enquiry body ?

The Chief Minister (Sri K. Brahmananda Reddy) :— (a) Yes, Sir.

(b) The Central Bureau of Investigation, Government of India, New Delhi.

(c) and (d) The enquiry is in progress.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—హైకోర్టు, గవర్నమెంటు ఆర్డరు మీద stay యిచ్చిందని పత్రికలలో వచ్చింది. What does the Government propose to do next ?

Sri K. Brahmananda Reddy :—I am told, Sir, that prior to the High Court staying the order, the charge has been taken and that the High Court order would become infructious. In any case, the Government are moving the High Court, Sir, against the order of stay.

(శ్రీ) సి. వి. కె. రావు :—అధ్యక్షా, ఈ సందర్భంలో దీని నుంచి arise అవుతోంది. నంబియార్‌ను కాకుండ నారాయణస్వామిని: ప్రహ్లాదసింగ్‌ని కూడా యీ చార్జెస్ నేరాలు చేసినట్లు ముద్దువు అయి వీరిని C. B. I. సస్పెన్షన్‌లో పెట్టాలని స్టేట్ గవర్నమెంటు ఆర్డర్సు వేసింది. Stay Order తెప్పించుకున్నది నంబియార్ ఒక్కరికే అనుకొంటాను, మిగతా వారు సస్పెన్షన్‌లో ఉన్నారా ? అవునా కాదా ?

Sri K. Brahmananda Reddy :—The enquiry is in progress, Sir. The allegations against Mr. Nambiar are that he had acquired properties for inadequate consideration by abuse of his official position, that by abuse of his official position he had obtained pecuniary sources and property disproportionate to the known sources of income and that he had received certain articles for inadequate consideration etc. etc. In the other two cases, the allegations were relating to alleged corruption.

Sri C. V. K. Rao :—The answer is not complete. What are the allegations against the gentleman ? Very evasive replies are being given, Sir.

(Several hon. members rose)—

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—ఎంత డిస్కస్ చేసినా యిది కోర్టులో ఉన్న పరిస్థితిలాఉన్నది. వారు చెప్పారు—move చేస్తున్నామని—

(Several hon. members rose—)

Mr. Deputy Speaker :—Let us not go into details.

Sri C. V. K. Rao :—We are not talking about the court matter, Sir. He has been suspended and he wanted stay. Apart from it, what are the allegations against this gentleman ? On the allegations, the CBI found he is wrong and he has been suspended and further enquiry is going on. What I ask the Chief Minister is he may as well enlighten us on all those allegations. Well, he is slipping and it leads to doubt as to the genuineness of the State Government.

Mr. Deputy Speaker :—I remember he read out the charges.

Sri C. V. K. Rao :—Is it a fact or not that he took away forcibly 1,702 acres 32 guntas of land as IGP from poor people. Is it a fact or not, I am asking ?

Sri K. Brahmananda Reddy :—The enquiry is in progress. It is not proper for the House to go into each allegation and discuss about the merits.

Mr. Deputy Speaker :—It is subjudice.

Sri K. Brahmananda Reddy :—You will bear patiently with me. Broadly what are the allegations I have said. It won't be proper for us to go into the details because the enquiry is still in progress.

Sri C. V. K. Rao :—Is the State Government helping the CBI to a proper extent in order to go ahead with its job ?

Sri K. Brahmananda Reddy :—It is at the instance of the State Government that the Central Bureau of Investigation has taken up the case.

(Several hon. Members rose—)

Mr. Deputy Speaker :—Let us not have any supplementaries.

Sri T. Nagi Reddy :—I have a question to ask, Sir, as to when the Government expects this investigation to be completed and when they expect to take further action on the basis of that investigation, because investigation has been going on for quite a long time and by this time the Chief Minister must be knowing as to when it will be completed.

Sri K. Brahmananda Reddy :—Sir, the matter is in the hands of the Central Bureau of Investigation and a great deal of material has got to be locked into. I don't think the Central Bureau of Investigation is delaying or any such thing. But I hope, Sir, they will take as effective and quick steps as possible to complete it as early as possible.

(Some hon, Members rose—)

Sri G Siviah :—For getting into the root of the matter, we want more information, Sir. As a lawyer I know the limit of putting questions on the subject.

Mr. Deputy Speaker :—After all whatever information you want he has given.

Sri G. Siviah :—I am waiting for an opportunity to put the question.

Mr. Deputy Speaker : —I can't afford to give everybody a chance.

Sri C. V. K. Rao :—He is a big criminal lawyer Sir.

Mr. Deputy Speaker :—I am sorry I cannot allow.

Sri G. Siviah :—When the other side asked, you have permitted—

Mr. Deputy Speaker :—I am sorry to hear those words from you.

Sri G. Siviah :—I am not allowed even to put one question. My question is why has the Government failed to take action.

(Several hon. members rose—)

Mr. Deputy Speaker : —I cannot cover all the members.

Dr. T. S. Murthy : —You may give a chance to Mr. Siviah Sir.

Sri G. Siviah : —The services of Mr. Nambiar were lent to the State Government. Now, the point is whether in the grounds put forward in the High Court the fact that the Central Government cannot suspend the officer since he is in the State service is mentioned. I think that is one of the grounds on which the stay was granted. Will the Government of Andhra Pradesh now issue a fresh order suspending him, Sir ?

Sri K. Brahmananda Reddy :—No, Sir. I don't know what are the grounds urged by the Advocate for the petitioner in the High Court. But the point is, he is an IPS officer and as such it is the Central Government that is competent to place the officer under suspension.

Sri G. Siviah :—The State Government has got powers to suspend him.

Sri K. Brahmananda Reddy :—In the other two cases, because the State Government is competent to suspend them, the State Government has suspended.

NATIONAL INTEGRATION CONFERENCE

2705 B—

S. N. Q. No. 6331–P. Q.—Sri R. Mahananda :—Will hon. the Chief Minister be pleased to state.

(a) whether any leading personalities of our State Government have participated in the recent National Integration Conference held at Srinagar ;

(b) if so, the suggestions made on behalf of our State ; and the resolutions passed in the said conference ; and

(c) whether any proposal is under consideration of the Government to convene a Joint Conference of all parties and religious groups for the implementation of the said suggestions?

Sri K. Brahmananda Reddy :—(a) "Yes Sir, I have attended the meetings of the National Integration Council.

(b) The official proceedings of the National Integration Council are awaited.

However, the important re olutions, in brief passed at the National Integration Council are placed on the table of the House. Prompt action is being taken on these resolutions.

(c) No Sir"

PAPERS LAID ON THE TABLE OF THE HOUSE

(See Short Notice Question No. 6531-P [* 2705-Bj)

COMMITTEE ON COMMUNAL ASPECTS

(a) Special Intelegence Unit should be constituted.

(b) Places of Worship not to be used to hold communal meetings.

(c) Prohibit printing or publication of communal matters for specified period.

(d) Special teams of investigators be detailed for investigation of offences committed during communal disturbances.

(e) Communal offences be investigated and offenders prosecuted promptly.

(f) Punishment to communal activities or public ation of alarming news be provided and suitable action pursued.

(g) Special inquiry be made after every communal disturbance.

(h) Citizens Committees be formed, for co-operation.

(i) Service regulations of teachers found guilty of communal activities may be amended, to provide for punishment.

REGIONAL ASPECTS

(a) Uniform general principles be laid down by Governmen of India foi settlement of border disputes.

(b) Inter-State Water Dispute Act, 1956 be unhesitatingly be utilised in solving River Water disputes.

(c) The role of Central Financing Agencies be such as to subserve the goal doing away with the regional imbalances and disparities.

(d) Local qualified personnel be given a major share of the employment.

(e) Stern and effective measures be taken against organisations trying provoke disturbances.

EDUCATIONAL ASPECTS

(a) Experts Committee be appointed to organise the preparation of text-books.

(b) Steps be taken to correct regional imbalance in education and provoke good educational facilities in rural and urban areas.

(c) Domicile certificate not to be insisted upon for admission to educational institutions.

(d) University Grants Commission to initiate Merit Scholarships to students to secure higher education in other States.

(e) University compuses not to be used for communal and sectorian purposes.

(f) Committee of experts be appointed to deal with matters relating to mass media.

(శ్రీ) ఆర్. మహానంద :—Table మీద పెట్టిన సలహాలలో Local qualified personnel to be given a major share of employment అన్నారు ఇప్పుడు మనకు Central Sector లో పనిచేసేటటువంటి employments లో మన State కు సంబంధించిన వారు ఎంత మంది ఉన్నారు. ఇతర States వారు ఎంతమంది ఉన్నారు? ఈ imbalances పోవడానికి Central Government దృష్టికి తీసుకు వచ్చారా? తీసుకు వస్తే అది తొలగించి ఎప్పుడు మన రాష్ట్రానికి prominence యిస్తాము అన్నారు?

(శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—మన శాసన సభలోనే Central undertakings లో మన రాష్ట్రంలో వారికి ఏ నిష్పత్తిలో ఉద్యోగాలు దొరుకుతున్నాయి అని అనేకసార్లు వచ్చినాయి. ప్రతి industry గురించి. దానికి సమాధానం చెప్పడం జరిగింది. ఎప్పుడైనా మనకు తృప్తికరంగా ఉండకపోతే State Government కూడ వాళ్ళకు తెలియపరచడం, అది జాగ్రత్త పరచడం జరుగుతుంది. సాధ్యమైనంతవరకు local people కు ఎక్కువ అవకాశాలు ఆ State లో ఉన్నటువంటి industries లో వచ్చే ప్రయత్నాలు చేయాలనేది ఈ తీర్మానం.

(శ్రీ టి. నాగిరెడ్డి :—ఈ National Integration Council యింతకు ముందు రెండు మూడు సంవత్సరాల క్రితం ఒకసారి form అయి ఉన్నది. ఆ రోజులలో కొన్ని decisions తీసుకొన్నట్లుగా ఉన్నారు. ఆ decisions యింత వరకు implement చేశారా లేదా అనే నిమయం ఈ National Integration committee discuss చేసి ఉన్నదా? చేసి ఉంటే అప్పుడు చేసిన decisions యున్నాళ్లు ఎందుకు implement కాలేదో దానిని గురించి review చేసి కొన్ని నిర్ణయాలు చేశారా?

(శ్రీ) కె. బ్రహ్మానంద రెడ్డి :—1961-62 లో జరిగిన తరువాత ఆ కార్యక్రమం ఆపబడ్డది. For instance committee on National Integration was set up under the Chairmanship of Sri Ashok Mehta. This committee held five meetings and adjourned finally SINE DIE on

1st November, 1962. దాని తరువాత మళ్ళీ మొన్న National Integration Council శ్రీనగర్‌లో కలిసేంత వరకు ఏమీ meeting జరగలేదు. సి. పి. రామస్వామి అయ్యర్ గారి అధ్యక్షత క్రింద కొన్ని విషయాలు Education వగైరా ఏవో జరిగినాయి. అవి నాదగ్గర లేవు. కాని స్థూలంగా అప్పటితో ఆగిపోయినాయి. Fresh గా ఆలోచించడం జరిగింది.

శ్రీ సి. హెచ్. రాజేశ్వరరావు :—ఈ దేశంలో పరిస్థితులు చేయిదాటి పోయే దశకు వచ్చినప్పుడు గాని మళ్ళీ National Integration Council ఈ సమస్యల మైన ఆలోచించడం లేదు. ఇప్పటికైనా శ్రీనగర్ conference తరువాత నిరంతరం ఆ నిర్ణయాలను మన రాష్ట్రములో కార్యాచరణలో పెట్టేందు కొరకు, అవసరమైన వాళ్ళందరిని ఒక conference పిలిచి కొన్ని నిర్ణయాలు తీసుకొని కార్యాచరణకు పూనుకుంటారా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—National Integration Council వరకు శ్రీనగర్ సమావేశంతోనే యిది సమాప్తం కావాలని లేదు. అందుకనే standing committee ని constitute చేసినారు. మన రాష్ట్రానికి సంబంధించినంత వరకు మేము action తీసుకుంటూనే ఉన్నాము. ఎప్పుడైనా ప్రత్యేకమైన విషయాలలో గౌరవ సభ్యులు, opposition parties తో గాని యితరులతో గాని చర్చించ వలెనని అనుకొన్నప్పుడు తప్పకుండా వారిని పిలిచి వారి సహాయాన్ని కూడ తీసుకుంటాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—(A) and (B) విషయం ఏమి ఆలోచించారు? (a) Uniformally general principles to be laid down by the Government of India for settlement of border disputes.

(b) Inter-State Water Disputes Act 1956 be unhesitatingly utilised for solving river water disputes. Water disputes విషయం border disputes విషయంలో ఏమి నిర్ణయం చేశారు?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—Border disputes లో ఆ కమిషన్ ఈ కమిషన్ తాత్కాలికంగా వేసుకోవలసిన అవసరం లేకుండా Village-wise, Taluk-wise లేకపోతే యింకోపద్ధతి, కొన్ని నిర్దుష్టమైన principles ఏర్పాటు చేస్తే ఎక్కడ ఏ రాష్ట్రాలమధ్య వచ్చినప్పటికీ ఆ principles ప్రకారం decide చేస్తే సరిపోతుంది గదా అనే భావం. ఎక్కడైతే Inter State Disputes ఉంటాయో వాటన్నిటికి Inter State disputes Act ఉన్నది. దానివి అవసరంగా amend చేయాలని చెప్పినారు. ఒక Judge కాకుండా 3 judges ఉండేటట్లు, దానిప్రకారం చేస్తే సరిపోతుందనేటటువంటిది.

Sri V. Palavelli :—(b) Steps to be taken to correct regional imbalances in education and promote good educational facilities in rural and urban areas.

(c) Domicile certificate not to be insisted upon for admission to educational institutions. వీటిని ఈ సంవత్సరంమంచి అమలు చేయడానికి ఏదైనా ప్రయత్నం చేశారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— అంతా ఒకరోజున తీర్మానంచేసేదికాదు. Steps will have to be taken to correct those imbalances between urban and rural areas etc. Domicile certificate విషయం నాకు బాగా తెలియదు. High Court ఏదో judgement యిచ్చినట్లు ఉన్నది. Generally it was agreed at the conference that the domicile certificates are working against integration and therefore they thought it necessary not to insist upon them throughout India. It is not a question of X, Y, Z States,

Sri Pragada Kotiah: - (d) Special teams of investigators be detailed for investigation of offencess committed during communal distrubances;

(f) Special inquiry be made after every communal disturbance." అని ఉన్నవి. చెదురుమదురుగా ఆంధ్రదేశంలో అక్కడక్కడ యిలాంటివి సంభవిస్తూనే ఉన్నాయి. ముఖ్యంగా హరిజనులమీద, వెనుకబడిన జాతులమీద ఈ సందర్భాలలో యింతవరకు జరిగినటువంటివాటినిబట్టి ఈ రెండు నిర్ణయాలప్రకారం తీసుకొన్న చర్యలు ఏమైనా ఉన్నాయా? లేకపోతే తీసుకోబోతున్నారా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఇక్కడ communal అంటే ఈ Hinduism, Islam, Christianity అనేవి.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—ఇంతకుముందు ప్రశ్నకు సమాధానం యిస్తూ ముఖ్యమంత్రిగారు National Integration Committee meeting లో తీసుకొన్నటువంటి కొన్ని aspects మీద రాష్ట్ర గవర్నమెంటు యిప్పటికి కొన్ని చర్యలు తీసుకున్నదని యికముందు కొన్ని తీసుకోబోతున్నదని తెలిపిచ్చారు. ఏ ఏ చర్యలు యింతవరకు తీసుకున్నారు ఇక ముందు తీసుకోబోవడానికి మీరు ఆలోచిస్తున్నటువంటి చర్యలు ఎలాంటివి?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఇప్పుడు కొన్ని steps తీసుకుంటున్నాము.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—అంటే పత్రికలను black list చేయడం కూడ ఈ steps లో ఒక భాగమా? That is why I want to know. Does black listing of papers also part and parcel of the steps?

(శ్రీ) సి. వి. కె. రావు :—కొన్ని పత్రికల నోరు నొక్కివేయడమేనా మొదటి step ఈ రాష్ట్రంలో?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—అసలు ఈ question కు సంబంధం లేదు అనుకోండి అయినప్పటికినీ....

(శ్రీ) సి. వి. కె. రావు :—అయితే "communal" అంటే ఏమిటో నిర్వచించండి. మీకు యిష్టంలేనివారు కమ్యూనల్ అనా?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— (1) దానికి ఈ question కు సంబంధంలేదు. (2) నొక్కివేయడం ఏమి ఉన్నది? పత్రికలు ఆపే అధికారం యిప్పుడు మాకేమీ లేదు. Patronage ఏదైతే ఉన్నదో.....

(శ్రీ సి. వి. కె రావు :—మీ స్వంత డబ్బు క్రింద మీరు ఆ patronage యివ్వడం విషయంలో అడ్డు పెడుతున్నారన్నమాట. మీకు ఏమి సంబంధం లేదు.

(శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—మాకు సంబంధం లేదు అని ఎవరు అన్నారు? మాకు ప్రత్యేకమైన సంబంధాలు ఉన్నాయి. Point అది కాదు. That has nothing to do, Sir.

(శ్రీ టి. నాగిరెడ్డి :—ముఖ్యమంత్రిగారు మరచిపోయినారు. ఆ notification లో National Integration Committee యొక్క నిర్ణయానుసారాన్ని బట్టి కూడ అనే విషయం వారికి దృష్టిలో ఉన్నదా?

(శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—ఏది?

Sri T. Nagi Reddy :—Black listing of papers....

Sri K. Brahmananda Reddy :—Certainly not, that has nothing to do.

Sri T. Nagi Reddy :—So we can take it that it has nothing to do with national integration. It has only to do with national disintegration.

Sri K. Brahmananda Reddy :—This has only to do with what papers do, what is it that should be done, what should not be done. what should be taken into consideration and all that. That is a different matter.

Sri C. V. K. Rao :—Did they do anything against communal harmony?

(No answer)

BORROWINGS OF THE STATE

2705—

S. N. Q. 6530-T: Q. Sri Vavilala Gopalakrishnayya :—Will hon. the Chief Minister be pleased to state :

(a) whether the Government will consider to enact a legislation to limit the borrowing of the State as per Article 293 of the Constitution and if so, when ; and

(b) if not, the reasons therefor ?

Sri K. Brahmananda Reddy :—(a) No, Sir.

(b) The Union Finance Ministry after consulting the Law Ministry clarified that the enactment of a law fixing the limits of borrowing is not a pre-requisite to the exercise of the executive powers of the Union or the States, as the case may be , to borrow money on the security of the Consolidated Fund. The provision in th : Constitution relating to fixing of limits only means that is there is a Central or State Law in force fixing such limits, then the borrowing power of the Government concerned should be exercised within those limits.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—ఈ విషయంలో Estimates Committee, లోక్‌సభ Estimates Committee కూడ చాల serious గా discuss చేసి, యిది limit పెట్టకపోవడం శాసనసభకు, Parliament కు ఉన్నటువంటి హక్కు executive enter కావడమే అని చెప్పి అది ఉరపమని చెప్పారు దానిమీద ఏమైనా ఆలోచించారో ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—వారు ఏమి చెప్పారో నాకు తెలియదు Union Finance Minister కూడ మాట్లాడినటువంటి విషయం. అది State Law గాని Union Law గాని అవసరంలేదు. ఎందుకంటే—ఎప్పటికప్పుడు ఏ State, ఏ పరిస్థితిలో ఏ rate పైన ఎట్లా borrow చేయాలనేది Reserve Bank of India వారు చూస్తూనే ఉంటారు.

(శ్రీ) జి. శివయ్య :—రాష్ట్ర ప్రభుత్వం మీ finance అభ్యుదుత క్రింద 80 కోట్ల రూపాయల కన్న ఎక్కువ over draft చేయడంవల్ల Central Government నుండి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటుకు over draft కు డబ్బు యివ్వవోకండి అని చెప్పినారట. నిజమేనా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఎప్పుడూ చెప్పలేదు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—Clear గా Act కావాలి అన్నారు. ఉన్నది executive గా Overrule చేస్తున్నాము అంటే ఎవరూ చేయలేరు. Unconstitution అవుతుంది. The executive power of the Union extends to borrowing upon the security of the Consolidated Fund of India within such limits, if any, as may from time to time be fixed by Parliament by law....'If any' అన్నది ఎందుకని ? పెట్టమని అసలు గవర్నమెంటు చేయడానికి వీలు లేదు. 'If any' అని గనుక లేకపోయినట్లయితే వెంటనే Act చేయాల్సి వచ్చినది. 20 సంవత్సరాలు constitution అమలు జరిగిన తరువాత borrowing power లేకపోతే ఎలా ? Canada లో ఉన్నది. ఆస్ట్రేలియాలో ఉన్నది. ఇతర అన్ని దేశాలలో ఉన్నది. వారు borrowing power fix up చేశారు. ఎందువల్ల యిక్కడ చేయకూడదు ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—అది అవసరం లేదని దానికి కావలసినటువంటి యితర పద్ధతులు ఉన్నాయి. Union Legislature వారు గాని State Legislature వారు గాని చట్టం అంటూ ఒకసారి చేస్తే ఆ limit exceed కాకూడదని ఉన్నది. చట్టం చేయాలని ఎక్కడా లేదు.

ENHANCEMENT OF FARES OF STAGE CARRIAGES

S. No. 2705-D :

S. N. Q. No. 6532-O : Q :—Sri Vavilala Gopalakrishnayya :—Will hon. the Chief Minister be pleased to state :

whether the Government have enhanced the fares of stage carriages; if so, what was the rate, when it has come into force ?

Sri K. Brahmananda Reddy :— Yes Sir.

The enhanced rates have been indicated in the Table enclosed. They came into force with effect from the 1st April, 1968 except item IV-under the heading 3 mofussil routes. This was given effect to from the 18th May, 1968.

(PAPER PLACED ON THE TABLE OF THE HOUSE WITH REF. TO S. N. Q. No 6532-0 (STARRED). * 27-05 D)

THE TABLE

Sl. No.	Nature of route or road.	Maximum Distance f re.	Maximum of Minimum fare.	
1.	Town Service routes in the Cities of Hyderabad and Secunderabad.	10 paise for the first stage of approximately two Kms. and 5 Ps. for every subsequent stage of approximately the same distance.	Nil	Nil
2.	Town Service routes other than those mentioned in item 1 above.	8 paise each for the first stage and the second stage of not less than two Kms. each and 6 paise for every subsequent stage of the same distance.	Nil	Nil
3.	*Moffusil routes* :—			
(i)	Tirumalai Tirupathi Ghat Road.	6 paise per k. m.	Nil	Nil
(ii)	Other Ghat roads.	4.75 paise per k. m.	6 k.m.	30 paise
(iii)	*Agency Routes* :—			
(a)	Ippur to Vara-ramachandrapuram	4 paise per k. m.	10 k m.	40 paise
(b)	Kunavaram to Bhadrachalam.	4 paise per k. m.	10 k.m.	40 paise
(c)	Kunavaram to Dummagudem and :	4 paise per k. m.	10 k.m.	40 paise
(d)	Bhadrachalam to Venkata-puram.	4 paise per k. m.	10 k.m.	40 paise
*(iv)	Katcha routes in Telangana Area.	5 paise per k. m.	—	—
(v)	Roads other than those specified in items (i) to (iv) above.	3·5 paise per k. m.	12 k.m.	40 paise

* This item was subsequently included on a representation from certain M. L. As and was given effect to from 18-5-68.

(2) For a journey performed in an express stage carriage or in a stage carriage operated on a special occasion, the fare shall not exceed 150 percent of the fare chargeable for a journey performed in a stage carriage providing ordinary service.

(3) For a journey performed in an air conditioned express stage carriage a surcharge not exceeding 1 paise per 1.61 K. M. may be charged in addition to the fare chargeable for a journey performed in an express stage carriage.

(4) For a journey performed in an express stage carriage which provides superior accommodation, the fare chargeable shall not exceed 200 percent of the fare chargeable in respect of a journey performed in a stage carriage providing ordinary service.

Explanation :—For purposes of this direction, an express stage carriage means, a stage carriage plying on a route covering a distance of not less than 120 K. Ms. and the permit in respect of which prescribes that on an average, it shall stops to pick up or set down passengers only once for every 40 K. Ms. of the total distance covered by its routes, the starting and terminal places being excluded for this purpose.

Note :—While fixing the fares in respect of Moffusil routes in accordance with the above principles, the fares shall be rounded of to the nearest multiple of 5 paise 2.5 paise and above being reckoned as the nearest higher multiple of 5 paise and less than 2.5 paise being ignored.

Explanation-II :-For the purpose of this notification, "Katcha route" means the route along a road which is not wholly maintained by the Public Works Department or any Local Authority and the route along a road which is partly maintained by the Public Works Department or any Local Authority.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య: —Budget సమావేశము 27 వ తారీఖుతో అయిపోయింది. మనకు ఎవరికి తెలియకుండా ఉండడంకోసం మార్చి 28 వ తారీఖున notification యిచ్చారు. R. T. C. గాని private owners గాని stages ఏమి నిర్ణయించలేదు. వాళ్ళు పది నిర్ణయించితే అదే అంటున్నారు. ముఖ్యమంత్రిగారికి లేదు. అర్థమయ్యేటట్లుగా ఉదహరణ చెపుతాను. గుంటూరుకు సత్తెనపల్లికి 21 మైలు. 1-20 పైసలు ఉండేది బెజవాడకు. గుంటూరుకు 20 మైళ్లు. ఒకరూపాయి ఉండేది అమరావతికి. గుంటూరుకు 22 మైళ్లు రు. 1-10 పైసలు ఉండేది. ఇపుడు యి దివచ్చిన తరువాత రు. 1-25 పైసలు చేశారు. సత్తెనపల్లినుంచి సరాసరి ticket తీసుకుంటే 1-50 పైసలు కావలసింది. రు. 1-70 పైసలు అయింది. ఈ stages ఎట్లా నిర్ణయించారు. దీనికి base ఏమిటి ? ఈ anomalies ఎందుకువస్తున్నాయి. క్రిందివాడికి తెలియదు. పైవాడికి తెలియదు. ఎవరోఅక్కడ క్రావ్ చేస్తున్నారు. Stages నిర్ణయించి యిదిగో ఇవి stages అంటే తెలుస్తాయి. ఎందువల్ల అట్లా జరిగింది ? దీనికి ఏమిజవాబు చెపుతారు ?

Sri K. Brahmananda Reddy: —It is far too detailed a question. A separate question may be put or he can kindly speak to me; I will send for the concerned officer and deal with the matter.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—ఇది నాస్వంతం కాదు. ముఖ్య మంత్రిగారితో నేను ఎప్పుడైనా మాట్లాడుతాను. అది కాదు సమస్య. ఆ ఆఫీసరును అడిగితే ఆయన జవాబు చెప్పడు. రాష్ట్రం మొత్తంకూడ unbased గా principle లేకుండా ఎవరి యిష్టం వచ్చినట్లుగా వారు stages నిర్ణయించి వసూలు చేస్తున్నారు. ఒకకోటిరూపాయలు వీళ్ళు ఆనుకుంటే 20 కోట్ల రూపాయలు వ్యాపారస్తులు సంపాదిస్తున్నారు. ప్రజలమీద పడుతున్నది. అది rationalise చేయకపోతే ఎట్లా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—వారుఅనేమాట stages fix చేయాలని. నేను కనుక్కుంటాను. Stages సరిగా fix చేశారాలేదా, దాని rate సరిగా fix చేశారా లేదా ? చేసి ఉంటారని నాభావం. అయినప్పటికి నేను కనుక్కుంటాను to further check up.

శ్రీ పి. సుబ్బయ్య (ఎర్రగొండిపాలెం) :—ముఖ్యమంత్రిగారు ఈ conveyances పైన tax ప్రవేశపెట్టినప్పుడు మేము అడిగాము. ఈపన్ను passengers మీద పడుతోందా లేక operators మీద పడుతుందా అని? నాకు జ్ఞాపకం ఉన్నంతవరకు ముఖ్యమంత్రిగారు. యిది passengers మీద పడే పన్ను కాదు. Operators మీద పడే పన్ను అని చెప్పారు. వాస్తవంగా G. O. వచ్చినప్పుడు యిది passengers మీద పడ్డది. వారిని ఒకసారి చూచుకోమనండి. ఈపన్ను passengers మీద పడేదా ? Operators మీద పడేదా ?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—ఒకసారి వెనక చదువుకొని మళ్ళీ చెప్పండి.

శ్రీ పి. సుబ్బయ్య :—నేను స్పష్టంగా అడిగాను.

Sri K. Brahmananda Reddy : There is no use of asserting a thing. Let him take out the extract where I said that thers is impact.

శ్రీ పి సుబ్బయ్య :—వారు చెప్పినది passengers మీద వేయము అని అంటే అర్థం ఏమిటి ? operators మీద వేస్తారు అనేగదా.

Sri K Brahmananda Reddy :—He must.

శ్రీ కె. గోవిందరావు :—క్రిందటి సారి discussion వచ్చినప్పుడు మేము ఖచ్చితంగా passengers మీద పడుతుంది indirect గా అని raise చేసినప్పుడు అట్లా పడకుండా జాగ్రత్త తీసుకుంటాము, జరగదు అని ప్రతిసారి assert చేశారు. లేదని యిప్పుడు అంటే ఎట్లా?

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—చెప్పి ఉండనని నా భావం. మీరుగనుక కాదని అంటే, అట్లా అని చెపితే certainly I will express my regret.

శ్రీ కె. గోవిందరావు :—వారి వల్ల regret మాకు ఉపయోగం లేదు.

శ్రీ టి. నాగిరెడ్డి :—Passengers మీద పెంచడానికి గాను ప్రభుత్వం నిర్ణయం తీసుకొని ఉన్నట్లయితే ఆ పెంపుదల అనేది ఏమోతాదున పెంచాలి అని నిర్ణయం చేశారు ? వేరువేరుగా యిష్టం వచ్చినట్లుగా ఎవరంతవారు పెంచే

నిర్ణయం తీసుకొన్నారా? కొన్నిచోట్ల ఎక్కువ rates ఉంటున్నాయని వస్తున్నటు వంటి complaints కు కారణం ఏమిటి?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—operators వాళ్ళ యిష్టం వచ్చినట్లు పెంచుకో డానికి అవకాశం లేదు. The whole thing was considered. ఇప్పుడు మనకు ఉన్నటువంటి road development responsibilities, ప్రక్క రాష్ట్రాలలో ఏవిధంగా ఉన్నాయని అవి చూచుకోవడం, కొంతవరకు రాష్ట్ర ప్రభుత్వానికి ఆదాయం రావడం, operators కూడ యిదివరకు complaint చేస్తూ ఉండిరి. Tax ఎక్కువైపోయింది. tyres ఎక్కువైపోయినాయి, oil ఎక్కువైపోయింది వగైరా అని. మొత్తం consider చేసి state కు ఎంత ఉండాలి, passengers పైన reasonable గా ప్రక్క రాష్ట్రాలతో consider చేసుకొని కొంత పెంచడానికి అవకాశం ఉన్నది.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—ఆ rates ఏ మోతాదున పెంచాలనే నిర్ణయం? mileage ప్రకారం పెంచారా? Roads ప్రకారం పెంచారా? ఇప్పుడు ఉన్నటు వంటి పరిస్థితులలో ఏ ఏ route లో ఏవేవి దృష్టిలో పెట్టుకొని పెంచారు?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— Mile or stage ఏదో ఒకటి జరిగింది.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :—Kilometers బట్టి stage నిర్ణయిస్తూ ఆ ప్రకారం చేసుకోమన్నారు. రెండు విధాల మాకు నష్టం. ముందు Kilometers మార్చారు ½ అంగుళంలో కిలో మారుతుంది. కనుక stage మార్చవచ్చు. దానితో stage మార్చమన్నారు. అది owners యిష్టం.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—అంత confusion ఏమీ లేదు.

(శ్రీ) జి. లచ్చన్న :—ముఖ్యమంత్రి గారు సభలో ఏమి చెప్పారో నాకు గుర్తు లేదు అంటున్నారు. సభలో యిచ్చిన హామీలను మరచిపోవడం ఆచారం అయిపోయింది. ఇప్పుడు దానిని రుజువు చేయడం అనే సమస్య లేకుండా —మన సెక్రటేరియట్ వారు వారికి తోచు రికార్డు వినిపిస్తే బాగుంటుంది. కాని వారు బస్ పాసెంజర్స్ ఛార్జీలు మాత్రం పెరగవు, రేట్లు పెరగనివ్వము అని టాక్సేషను బిల్లుమీద చర్చ జరిగినప్పుడు ముఖ్యమంత్రి గారు —చెప్పారు. పాజిటివ్ గా ఛార్జీలు పెరగనివ్వము. ఎవ్వరూ ఆందోళన పడనక్కరలేదు, ఆపరేటర్లుమీదే పన్ను వేస్తున్నాము అన్నారు.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—ఇంతమంది పెద్దలు చెబుతుంటే నాకు కాదనే బలం రావడం లేదు. అయినప్పటికీ సెక్రటరీ గారు చూచి—తోప్ రికార్డు చూడనక్కరలేదు,—ప్రొసీడింగ్సు చూడవచ్చు నేను అట్లా చెప్పివుంటే నా నోటీసుకు తీసుకువస్తే what amends I should make, I will consider.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—అనంతపురం నుంచి తరిమెలకు వుండే 20 మైళ్ల దూరానికి పెంచిన పెరుగుదల పర్సంటేజి హైదరాబాదు నుంచి అనంతపురం వరకు పెంచిన పెరుగుదల పర్సంటేజి—యీ రెండింటినిబట్టి చూస్తే దగ్గరగవున్న

అనంతపురం నుంచి తరిమెలకు ఎక్కువ పర్సంటేజి పెరిగింది, ఎందుకు అనేది నా ప్రశ్న. అట్లా పెంచడానికి పీబు కలిగేటట్లు ఆర్డర్సు పాస్ చేశారా ?

శ్రీ కె బ్రహ్మానందరెడ్డి :—పార్టు డిస్టెన్సుతో పర్సంటేజి పెరిగి వుండవచ్చు, డబ్బు తక్కువ పెరిగి ఉంటుంది.

శ్రీ టి. నాగిరెడ్డి :—రైల్వే వారు 15 మైళ్ళకు అంత అని ఒకటి ఫిక్స్ చేశారు. అట్లా మన గవర్నమెంటు తరపున తక్కువ మైలేజి ఉండేవాటికి ఎక్కువ పర్సంటేజి పెంచమని ఎక్కువ వుండేవాటికి తక్కువ పెంచమని రూల్సు చేశారా? ఏ రూల్సు ప్రకారం యీనాడు పెరుగుదల వచ్చింది ? What I would like to know is, have you framed rules before you allowed the owners to increase the fares so that they would base themselves upon some rules to increase the fares. If they do not base upon rules, are not the owners entitled to increase the fares as they like.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—పార్టు రూటుపైన కొంత మైలేజి వుండేవాటి పైన కొంత పెరిగి ఉంటుంది; పర్సంటేజి ఎక్కువ ఉంటుంది. 200 మైళ్లు 300 మైళ్ళ రూటు ఉంటే వాటిపైన చివరకు వచ్చేటప్పటికల్లా అంత పెరగదు. దానికి ఏదో పద్ధతులు ఉన్నాయి.

Sri. T. Nagi Reddy :—What I would like to know is, have the Government framed rules before allowing the owners to increase the fares so that they could base themselves upon some rules, to increase the fares. If they do not base upon rules, are not the owners entitled to increase the fares as they like.

Sri K. Brahmananda Reddy :—I do not think the owner has any right at any time to increase the fares as he likes. He is subject to the rates fixed by Government or the rules framed by the Goverment in this behalf.

Sri T. Nagi Reddy :—What are the rules for the present rise in rates ? Are there any rules of that nature ? రూల్సు లేకుండా పెంచారు. వారు రూల్సు వున్నాయి అంటున్నారు. రూల్సు వుంటే చెప్పమనండి.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—రూల్సు ఏమి వున్నాయో. ఎన్ని వున్నాయో ఏరేటు వరకు పెంచించారో, ఏ పవరుక్రింద పెంచించారో చెప్పమంటే చెబుతాను, తరువాత, నాకు ఏమీ ఆక్షేపణ లేదు. But I want to broadly say that no operator has at any time either previously, now or in future going to have a chance of increasing the fares at his discretion only.

శ్రీ టి. నాగిరెడ్డి :—బ్రాడ్లీ అని డిప్లమాటిక్‌గా తప్పుకుంటే ఎట్లా ? That 'broadness' has a number of meanings. I do not want a diplomatic answer. I want a straight answer.

శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి :—బ్రాడ్ టు స్పీకింగ్ అంటే వారు ఇంట్రెస్టు చేసుకోడానికి అవకాశం వుందా అనేదానికి బ్రాడ్ కాదు. Operators have no right, I told you.

(శ్రీ జి లచ్చన్న :—రూల్సు చేసి వున్నట్లయితే మన అసెంబ్లీ రూల్సు ప్రకారం ఫాలోయింగ్ అసెంబ్లీ సెక్షనులో మన టేబిల్ మీద పెట్టవలసిన విధి ప్రభుత్వంమీద వున్నది కదా. అవి రాలేదు కాబట్టి రూల్సు లేవని భావించడమా లేక ఉన్నాయనుకోవడమా ?

(శ్రీ కె బ్రహ్మానంద రెడ్డి :—జి. ఓ. లేకుండా ఎట్లా వుంటుందండి ?

(శ్రీ జి. లచ్చన్న :—ఆ జి. ఓ. వుంటే టేబిల్ మీద పెడతారా ? అది రూల్సు మార్పో, జి. ఓ. మార్పో స్పష్టంగా మనకు తెలియదు.

(శ్రీ కె. బ్రహ్మానంద రెడ్డి :—జి. ఓ. నో ఏమిటో నేను కనుక్కుని చెబుతాను.

(శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు చెప్పినది— రెండు చెప్పారు. మైలేజి కాకుండా కిలో మీటరు ప్రకారం లెక్క కట్టమని చెబితే దూర ప్రయాణానికి తగ్గవచ్చు అంటున్నారు. కాని అది ఎక్కడా లేదు. క్లియర్‌గా ఇంత అని వుందని వసూలు చేస్తాము అంటారు వారు.

CONDITION OF THE BUILDING OF THE PITTAPURAM HIGH SCHOOL

S. No. 2705 – E.

*6534 (F) Q:— Sri Yalla Suryanarayana Murthy (Pitnapuram) :— Will the hon. Minister for Education be pleased to state:

(a) whether it is a fact that the students of the high school at Pittapuram are finding it difficult to sit in the classes during rainy season, as the building is in a dilapidated condition with several cracks and the tiled roof is leaky;

(b) whether it is also a fact that the main building of the said high school is such a dilapidated condition that the roof of the same will fall at any time on the teachers and students;

(c) whether it is also a fact that several representations have been made requesting for the repairs of the said building ; and

(d) whether steps will be taken to repair the said building in view of the fact that estimates for the same have been prepared?.

Sri T. V. Raghavulu :— (a) & (b) The building occupied by R. R. Bh. R. Government Higher Secondary School, Pithapuram is in need of repairs.

(c) Two Representations dated 30-9-67 and 4-3-1968 have been received from the hon. Member requetting for the repairs to the building.

(b) Yes, Sir. Orders authorising the Director of Public Instruction to incur an expenditure of Rs. 3,000 to execute necessary repairs to the building have already been issued.

(శ్రీ జి. లచ్చన్న :—ఇది డిలాపిడేటెడ్ కండిషనులో ఎన్నాళ్లనుంచి వుంది ? స్టెప్స్ తీసుకోవడం ఎప్పుడు జరిగింది ?

(శ్రీ) టి. వి. రాఘవులు :—క్రితం సంవత్సరం నేను యీస్సు గోదావరి జిల్లా పర్యటకు వెళ్లినప్పుడు యీ గౌరవ సభ్యులు నన్ను ఆ హై స్కూలుకు తీసుకువెళ్లి చూపించారు. అప్పుడు సెలవు రోజులు అయినా నేను బిల్డింగు చూచాను. చూచి వచ్చిన తరువాత, మూడు వేల రూపాయలు యివ్వవలసిందిగా వారు ఉత్తరం వ్రాశారు. నేను అట్లా యివ్వమని కూడ చెప్పాను. కాని ఇందులో ఇబ్బందులున్నాయని చెప్పడం జరిగింది. కాని డిలాపిడేటెడ్ కండిషను అని చెప్పడం న్యాయం కాదు Structural stability is very sound. Due to non-repairs and non-maintenance, it is in a bad condition.

(శ్రీ) వై. సూర్యనారాయణ మూర్తి :—మంత్రిగారు చెప్పిన మాటలకు జరిగిన దానికి కొంత తేడా వున్నట్లు అనిపిస్తోంది. పిఠాపురం హై స్కూలు మహారాజావారినుంచి తీసుకొని సుమారు 10 సం. లు అయింది. ప్రభుత్వంవారు తీసుకునేముందు ఆ మహారాజావారు కూడ దానికి ఏమీ చేయలేదు, ప్రభుత్వం కూడ యీ పది సం. ల నుంచి దానికి రిపేర్సు ఏమీ చేయలేదు. ఆ బిల్డింగు పైన బీటలు తీసి విద్యార్థులపైన, ఉపాధ్యాయులపైన కూలిపడే ప్రమాదం వున్నదని పట్టణ ప్రజలంతా భీతావహం చెందుతున్నారు. మంత్రి వర్యులకు ఒకసారి ఆ బిల్డింగు చూపించాలనే సంకల్పంతో నేను వారినికూడ వుండి తీసుకు వెళ్ళి స్వయంగా ప్రతి పగులు, దానిపల్ల రాబోయే కష్టం చూపించడం జరిగింది. తరువాత, పెంకుటి పెడ్డులో వర్షం కూడ కురుస్తోంది. పాఠాలు జరగడానికి అభ్యంతరకరమైన పరిస్థితిని చూచి మంత్రిగారు ఎస్టిమేటు చేయించవలసిందని సెలవిచ్చారు. 30 వేల రూపాయలకు ఎస్టిమేటు అయింది. 30 వేల రూపాయలు యిస్తున్నాము అని అంగీకరించారు, ఆ సొమ్ము ఎక్కడకు పోయిందో తెలియదు. ప్రమాదం జరిగే పరిస్థితి వున్నది కాబట్టి, మంత్రిగారు దానిని దృష్టిలో వుంచుకొని 30 వేలరు లను వెంటనే శాంక్షను చేయించి వెంటనే రిపేరు చేయించకపోతే కష్టమవుతుందని మనవి చేస్తున్నాను.

(శ్రీ) టి. వి. రాఘవులు :—3 వేలు అని వారు వ్రాశారు నేను కూడ యివ్వమన్నాను. కాని యిందులో రెండు చిక్కులు వున్నాయి. ఓనర్ షిప్ ఆఫ్ ది బిల్డింగ్ గురించి యిప్పుడు హై కోర్టులో వుంది. నేనిప్పుడు దాని గురించి ప్రస్తావించను. మొన్న సమ్మరులో వెళ్ళినప్పుడు డి. ఇ ఒ. ఇంకా ఆర్డరు రాలేదంటే నేను వెంటనే వ్రాయించాను. ఇప్పుడు చీఫ్ ఇంజనీరుగారు చెప్పేదేమంటే—నేను—బుక్ లో—రిజిష్టరులో వుండేవాటి మీదే ఖర్చు చేస్తాను తప్ప ఇందులో లేదు, ఎట్లా ఖర్చు చెస్తాను అంటున్నారు, అయితే, మా ప్రోవిజనులోనుంచి అయినా ఖర్చు చేయండి అని ఆర్డరులు యివ్వడం జరిగింది. మూడు వేలు అనేదానిని వారు ఒక సున్న ఎక్కువచేర్చి 30 వేలు అని చెబుతున్నట్లు కనుపిస్తోంది.

(శ్రీ) సి. వి. కె. రావు :—సభ్యులు చెబుతున్నారు—30 వేలను 3 వేలు చేశారేమో. అక్కడ చేయవలసిన పని వున్నది కదా.

(శ్రీ) టి. వి. రాఘవులు :—నేను కూడ మాచాను కదా.

WRITTEN ANSWERS TO QUESTIONS

(శ్రీ) కె. ఎస్. నారాయణ (సికింద్రాబాద్) :— అధ్యక్షా, ఈ హైదరాబాదు సికిందరాబాదు పట్టణాలలో ప్రయివేటు స్కూల్సులో పిల్లలను అడ్మిట్ చేయడంలో పేరెంట్సుకు కలుగుతున్న యిబ్బందులను గురించి నేను రెండు మాటలు మంత్రిగారికి మనవి చేస్తున్నాను. ఈ విషయం నేను ఇదివరకు ఫ్లోర్ ఆఫ్ ది హౌస్ ద్వారా మనవి చేశాను. ఈ స్కూల్సులో ఫీజు అపరిమితంగా వేస్తున్నారు. ఒక స్కూలులో 5 రు. లు ఇంకొక స్కూలులో 10 రు. లు, ఇంకొక స్కూలులో 12 రు. లు వుంటున్నది. ప్రభుత్వ పాలసీ హైస్కూలు వరకు ఫ్రీ ఎడ్యుకేషను యివ్వాలని వుంది. అటువంటప్పుడు యీ ప్రయివేటు స్కూల్సులో ఇంత ఫీజులు ఎక్కువగా వుండడంవల్ల పేరెంట్సుకు ఎంతో యిబ్బంది కలుగుతోంది. ఒక్క ఫీజులే కాకుండా అడ్మిషన్సుకు నానా యిబ్బందులకు గురి కావలసి వుంటున్నది. డొనేషను అడుగుతున్నారు. ఇందులో ఒక స్కూలుకు యింకొక స్కూలుకు చాలా తేడా వుంటోంది. డొనేషన్సు వసూలుచేసి కొంతమంది రశీదులు యివ్వరు. కొంతమంది యిస్తారు. ఈ వసూలు చేసిన డబ్బంతా సద్వినియోగం చేస్తున్నారో లేదో తెలియదు. వంద, రెండువందల రూపాయలు, ఇంకా ఎక్కువగాకూడ డొనేషన్సు అడుగుకున్నపరిస్థితులువున్నాయి. ఈ స్కూల్సులో టీచర్సుకు సర్వీసు కండిషన్సుకూడ అంత సవ్యంగా లేవని

ఇ : Raising of donations and collections of exorbitant fees in private schools in the twin cities at the time of admission.

మనవి చేస్తున్నాను. కొన్ని స్కూల్సులో ప్యూర్లీ కెంపొరరీ అని అపాయింటు చేయడం, యియర్ యండ్ కావడంతో టెర్మినేట్ చేసి, మళ్ళీ అపాయింట్ చేయడం, ఇందువల్ల వారికి ప్రమోషనులు లేకుండా పోవడం— ఇటువంటి పరిస్థితులు వుండడం మనందరికీ తెలుసు. ఈ టీచర్స్‌కూడ క్వాలిఫైడ్ టీచర్స్, ట్రయిన్డ్ టీచర్స్ అనేది ఎవరూ చూచే పరిస్థితికూడ వున్నట్లు తోచడంలేదు. కొన్ని స్కూల్స్‌లో స్కాలర్‌షిప్సుకూడ యిస్తున్నారు. అవికూడ పిల్లలకు పంచిపెట్టని ఇన్‌స్టెన్సెస్ కూడ మనకు వచ్చాయి. మంత్రిగారికికూడ తెలుసు. ఒక స్కూలులో 11, 12 వేల రూపాయలు స్కాలర్‌షిప్స్ యిస్తే అదిపిల్లలకు పంచిపెట్టబడలేదు. దీనిపై కేసుకూడ నడుస్తున్నది. స్కూలుకోసం డొనేషన్సు ఫండ్సు రెయిజ్ చేసి ప్రయివేటు ఇండివిడ్యువల్స్‌పేర్లమీద ప్రాపర్టీలు రిజిష్టరు చేసుకోవడం, బిల్డింగు మార్చి స్కూలు షిఫ్ట్ చేయమని చెప్పే పరిస్థితికూడ చూస్తున్నాము. కొంతమంది ఇదే పనిగా పెట్టుకొని కమర్షియల్ బేసిస్‌మీద 10-15 రు. లు ఫీజు వసూలుచేసే స్కూల్సుకూడ వున్నాయి. హైస్కూల్సులో 8 రు. లు ఎనిమిది న్నర వుంటే ప్రైమరీ- కె. జి. స్కూలులో పది రూపాయలు ఛార్జి చేస్తున్నారు. ప్రయివేటు స్కూల్స్‌లో చదువు బాగా చెబుతున్నారని, ప్రభుత్వస్కూల్సుకంటె స్థాయి ఎక్కువగా వుందని పేరెంట్సు తమ పిల్లలను ప్రయివేటు స్కూల్సులో అడ్మిట్ చేయడానికి ప్రయత్నం చేయడం అక్కడ అడ్మిషన్సు దొరకక చాల మంది బాధలు పడడం జరుగుతున్నది. అడ్మిషను దొరికినవారికి ఇటువంటి బాధలు కలుగుతున్నాయి. అయితే, వీటిమీద ప్రభుత్వంవారి అజమాయిషీ వుందా లేదా? ప్రభుత్వానికి యీ స్కూల్సుకు సంబంధం వుందా లేదా, లేక ఊరకే రికగ్నిషను యివ్వడంతో సరిపోయిందా? వారు తమ యిష్టంవచ్చినట్లు ఫీజులు వసూలు చేసుకోవడం, డొనేషన్సు కలెక్టు చేసుకోవడం, రశీదులు యివ్వ డం, కొన్ని యివ్వకపోవడం, ప్రాపర్టీస్ వారి పేరుమీద పెట్టుకోవడం — ట్రస్ట్స్ వున్నాయి. ఇండివిడ్యువల్‌గా ప్రాపర్టీస్ మావి అని క్లెయిమ్ చేయడం జరిగే పరిస్థితి వస్తోంది. గవర్నమెంటు స్కూల్సులో ఫ్రీగా చెప్పినా, ప్రయివేటు స్కూల్సు కొంత ఫీజు వసూలు చేయవలసినమాట నిజమే. కాని అది రీజనబుల్‌గా ఒక లిమిట్ దాటిపోకుండా వుండాలికదా. ప్రయివేటు స్కూల్సుకు సంబం ధించి దురదృష్టకరమైన పరిస్థితులు వున్నాయి. అన్ని స్కూల్సు యిట్లాగే వున్నాయని నేను చెప్పడం లేదు. ఏ ఒక్క స్కూలును దృష్టిలో పెట్టుకొని కూడ నేను చెప్పడంలేదని మనవిచేస్తున్నాను. హైదరాబాదు, సికిందరాబాదుల లోనే కాకుండా, మన మిత్రులు డాక్టరు చలపతిరావుగారుకూడ బెజవాడలో యిదే పరిస్థితి వుందని చెప్పారు. ఆంధ్రరాష్ట్రంలో ముఖ్యమైన పట్టణాలన్నిటిలో ఇటువంటి పరిస్థితివుంటే దీనిపైన అడ్మినిస్ట్రేటివ్ కంట్రోలు లేదా, వుందా? దీనినిగురించి ఏమైనా చేస్తారా, దా? ఇందటిసారి యీ సమస్య నేను తెచ్చి నప్పుడు తగు చర్యలు తీసుకుంటామని మంత్రిగారు హామీ యిచ్చారు. మొన్న ఒక బిల్లు చేశారు, కొన్ని స్కూల్సులో పర్మిషనుకూడ లేకుండా క్లాసులుం

స్కూల్సుకూడ అప్‌గ్రేడ చేసిన ఇన్‌స్టెన్సెస్ వున్నాయి. ఆ పిల్లల చదువు పాడై పోతుందనేబాధతో పేరెంట్సు తిరిగి తంటాలుపడి రికగ్నిషన్ తెచ్చుకోవడం జరిగింది. ఏవిధమైన బాధ్యత లేకుండా ప్రవర్తించే కొంతమంది పెద్దలు యీ స్కూల్సును వ్యాపారంగా చేస్తున్నారు. దీనిని గురించి ప్రభుత్వం గట్టిగా చర్యలు తీసుకోవాలని మంత్రిగారిని కోరుతున్నాను.

(శ్రీ) సి. వి. కె. రావు :— అధ్యక్షా ఎగ్జార్బిటెంట్ ఫీజు డొనేషను వసూలు చేయడం విషయంలో యిప్పుడు స్కూల్సు తెరిచారు కనుక తక్షణమే మంత్రి గారు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. కాకినాడలో ఐడియల్ చిల్డ్రన్స్ స్కూలు ఒకటి వుంది. పిల్లలనుంచి 50 రు. లు వసూలు చేస్తున్నారు. మూడేళ్లనుంచి వసూలుచేశారు. అంచరినుంచీ వసూలు చేస్తున్నారు. దీనిని గురించి డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ ఇన్‌స్ట్రక్షన్సుకు తెలియజేశాను. మంత్రిగారు దీనిమీద తపదృష్టిని కేంద్రీకరించి తీసుకున్న డబ్బు యిప్పించేటట్లు చూడాలని చెబుతున్నాను.

డాక్టర్ టి.వి.ఎస్. చలపతిరావు (విజయవాడ-ఈస్ట్) :—మన ప్రభుత్వ విధానం ఫ్రీ ఎడ్యుకేషను అప్ టు ఎస్.ఎస్.ఎల్.సి. ఆ బ్రాడ్ పాలసీకి ఫిటిన్ కాకుండా, విరుద్ధంగా యీ ప్రయివేటు స్కూల్స్ ఏదో రూపంలో డబ్బు వసూలు చేయనిదే మేనేజ్ చేయలేకు అంటున్నారు. అతి ముఖ్యమైన పాలసీకి భిన్నంగావున్న పాఠశాలలగురించి ఏవిధంగా వ్యవహరించాలో మంత్రిగారు తమ సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను.

Sri T. V. Raghavulu :— Sir, in September, 1963, Government extended grant-in-aid rules applicable; to the Secondary Schools under aided management in Andhra area to the Telangana region also. Certain managements of aided Secondry Schools in Telangana region represented to Government that their schools might be recognised without grant in aid from Government. The Government examined their request carefully and permited the Director of Public Instruction to accord recognision to such of those schools which do not wish to opt for the revised grant-in-aid rules but would like to finance without receiving any grants from the Government provided those schools are prepared to fulfil the following conditions :

(1) provision of adequate and suitable accommodation;

(2) appoin me.t of adequate and qualified staff;

(3) provision of separate sanitation, etc.

The chief condition is that the rates of fees in such institutions should not generally exceed by 50 percent of the standard rates namely, the standard rates class-wise-Class 1 to 10 as in Andhra area or the rates obtained in those institutions during 1962-63 which are higher. Prior permission of Government, the Director of Public Instruction, should be obtained for raising the existing rates of fees beyond the above mentioned limits.

అందుచేత దానికి పరతుపెట్టి out side the grant in aid వెళ్లడానికి ఒప్పుకున్నారు. దానికి మించి చేయాలంటే ప్రభుత్వమును మతిలేకుండా చేయడానికి వీలులేదు. అక్కడక్కడ జరుగుతున్న మాటనిజమే. డొనేషన్లకు సంబంధించి నాకు తెలిసినంతవరకు మా ఆఫీసుకు ఏ విధమైన complaints లేవు, ఫీజ్ ఎక్కువ చేయడం గురించి చెప్పినది యదార్థం. మేనేజ్ మెంటు సైడు నుంచి చెప్పింది ఏమిటంటే — కేంద్ర ప్రభుత్వంతో సమానంగా డి. ఎ. పెంచారుకదా; ఎక్కడనుంచి తెచ్చియిస్తాము; మీరుఏమైనా additional amounts ఇస్తారాఅని వారు అన్నారు. విద్యాసంస్థలను వ్యాపారసరళిలో నడపడం సహింపరాని విషయం. వాటిని ఆడిట్ చేసి చూడాలనే అభిప్రాయం ఉంది. మొన్ననే శాసనసభలో కొంత అధికారం కావాలని తీసుకున్నాము. ఇదిలంతా గమనంలో ఉన్నదని మనవిచేస్తున్నాను.

(శ్రీ సి. వి. కె. రావు :— డొనేషన్ల విషయం నేనువ్రాసాను డి. పి. ఐ.కి, సెక్రటరీగారికి వ్రాసాను. ప్రైమరీ క్లాసు స్టూడెంట్సు నుంచి రు. 50 లు వసూలు చేసారని వ్రాసాను.

(శ్రీ టి. వి. రాఘవులు ;—Ideal school లో రు. 50 లు వసూలు చేశారని రావుగారు నాదృష్టికి తెచ్చారు. ఈ విషయం through గా examine చేయించి అటువంటివని జరుగకుండా చేయడానికి చూస్తాము.

(శ్రీ కె. ఎస్. నారాయణ :—రికగ్నిషన్ ఇచ్చేముందు ఈ కండిషన్సు ఉన్నాయి. వాటిని అమలు చేస్తున్నారో, లేదో చూడడానికి మెషినరీఉన్నదా? అక్కడ పనిచేసే టీచర్ల service conditions ఎట్లా ఉన్నాయి, ఒక స్కూలుకు మరొక స్కూలుకు wary అవుతోంది. వారుచెప్పినది నిజమో కాదో verify చేసి చూస్తున్నారా? Verify చేస్తే సరిగానే ఉంటుందని మంత్రిగారు చెబితే మేము తృప్తిపడతాము.

(శ్రీ టి. వి. రాఘవులు :—ఫీజు ఎక్కువ వసూలుచేసినా తెలంగాణాలో రసీదులు ఇచ్చే అలవాటేలేదు. ఈ వేళ ఉదయమే ఒక misappropriation case ను తుణ్ణంగా చదివాను. రసీదుపుస్తకాలుంటాయి కాని నింపరు. ఆంధ్రలోనయితే రసీదులు ఎప్పటికప్పుడు ఇస్తారు. అటువంటపుడు కావలసిన proof వస్తుందంటే కష్టం. వారి accounts ను ఏమైనా audit చేసేవాళ్ళు ఉన్నదా లేదా అనేది డి. పి. ఐ. తో ఆలోచిస్తున్నాము. గౌరవ సభ్యులు ఈ విధంగా పదేపదే చెబుతూ గవర్నమెంటు స్కూల్సులో చదువు బాగాలేదని తిరిగి అంటుంటారు. అది బాగా లేదు.

(శ్రీ కె. ఎస్. నారాయణ :—అక్కడకంటే ఇక్కడ చదువు బాగా చెబుతారని.

(శ్రీ టి వి రాఘవులు :—అవ్వకావాలి, బువ్వకావాలి అంటే రాదు. గవర్నమెంటు స్కూల్సు కూడా కొంత మెరుగుఅయి నాయి, సెంటు పర్సంట్

పాస్ అయిన గవర్నమెంటు స్కూల్సుకూడా ఉన్నాయి. అక్కడ ఉపాధ్యాయులు చెప్పేది చదువే కాదంటే ఎట్లా? కొంతమంది డబ్బున్నవారు సరదాగా తమ పిల్లలను పంపుకుంటే పంపవచ్చును. వారిగొప్పతనానికి లోటురాకుండా ఉండడానికి బంపవచ్చును. మోజు ఉన్నవాడు అక్కడకు వెళ్లి డబ్బు ఇచ్చి చేరుతున్నారు. మోజుఉంటే మీరు కూడా డబ్బు ఇవ్వండి.

re :—Drying up of seed beds and the difficulties experinced by ryots of certain villages in Tenali Taluk.

(శ్రీ) వై. వెంకటరావు :—అధ్యక్షా, తెనాలి తాలూకా P. W. D. కృష్ణా Western Division west side channelఅని ఉంది. అది problem channelగా తయారైనది. గత అయిదారు సంవత్సరాలుగా రిపోర్టు చేయనందున sil-up అయిపోయింది నీళ్ళు బాగా ఉన్నాయి కాని తూములలో పారడంలేదు, ప్రభుత్వం దృష్టికి తెచ్చినాము. నారుమళ్ళకు నీరులేని పరిస్థితులున్నాయి. రైతులు బోర్లు వేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రక్కనే నిజాంపట్నం ఛానెల్ అని నావిగేషన్ ఛానెల్ ఉంది. 1,800 ఎకరాలు అక్కడ సాగు అయినది. అక్కడ పెద్ద పడవలు తిరగడంలేదు. ఈ కాలువలోనుంచి రెండు మూడు పాయంట్సులో westside channelకు నీళ్లు పంపితే పడు, ఎనిమిదివేల ఎకరాలు బాగుపడతాయి. Seed beds నాశనమైపోతున్నాయి, రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. ఇరిగేషన్ శాఖామంత్రిగారు యీ విషయము చూడాలని కోరుతున్నాను.

The Minister for Irrigation (Sri S. Sidda Reddy) :—The ayacut under Krishna West side Channel in Tenali taluk in Krishna Western Division is 26,600 acres. The transplantation has so far been one in an extent of 10,190 acres. The channel is silted up in some of head-reaches and extensive repairs for bringing the channel to standards are necessary. For the last 5 years, second crop has been given under the channel and this is the reason for not carrying out extensive repairs. However, some minor repairs were being done now and then to facilitate full supply level in the channel. If the second crop would be started during the year 1968–69, the repairs to the extent required could be attended to from the head to tail of the channel. No seed beds are suffering in the villages referred to as reported by some Engineers in the lower region. The supplies are supplemented from the Nizampatnam canal to save the situation. Every effort is being made by the P. W. D. to ensure quick transplanation in the entire ayacut served by the channel.

(Mr. Deputy Speaker :—in the Chair.)

(శ్రీ) వై. వెంకటరావు :—నిజాంపట్నం ఛానల్ నుంచి increased supplies చేస్తున్నాము అన్నారు. ఒక పాయింటులో చేస్తే చాలదు. రెండు మూడు పాయంట్సులో చేయాలి. Seed beds damage అవుతున్నాయి ; నీళ్లు లేవు.

ఒక నెలకంటె ఎక్కువ ఉంటే సీడ్లింగ్స్ పనికిరావు. Immediate గా చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—మంచిది ; concerned Engineer తో మాట్లాడి చేస్తాను.

శ్రీ ప్రగడ కోటయ్య :—అక్కడ పంపింగ్ సెట్సుకు పర్మిషన్ ఇచ్చారు. వాళ్ళు ఆగస్టు 15 వ తేదీనుంచి నీళ్ళు draw చేయాలి ; పంపింగ్ సెట్సువారు రిజిష్టర్డు ఆయకట్టుదారులకంటె ముందుగా నీళ్ళు తీసుకోడంవల్ల seed beds ఎండి పోతున్నాయి. అందువల్ల ప్రత్యేకంగా tail end లో పొలాలకు నష్టం వస్తున్నది. రూల్సుప్రకారం పంపింగ్ సెట్సుక్రింద నీళ్లుతీసుకునేట్లు strict instructiosn జారీచేస్తారా ? లేకపోతే tail end లో పొలాలు నష్టపోతున్నాయి.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :—టెయిల్ యెండ్ వారికి యిబ్బంది లేకుండా నీరు సప్లయి చేయడానికి కావలసిన ప్రయత్నం చేస్తాము.

re :—THE DECISION OF THE GOVERNMENT TO BLACK LIST SOME NEWSPAPERS.

శ్రీ బి. రత్నసభాపతి :—అధ్యక్షా, ఇప్పటికి స్వతంత్రం వచ్చి 20 సంవత్సరాలయినది. స్వతంత్రం వచ్చిన తరువాతనే వెంటవెంటనే మన దేశంలో ఒక పెద్ద యెత్తున మత కల్లోలాలు జరిగినాయి. చాల మంది ప్రాణాలు పోగొట్టుకోవడం జరిగింది. ఉత్తర దేశంలో కలకత్తాలో, నవాఖాలీలో బొంబాయిలో యెంతో మంది ప్రాణాలను పోగొట్టుకోవడం జరిగింది. అటువంటి పరిస్థితులలో కూడా కేంద్ర ప్రభుత్వం గాని రాష్ట్ర ప్రభుత్వాలు గాని యీ రోజు ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్య తీసుకున్నట్లు యెక్కడా తెలియదు. అందువల్ల యీ రోజు మన రాష్ట్రంలో పత్రికా స్వాతంత్ర్యానికి ప్రజల యొక్క స్వాతంత్ర్యానికి హక్కులకు ఒక ప్రమాదం కలిగే సంఘటన జరిగింది. అందువల్ల యిది కేవలం పత్రికలకే పరిమితం కాకుండా ప్రత్యేకించి ప్రజా ప్రతినధులైన శాసనసభ్యులకు చాలా అలజడి కలిగించింది. ఒక తడవ ఆలోచించి చూడండి. ఒకవేళ యీ రోజు ఆంధ్ర దేశంలో గాని భారత దేశంలో ఉన్న పత్రికలన్నీ కూడా ప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యను దృష్టిలో పెట్టుకుని మత కలహాలకు సామరస్యమకు పబ్లిక్ పీస్‌కు ప్రమాదం కలిగించేటటువంటి ప్రవర్తన యే పత్రికలైనా అనుసరించి ఉంటే దానిని అరికట్టడానికి ప్రజలలో అభిప్రాయం ఉంది, ప్రజలలో ఉత్తేజత ఉంది. ప్రభుత్వానికి కూడా పార్లమెంటు చేసిన చట్టాలు కూడా ఉన్నాయి. ప్రివెంటివు డిటెన్షను ఆక్టు ఉంది. డిఫెన్స్ ఆఫ్ ఇండియా రూల్సు ఉన్నాయి. పబ్లిక్ సేఫ్టీ ఆక్టు ఉంది. అటువంటి ఆక్టులు ఉన్నాయి. కనుక యీ రోజు యిక్కడ కాన్ఫిడెన్షియలుగా యిచ్చినటువంటి ఆర్డరు ప్రభుత్వం యివ్వవలసిన అవసరం లేదు. పబ్లికుగా ప్రజలముందు చెప్పవచ్చు. ఈ రోజు పత్రికలన్నీ కూడా ఆంధ్ర జ్యోతి, వేట్రియాటు, లింకు, ప్రజామత, ప్రజావాణి

మొదలైన 20 పత్రికలున్నాయి. ఈ పత్రికలన్నీ కూడా యీ రోజు మత ప్రచారం చేస్తున్నాయంటే చట్ట ప్రకారం యాక్షను తీసుకొని చెప్పవచ్చును. చాటుమాటుగా యిటువంటి ఆర్డర్లు వేయడం ప్రభుత్వానికి ప్రభుత్వంలో ఉన్నటువంటి పెద్దలకు, ప్రజలకు కూడా చాలా అవమానకరమైన విషయమని తెలియచేస్తున్నాను. ఆ తరువాత యివన్నీ కూడా చూస్తే అతి ముఖ్యమైన వ్యవహారం ఉంది. ప్రజాస్వామికంలో పత్రికల పాత్ర యేమిటన్నది యీ రోజున చాలా పెర్టంగా ఆలోచన చేయవలసిన సమస్య. ఇతర దేశాలలో రెండు మార్గాలు అనుసరిస్తున్నారు. ప్రభుత్వానికి పత్రికలకు ఉన్న సంబంధాలు, పత్రికలకు ప్రజాభిప్రాయానికి ఉన్న సంబంధాలు. ఏ ప్రభుత్వం గాని అది నియంతృత్వ ప్రభుత్వం అయితే తప్ప ప్రజాస్వామికంలో ఉన్న ప్రభుత్వం పత్రికలను పోషించి పేట్రనైజు చేయవలసిన అవసరం ఉంది. ప్రజాస్వామిక చరిత్ర చెబుతోంది. ఇంగ్లండు తీసుకోండి, ఫ్రాన్సు తీసుకోండి, జర్మనీ తీసుకోండి, అమెరికా తీసుకోండి అక్కడ కొన్ని సంస్థలు పార్లమెంటు ఆక్టు ద్వారా యేర్పడిన సంస్థలు బోర్డులు ఉన్నాయి. వాటిద్వారా అడ్వర్టయిజ్‌మెంట్సు యిస్తారు. ఇవ్వవలసిన సహకారం పత్రికలకు యిస్తారు. కాని అంత మాత్రాన ప్రభుత్వంలో వ్యక్తులు గాని ప్రభుత్వం చేసినటువంటి చర్యలు గాని పత్రికలు విమర్శించకూడదని యెక్కడా ఉండదు. ప్రజాస్వామికంలో ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను విమర్శించవలసిన బాధ్యత పత్రికలపైన ఉంది. అది వారి నైతికమైన బాధ్యత. పేట్రనైజు చేస్తున్నంత మాత్రం చేత పత్రికలలో ప్రచురం అయిన వాటికి యెలాంటి సంబంధం లేదు. ఆ విధముగా ప్రజాస్వామ్యం నడుస్తుంది. ఒకవేళ పత్రికలవల్ల పొరపాటు జరిగి ఉంటే నిజంగా మతకలహాలను రెచ్చగొట్టి చేస్తే ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియాను పార్లమెంటు ఒక చట్టం పాసుచేసి యేర్పంచింది. ప్రెస్ కౌన్సిల్ వారికి తెలియచేసి వారి అభిప్రాయం తీసుకోవచ్చు. సమర్థనీయంగా చర్య తీసుకొనడానికి తోహదం యిచ్చినవారంఅవుతాము. చాలా నిదర్శనలు ఉన్నాయి. ప్రకాశంపంతులుగారి శిష్యులు ముఖ్యమంత్రిగారికి తెలుసును. స్వతంత్రపోరాటం రోజులలో స్వరాజ్య పేపరు నడిపారని చాలా బాగా తెలుసు. ఖాసా సుబ్బారావుగారు ఒక యెడిటోరియలులో విమర్శించారు. ఆ రోజు ప్రకాశం పంతులుగారు మందలించారు. అప్పుడు ఆయన చెప్పారు పత్రికాస్వాతంత్ర్యము లేకపోతే పత్రిక నడవదు కాబట్టి రాజీనామా యివ్వడానికి రెడీగా ఉన్నారు. అప్పుడు ప్రకాశం పంతులుగారు ఒక మంచి ప్రిసిడెంటు యేర్పరిచినారు. పత్రికలకు సర్వస్వతంత్రం ఉంది మీకు యేది తోస్తే అది వ్రాయాలి అని మంచి సాంప్రదాయం యేర్పరిచారు. అదే విధముగా యింకొక సంఘటన జరిగింది. ఆ రోజులలో పట్టాభిసీతారామయ్యగారు అగ్రనాయకులలో ఒకరు. వారి జీవితంలో ఒక సంఘటన జరిగింది. ఆయన అంధ్ర రాష్ట్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా ఉంటూ వచ్చారు. ఆవ్వట్లో, సుభాష్ చంద్రబోసు ఆలిండియా కాంగ్రెసు అధ్యక్షులుగా ఉంటూ వచ్చారు.

పట్టాభి సీతారామయ్యగారికి సుభాష్‌గారికి వున్న సంబంధాలు అందరికి తెలిసినవే. పట్టాభిగారు వారిని విమర్శించడము జరిగింది. ఆ రోజులలో ప్రబోధండమైన పత్రికలునడుపుతున్న కృష్ణా పత్రికలో ముట్నూరికృష్ణారావుగారు పట్టాభిగారి పైన నిశితముగా విమర్శించారు. ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఆ రోజులలో ఎంత బలవత్తరమో తమకు తెలుసు. స్వాతంత్ర్య ఉద్యమమును కాంగ్రెసు సంస్థ ఎంత పటుత్వముతో నడిపించినదో తెలుసు. ముట్నూరి కృష్ణారావుగారికి, పట్టాభిగారికి వున్న సంబంధాలు అందరికీ తెలిసినవే. కృష్ణారావుగారు అంత స్నేహితుడు అయినప్పటికి పట్టాభిగారిని spare చేయకుండా నిశితముగా విమర్శించారు. ఆ రోజులలో వారు సహించలేదా? సుప్రసిద్ధమైన ప్రజాస్వామ్య సిద్ధాంతాన్ని పర్యాటు చేయాలి అంటే అలాంటి సంప్రదాయాలను జ్ఞాపకము చేసుకొని చేయాలి కాని చాటు మాటుగా, వారికి patronage ఇవ్వకుండా పత్రికలను చంపాలనే దృష్టితో ప్రవర్తిస్తే ఈ ప్రజాస్వామ్యము ఏమి జరుగుతుంది. ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో పత్రికలకు సంపాదకులుగా వున్నవారిలో నార్ల వెంకటేశ్వరరావుగారు ఎంత అగ్రగణ్యులో ఎంత talented man మీకు తెలిసిన విషయమే. దీనిని communal paper అని అనడం ఆశ్చర్యముగా వుంది. ఎడిటూటా నారాయణన్‌గారు పేట్రియట్‌కి, లింక్‌కి సంపాదకులుగా వున్నారు. వారికి దేశములోనే కాదు అంతర్జాతీయముగా వారికి వున్న పేరు ప్రఖ్యాతులు అందరికి తెలుసు. సోషలిస్టు పార్టీలో మాకు సహచరులుగా వుండి జనతా పేపరు నడుపుతూ మాతోకలిసి పనిచేశారు. వారికి అంతర్జాతీయముగా వున్న పేరు ప్రఖ్యాతులు ఈ దేశములో కొద్ది మంది రచయితులకు, సంపాదకులకు వుందని మనవిచేస్తున్నాను. అలాంటి పత్రికలు communal మతకలహాలను దారితీస్తుందని చెప్పడము మనలను మనము అవమానము చేసుకొంటున్నాము అని మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారికి అప్పీలు చేసుకొంటున్నాను ముఖ్యమంత్రిగారికి చుట్టుప్రక్కల వున్నవారు వారి మంత్రులే ఏదో దుర్బుద్ధితో ఈ కార్యక్రమానికి పూనుకొన్నారు. ముఖ్యమంత్రిగారితో మరల మనవిచేసుకొంటున్నాను. ప్రజాస్వామిక సిద్ధాంతాలలో వారికి విశ్వాసము వుందనే నమ్మకము నాకు వున్నది. ఈ order ని ఉపసంహరించి వెంటనే ఆ మంత్రులచేత apology కోరిస్తారని మనవిచేసుకొంటూ శలవు తీసుకొంటున్నాను.

(శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, ఈ ఆర్డరును తమరు పరిశీలించాలి.

"The ana Sambandha Sakha has reported that several newspapers have adopted very unhealthy trends which are likely to endanger communal harmony and public peace. In order to discourage such newspapers to the extent possible, a part from other action under the law, the Jana Sambandha Sakha has been directed to with hold advertisements and support to the publication of such newspapers. A large number of advertisements, however, are issued by undertakings, local Government institutions and other organizations wholly or partially under control of the Government. I enclose

a list of newspapers which have come to such adverse notice. I am desired to request you to communicate tl e list confidentially to all organizations and under takings under the control of your department in order to ensure that no advertisements are released by them to the newspapers concerned. The receipt of this D. O. letter m a y kindly b e acknowledged. With regards." అని వీరు డెప్యూటీ సెక్రటరీటు గవర్నమెంటుకు వ్రా శా రు. దీ ని లో వు న్న జా బి తా మనవిచేస్తాను. ఆంధ్రజ్యోతి, బండారి ఇలా 19 పేపర్సు వ్రాశారు ఇందులో స్పష్టముగా వున్నది "In order to discurage such newspapers to the extent possible which are encouraging unhealthy trends which are likely to endanger communal harmony and public peace." అన్నారు. దీనినిబట్టి చూస్తే నిజముగా Communal harmony ని నిలబెట్టడానికి ప్రభుత్వం చేస్తున్నదా ప్రోత్సహించడానికి చేస్తున్నదా అనేది serious గా మనము ఆలోచించవలసి వున్నది. వీటిని discourage చేయడానికని అంటున్నారు కాని మనకు వున్న రాజకీయ వాతావరణము, ప్రజలయొక్క సైకాలజీ అర్థము చేసుకొంటే వారికి ప్రజలలో మంచి ప్రోత్సాహము కల్గించాలని ఇటువంటి ఆర్డరు జారీచేస్తే వారికి మంచి ప్రోత్సాహము వస్తుంది అని జారీచేశారేమో తెలియదు. లేనిపోని ద్వేషాలు, అపోహలు రెచ్చగొట్టే విషయము రత్నసభాపతిగారు చెప్పినట్లు ఇప్పుడే అనేక చట్టాలున్నవి. ద్వేషాన్ని రెచ్చగొట్టే ఏ వ్రాత ప్రకటించినా, వ్రాసినా వారిమీద చర్యతీసుకోడానికి సంపూర్ణమైన అధికారాలున్న చట్టాలు ఈ రోజుని అమలులో వుండగా ఈ విధంగా చేయడములోని భావము మన రాష్ట్రములో అధికారములోవున్న ముఠాభజనచేస్తే నే advertisement ఇస్తాము లేకపోతే ఇవ్వము అనేది వరోధ ఉద్దేశ్యముగా భావించే అవకాశము చేస్తుంది. అధికారములోవున్న ముఠాభజన చేయడమే పత్రికలు ధ్యేయముగా పెట్టుకోవాలనే ఉద్దేశ్యము ఇందులో ఇమిడివుందేమో తెలియదు కాని ఇది బ్రహ్మానందరెడ్డిగారి చతురత రాజకీయ దక్షత అన్నదానికి చాల తీరని మచ్చగా మిగిలిపోయే అవకాశము వుందని మనవిచేస్తున్నాను. చాల సంకుచిత మైన వ్యవహారము. పల్లెటూళ్లలో ఒక సామెతవుంది "నా సన్నైకాలు ఇవ్వకుండా నీ పెళ్లి ఎలా జరుగుతుందో చూస్తాను అవి పొరుగింటి ఆమె అంటే పెళ్ళి ఆగిపోతుందా. అలాగే advertisements ఇవ్వక పోతే పేపర్సువుండి పోతాయా? జరిగినవి జరుగుతూ వుంటాయి వీటివల్ల పత్రికలకు మరి కొంత popularity ని సంపాదించిన వారు అవుతారు, ఇది చాల నీచత్వాన్ని సంకుచితత్వాన్ని ప్రదర్శించే ఆర్డరు కాబట్టి వెంటనే withdraw చేసుకొంటే గౌరవముగా వుంటుందని మనవి చేస్తున్నాను.

శ్రీ పి. సుబ్బయ్య :—అధ్యక్షా, జాతీయ సమైక్యతను దృఢ పరచడానికి రూపొందించడానికి ముఖ్యమంత్రిగారు శ్రీనగర్ పోయారని అనుకొన్నాము. కాని ఇక్కడకు తీసుకొని వచ్చిన వ్యవహారము చూస్తే national integration కాకుండా national disintegration ఎలా వస్తుందో మీకు వివరించారని తోస్తున్నది. వారు ఈ పేపర్సుతో ఉద్దేశించినది

ఏమిటి? Communal harmony public peace గీటు రాయిగా పెట్టుకొన్నప్పుడు Patriot ఎ communal feeling ని endanger చేసినది? ఏ public peace ని endanger చేసినది? ఆంధ్ర జ్యోతి వుంది. ఏ communal hatred ని రేకెత్తించినది ఏ public peace ని రేకెత్తించడానికి, వ్యతిరేకించడానికి పూనుకొన్నది? ఏ పేపర్సు అయితే communal harmony కోసము పోట్లాడుతున్నవో, మతకలహాలకు వ్యతిరేకముగా నిలబడి పోరాడుతున్నవో అటువంటి ఈ పత్రికలను మత కలహాలు సృష్టించే పత్రికలుగా చిత్రిస్తే ప్రభుత్వ భాషన ఏమి అనుకోవాలి? వారు ప్రజా స్వామ్యము వైపు పోతున్నారా? లేక dictatorrship వైపు పోతున్నామా చెప్పండి ఇలా కనుకపోతే దేశానికి ప్రమాదాన్ని కొని తెస్తున్నారు సుమా అని హెచ్చరించక తప్పినది కాదు అని మనవి చేస్తున్నాను .ఈ papers ని ఆపుదల చేయడము లేదుకదా Advertisements ఆపుదల చేస్తున్నాము. అని ప్రభుత్వము వారు అంటున్నారు. ఈరోజు advertisments ఆపుచేస్తారు. రేపు ban, ఎల్లుండి షమీలేదు ఎత్తి వేయండి అని చెప్పవచ్చు అదే విధంగా political parties మీద దాడి చేయవచ్చు. ఇదంతా దాన్ని ఉద్దేశించినది అని. వారి భావనలో ఒక మార్పు వస్తున్నదని, dictatorial regime వైపు పోతున్నారని మేము ఎందుకు భావించకూడదు అని మనవి చేస్తున్నాను. తిమ్మారెడ్డి వ్యవహారము గురించి ఇది ఏదైన జరిగినదా లేకపోతే ఇది ఏమిటి అని, ప్రజానీకము అంటునప్పుడు ఆ వాదనను ఆలోచించాలి కదా! కేంద్ర ప్రభుత్వములో జరుగుతున్న వ్యవహారాలు, ఆఫీసర్సుపైన corruption వ్యవహారము వున్నప్పుడు వారిని బయట పెడితే Patriot గొంతు నులమడానికా ప్రభుత్వము ఉద్దేశించినది సక్రమమైన పరిపాలన కావాలి. ప్రజాస్వామ్యములో ఏ మూల ఏ అక్రమము జరిగినా దానిని సక్రమము చేయడానికి Link, Patriot papers ఉద్దేశిస్తే వారి గొంతునులమడానికి ఉద్దేశించారని భావిస్తున్నాము, ఇందులో communal harmony ని, communal peace ని endanger చేస్తున్నారు కాబట్టి advertisements ఆపుదల చేస్తున్నాము అని చెప్పేదానికి ఆస్కారం లేదు. Communal hatred ని రేకెత్తించే శక్తులు ఏమైన వుంటే ఆలోచన చేద్దాము. అందులో భిన్నాభిప్రాయాలు లేవు దేశమంతా ఒకటిగా వుండాలి-ఒకటే జాతి. దేశాన్ని ముందుకు తీసుకుపోవాలని అనుకొనే శక్తుల పైన కత్తిని చూపిస్తే ఈ కత్తికి రెండు వైపుల పదును వుందిసుమా అర్థం చేసుకోవలసి వుంటుంది. ఇది Constitution కి వ్యతిరేకం. Constitution ప్రకారం ఏ freedom of press అయితే వున్నదో, ఆ freedom of press కు వ్యతిరేకంగా దీనిని సాగిస్తున్నారు. ఇది చాలా ప్రమాదభరితంగా వున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—అధ్యక్షా! ఈ వేళ వచ్చిన ఈ Call Attention motion మీద అసలు మాట్లాడానికి చాలా బాధవేస్తున్నది. కారణం ఏమిటంటే, వీరుదేనినైతే డెమోక్రసీ అని చెప్తున్నారో ఆ డెమోక్రసీలో వుండవలసిన వాక్స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం అనే వాటికి అసలు ఈ G. O. ఖిక

threat అని మాత్రం చెప్పుకోడానికి వీలుంది. ఎందుకొరకంటే వీరు అసలు మతకల్లోలాను రెచ్చగొట్టే పత్రికలను కనీసం ఈ advertisements ను ఉపసంహరించుకుంటున్నారు. దానికి ఎందుకు మీరు తప్పు అని అడుగుతున్నారు. దానికి నేనొటి అనుకుంటున్నాను. కామెర్ల రోగికి ప్రపంచమంతా పచ్చగా కన్పిస్తుంది అసలు మతకలహాలను రెచ్చకొట్టడానికి సహాయపడుతున్నటువంటి వీరికి అసలు వాస్తవంగా వున్నటువంటి ఎట్లాంటి పేపర్లు అన్నీ కూడా మతకలహాలు రెచ్చకొట్టే పేపర్లుగా కన్పించడంలో ఆశ్చర్యం ఏమీ లేదు. అనేది మాత్రం స్పష్టంగా చెప్పవలసి వస్తుంది. ఈ వేళ తమలో ఒక ప్రభువునకు చెందినటువంటి ఆంధ్ర జ్యోతిలాంటి పేపర్లనుకూడా వీరు సహించలేని పరిస్థితి వచ్చిందంటే అసలు వీళ్ళచేతిలో డెమాక్రసీకి పత్రికా స్వాతంత్ర్యమునకు ఎంత విలువుందో దానిని బట్టి అర్థం చేసుకోడానికి వీలుంది అధ్యక్షా. ఇక్కడ పల్లెటూళ్లలో ఒకటి చెప్తారు, ఉడుముకు ఉసిళ్ల కావలి పెట్టారని అంటారు. అలాగే ఉడుమును ఉసిళ్లకు కావలి పెట్టినట్లే ప్రజాస్వామ్య హక్కుల రక్షణకొరకు వీరిని కావలా పెట్టుకుంటే అసలు ఈ ఉడుములకు ఉసిర్లు కావలి పెడితే ఎంత జరుగుతుందో అంతా జరుగుతుందని మాత్రం మనకు యిది విశదం చేస్తావుంది. మీకు యిట్లాంటి వ్యవహారాలను నిర్వహించేటప్పుడు మతసామరస్యానికి తోడ్పడేలా అవివాస్తవికంగావుండి ప్రజలు మిమ్ములను అర్థం చేసుకొనేటట్లుగా వుండాలి అట్లా మాత్రం మెలగకపోతే అసలు దాని వల్ల మీరు మతసామరస్యాన్ని తేకపోగా యింకా ఎంతో అవసరమైనటువంటి అలజడిని రేకెత్తించిన వారవుతారని నేను ప్రధానంగా మనవి చేస్తున్నాను. ఇప్పుడు బ్రాసు మన చేతిలో వున్నదనిచెప్పి, దండెం అయితే వోరుస్తుంది కాని, అసలు బాటు తీసి తూస్తే మాత్రం ఓర్వదు. అందుకొరకు Link, Patriot, ఆంధ్ర జ్యోతిలాంటి పేపర్లనే అసలు మీరు communal papers గా ప్రకటించారంటే, ఏమైనా advertisement లు మానుకోవడం అంటే ఆ advertisements లు మానుకోవడం కాదు యిక్కడి ప్రశ్న. మీరే మత సంబంధ పేపర్లని, మతల్లోలాలకు రెచ్చకొట్టే పేపర్లని ఆ విధమైన sentiments ను రెచ్చగొట్టేలాగ అని చాంట్లో ప్రధానంగా ప్రకటించారు. కనుక దానినే అసలు ఈ వేళ మేము question చేస్తున్నది అసలు advertisement లు ఎన్ని పేపర్లకు యిచ్చారు, ఎన్ని పేపర్లకు యివ్వలేదనికాదు. దేశంలో communal papers అని అటువంటి దృష్టిని ప్రదర్శించి మిమ్ములను విమర్శించకుండా వారి నోరు నొక్కేయడానికే ఈ పని చేస్తున్నారని మాత్రమే చెప్పడానికి అసలు మేము చాల విచారపడవలసి వస్తున్నది. అందువల్ల దీనిని ఈ విరంకుశత్వ విధానాన్ని ఉపసంహరించుకోవాలంటే ఈ G. O. ను ఉపసంహరించుకొని వాస్తవంగా మత కలహాలను, కల్లోలాలకు రేకెత్తించిన పత్రికలు వీటిని తిరిగి పరిశీలించి అట్లాంటి వాటిపైన తీసుకుంటే బాగుంటుంది కాని ఈ విషయంలో మీరు వేరుగా పోరపాటు చేస్తున్నారనేది మాత్రమే నేను మనవి చేయవలసి వుంటుంది.

శ్రీ సి. జంగారెడ్డి :— అధ్యక్షా, ఒక memo ను issue చేశారు. ఈ రోజు పత్రికలకు advertisement లు యివ్వవద్దని చాలా confidential, strictly confidential, అని అన్నారు. కాని అది ఎ5 రోజులు ముందుగానే బయటపడింది. మన confidential ఎంత వుందో యిక్కడనే బయటపడుతోంది. Advertisement యిచ్చే యోగ్యత కనుక మీకు లేకపోతే మీరు advertisements యివ్వడంలేదని అలాగ బహిరంగంగా G. O. ను ఎందుకు issue చేయకూడదు? Strictly confidencial అని చెప్తున్నారు. కాని అది తొందరగానే బైటికి వచ్చింది. అంటే ఈ confidential గా పనిచేసేటటువంటి clerks కాని, ఉద్యోగస్థులుకాని దీనికి వ్యతిరేకులని మాత్రమే మీరు గ్రహించాలి; మీరు రాయమన్నారు కాబట్టి వాళ్లు G. O. రాసి issue చేసినారని దీనివల్ల మాకు బోధపడుతున్నది. అయితే communal అని అన్నారు. Communal కి నిర్వచనం ఏమిచెప్పాలో అది నాకేమీ అర్థంకాలేదు. నేడు దేశంలో communal అని జాతీయ సమైక్యత అని, integration అని ఏమేమో పదాలు పెట్టి, meeting లు పెట్టి మన కాంగ్రెసువాళ్లు బాగా చేస్తున్నారు. అక్కడవాళ్ళలో ఎంత communal వుందో వాళ్లు ముందు గ్రహించాలి. Communal అనేదానికి ముఖ్యంగా పెట్టినకోట ఏదైనా వున్నది అంటే అది అసలు కాంగ్రెసే. కాంగ్రెస్‌కు కాంగ్రెస్ పత్రికలకుకాని అసలు కాంగ్రెస్ వాళ్ళకు communal తత్త్వం వుంది. రెడ్డి వున్నచోట రెడ్డిని నిలబెట్టి రెడ్డి అంటారు. కమ్మ వున్నచోట కమ్మని నిలబెట్టి కమ్మ అని అంటారు. ఈ విధంగా కమ్యూనల్‌గా తీసుకువచ్చేది వాళ్ళతో. కాని కమ్యూనలుగా తీసుకు వస్తున్నారని ఈ మధ్య disturbances జరిగిన సమయంలో ఆంధ్రజ్యోతిలో పెద్ద headings వేసినారని వాళ్లను, ఈవిధంగా యింకా కొన్ని పత్రికలను దృష్టియందుంచుకొని ఈ రీతిగా చేసినారు. దేశంలో వున్నటువంటి పరిస్థితిని ఈ పరిస్థితిలో విదేశ శక్తులు ఏవిధంగా పనిచేస్తున్నాయి అని జాగృతి, జనసందేశ్, ఆంధ్రజ్యోతి, ప్రజామత, ప్రజామిత్రలాంటి కొన్ని పత్రికలు నిష్కర్షగా ఈ నాడు నిజంగా దేశంలో ఎన్ని పంచమాంగదళాలు పని చేస్తున్నాయనేటటువంటి విషయాలనన్నిటిని ప్రచురించిన పరిస్థితిలో వాటిని communal పత్రికలుగా treat చేసి మీరు అట్లా చేస్తున్నారని నేను యింకొకసారి మనవిచేస్తున్నాను. చార్మినార్ దగ్గర యునాని హాస్పిటల్ ఒక చోటా పాకిస్థాన్ అని చెప్పినా మీరు పట్టుకొనే స్థితి, శక్తి మీదగ్గర లేదు. మీ C.I D. భ్రాంచి నిద్రపోతున్నది. మీ Police వాళ్ళు నిద్రపోతున్నారు. మీరంతకంటే నిద్రపోతున్నారు. మీ వెనుక ఎంత communal తత్వం వుందో బైటపడుతున్నది. అలాంటి పరిస్థితిలో వున్నటువంటి వాటిని పత్రికలవాళ్ళు అసలు పరిస్థితులను కనుక్కొని పేపర్లలో ప్రచురించి ఈ విధంగా అమలు జరుగుతున్నదని తెలియచేసినారు. హైదరాబాదులో జరిగినటువంటి సంఘటనలను half an hour కాకముందే Pakistan Radio ప్రకటిస్తున్నది. ఇక్కడ transmitters వున్నవి. ఇక్కడ విదేశీ శక్తులు పనిచేస్తున్నవి. ఇక్కడ విదేశీ ఏజెంట్లు పనిచేస్తున్నారనిచెప్పి పత్రికలు ప్రకటిస్తే వాటిని communal అంటే ఎట్లా చెప్పండి? అసలు జాతీయ భావంగల పత్రికలు

దేశంలో వున్నటువంటి అన్ని వ్యవహారములను, పాకిస్థాన్ ఏజెంట్లు కానివ్వండి, ఇంకా యితర విదేశీ శక్తులు కాని ఏవిధంగా పనిచేస్తున్నాయని, మొదలైనటు వంటి వాటిని నిర్మొహమాటంగా ప్రచురించుచున్నందుకు జాతీయభావన వుండాలి, ఈ దేశంలో పుట్టినవారు ఈ దేశాన్ని ప్రేమించాలి, అనే భావన తీసుకువచ్చే పత్రికలను కనుక మీరు నిషేధించడం, లేకపోతే వాటికి advertisements యివ్వడం మానుకొనడం మొదలుగా మీరు ఈ విధంగా చేసినందుకు చాలా నిరశిస్తున్నాను. అసలు అంతకుముందే ఎడ్వర్టయిజుమెంట్లు వాటికి యివ్వలేదన్న దాంట్లో అసలు ఏమీ అనుమానంలేదు. జాగృతి కానివ్వండి, యిందులో నున్న ఏ పత్రికలకుకాని ఏ ఒక్క advertisement కూడా యివ్వలేదు. బహుశః మీ కాంగ్రెస్‌లో dissident paper కాబట్టి యివ్వకపోతే పోవచ్చు. కాని మిగతా పేపర్లుకు మీ ఎడ్వర్టయిజుమెంటు మీ జనసంబంధశాఖ యిచ్చినట్లేమీలేదు. అయినా మీకు black mail లో వేస్తూ communal అనే భావన ఈ పత్రికలకు యివ్వడంపట్ల కాగా నిరశిస్తూ దీనిని వెంటనే ఉపసంహరించుకొని, మళ్ళీ ఒకసారి పునఃపరిశీలించి అసలు communal అనేదానికి నిర్వచనం చెప్తూ మీరు దానికి ఒక భావాన్ని తీసుకువచ్చి, rules పెట్టి చేయాలని మనవిచేస్తూ ముగిస్తున్నాను.

(శ్రీ బి. పాపిరెడ్డి (అలూరు) :—అధ్యక్షా, మన జనసంబంధశాఖ ప్రజాస్వామిక సమాజశాఖగా తయారైందని చెప్పడానికి చాలా చింతపడుతున్నాను. ఇది మామూలుగా మన రామాయణంలో లక్ష్మణుడు శూర్పణఖ ముక్కుకోసిన నాటినుండి రక్తికట్టించి అసలు రామాయణం. దాని తరువాత లంకాదహనం వరకూ పోయింది. ఇప్పుడు మన లక్ష్మణుడు ప్రజాస్వామ్యం ముడ్డి గిల్లినాడు యిది ఎంతదూరం పోతుందో అన్నది ఆలోచించుకొని ప్రభుత్వం ఈ order ను withdraw చేసుకోవడం మంచిదని నా వుద్దేశం.

श्री बदरी विशाल पित्ती :—अध्यक्ष महोदय। यह जो डी. ओ. निकला है उसकी चपेट में १९ अखबार आय हैं। सबसे पहले मैं यह कहना चाहता हूं कि पेटरियाट और लिंक भी उसकी चपेट में आ गया। इस का कारण यह है कि तिम्मारेड्डी साहब के मामले को उस अखबार न जोर से उठाया था। इस डी. ओ. का आप विशलेषण करें तो आप को मालूम होगा कि इस में कारण यह बतलाय गय हैं कि वेरी अनहेलदी ट्रेंड्स। मैं यह जानना चाहूंगा कि अनहेलदी ट्रेंड्स का विशलेषण सरकार के पास क्या है। उस विशलेषण के बाद किसी विचार पर पहुंच सकते हैं। दूसरी चीज यह कि कम्युनल और पबलिक पीस यह शब्द इतना बमतलब होगया है कि इसका कोओी भी अर्थ निकाला जासकता है अपना मनचाहा अर्थ निकाल सकते हैं। इस के साथ साथ अध्यक्ष महोदय मैं यह भी कह देना चाहता हूं कि यह प्रजातंत्र को खत्म करन की सुरूआत है। इस की एक मिसाल हम को इस से मिल जाती हैं। मैं यह भी कहूंगा कि प्रजातंत्र का बलात्कार हो रहा है। और यह काम बहुत गंदा है। बहुत ही आच्छा है और सरकार को यह काम नहीं करना चाहिए। सरकार कह कह सकती है कि हम न अखबारात के निकालन पर पाबन्दी नहीं लगाई है सिर्फ विज्ञापन नहीं दे रहे हैं। आज

कल सार्वजनिक क्षत्र का इतना विस्तार हो गया है कि अखबार विज्ञापनों के बगैर जिन्दा नही रह सकते उनके विज्ञापन बन्द करना उनकी हत्या करना है। मै जन संबन्ध शाखा मंत्री को जानता हूं। एक जमान में हम लोग साथ काम किय है। मै समझता हूं कि इस को उनकी मान्यता नही है। हो सकता है कि यह मेरी खुश फहमी हो और अगर इस को उन की मान्यता प्राप्त है तो बहुत अफसोस की बात है। अगर इस को उनकी मान्यता प्राप्त है तो प्रजातंत्र की रक्षा के लिए और अच्छ आदर्षों की स्थापना के लिए उनको इस्तेफा दे देना चाहिए।

अन्त मे मै एक वाक्य यह कहकर खत्म करना चाहता हूं कि सरकार यही और इसी वक्त इस बात की घोषणा करें कि इस डी. ओ. को वापस लिया जाता है। इस से जनतंत्र जनतंत्र और स्वस्थ परंपराओं की स्थापना होगी।

శ్రీమతి కె. ఈశ్వరీబాయి :—అధ్యక్షా, అసలు ఈ సమస్య యిక్కడ రావడానికి కారణం ఏమిటి అనే సవాలు వస్తున్నది. ఇది, ముఖ్యంగా, రావడానికి కారణం మంత్రి తిమ్మారెడ్డిగారు. అసలు ఆయనే ఆమాట అన్నట్లయితే కొంతమంది press వారిపైన చర్చ తీసుకునేదేలేదు. ఇంతకుముందు ఎందుకు లేదు? ఇప్పుడు రావడానికి కారణం అది. అసలు, నిజంగా యిక్కడ democracy లేదన్నమాట. ఎవరిని చంపినా, ఏమిచేసినా ప్రజలకుగాని, ప్రభుత్వానికిగాని పత్రికలద్వారానే తెలుస్తుంది. ఎక్కడ ఏమి జరుగుతున్నది, ఏ అన్యాయం జరుగుతున్నది తెలుస్తుందికాని గవర్నమెంటువారు పత్రికవారికి యివ్వనట్లయితే పత్రికలవాళ్ళకు కూడా ఏమీ తెలియదు. పోలీసులు యిస్తున్నారు ఈ report. పత్రికలవాళ్ళు publish చేస్తున్నారు. గవర్నమెంటు యిస్తున్నారు ఈ report, వారు publish చేస్తున్నారు. కాబట్టి ఏదో అన్యాయం జరిగిందని, అది నిజంగా ప్రజాదృష్టికి తీసుకునివచ్చి, వారిపైన ఈ అన్యాయాలు సాగించాలంటే ఇక్కడ democary ఏమివుంది. Dictatorship వున్నదన్న మాట. ఈరోజు ఇక్కడ ఒకటి తీశారు, అసదుల్లా చయ్యదని confidential దాంట్లో ఏమి యిచ్చారంటే యింతకన్నా నీచమైనది యింకేమి వుంటుంది? వారికి advertisements అన్నీ stop చేయాలి, అది ఏదో కొత్తగా confidential అన్నారు. ప్రతి department నుంచి పంపించే advertisem nts ని యివ్వకూడదని. కాబట్టి ముఖ్యంగా నేను అడిగిందేమంటే, patriot గాని link గాని, జ్యోతిగాని—ఇప్పుడు జ్యోతి కాంగ్రెసు M. P. President గా వున్నారు. ఈ విధంగా కాంగ్రెసువారు వున్నారు. అది ఎట్లా communal అవుతుంది? Communal అంటే ఇప్పుడు హిందూ ముస్లిమ ల జగడం అవుతున్నదా? హిందూ, ముస్లిముల తగాదాలు అవుతున్నాయా యిక్కడ? లేక పార్సీలకు, క్రిష్టియన్‌లకు తగాదాలు అవుతున్నాయా? What is the meaning of Communal? ఇది అంతా ప్రభుత్వమే తీసుకువస్తున్నది. ఎందుకు హరిజనులను తీసుకువస్తారు? communal కమక లేదుంటే ఎన్నోసార్లు చెబుతున్నాను, మీరు reservation తీసివేయండి. అప్పుడు communal అనేమాట వుండదు, జాతిబేధాలు అనేమాట వుండదు, మతబేధాలు అనేమాట వుండదు.

ఎప్పుడైతే మీరు తీసుకువచ్చి, ఈ విధంగా ఈ paper ను, ఈనాడుకాదు, ఏనాటినుంచో ఈ paper ప్రతిదినం ప్రతి ఒక్కరు పెద్దమనుషులు కావాలి, leaders కావాలి, Chief Minister కు కూడా publicity కావాలి, ఆ papers ద్వారానే పైకివచ్చే మనుష్యులు. ఈనాడు ఈ papers communal papers కాబట్టి వాటికి advertisements యివ్వకూడదు అంటే అది dictatorship అవుతుంది. ఒప్పుడు రావణాసురుడు పెద్దలంచరిని అణచివేయడం మొదలుపెడితే, రావణాసురుణ్ణి చంపడానికి ఎవరో తయారు అయ్యారు. ఈరకమైన dictatorship ఎన్నిరోజులు నడుస్తుంది! దీనికి నిజంగా తిమ్మారెడ్డిగారు కారణం. తిమ్మారెడ్డిగారిని వదిలిపెట్టి ఎవరిపైననో అన్యాయంగా మీరు జోక్యం కలుగజేసుకుని, అన్యాయంగా ఈ trouble లోకి తీసుకురావాలని—ముఖ్యంగా Chief Minister గారు Delhi నుంచి వచ్చిన తరువాత తాను స్వయంగా అడక్కుండా ఎవరినో పెట్టి—పోనీ తిమ్మారెడ్డిగారు ఏదో పొరపాటు అయిపోయిందని అంటే, ఇది subside అయిపోయేది. ఇప్పుడు దీనికి communal కు colour యిచ్చినట్లుగా కనిపిస్తున్నది. ఇంతవున్నా యింకేమీకాదు. అందువల్ల ప్రభుత్వంవారు జారీచేసిన G. O. ను withdraw చేసుకొనగోరుతాను.

شری سلطان صلاح الدین اویسی - (چار مینار) - مسٹر اسپیکر سر - جیسا کہ ہمیشہ سے کانگرس کی عادت رہی ہے کہ ہر کسی واقعہ کے بعد اس واقعہ سے فائدہ اٹھانے کی کوشش کرے اور اپنے مخالفین کو کچلنے کا انتظام کرے - شہر میں حالیہ جو گڑبڑ ہوئی اس واقعہ سے فائدہ اٹھانے کی کوشش کیگئی - ان اخبارات نے جو دیانتداری سے اپنے صحافتی اصولوں کو پیش نظر رکھکر بیباکی سے ہر چیز کو دیانتداری سے عوام کے سامنے پیش کیا اسکے جرم میں لنک - پیاٹریٹ اور اردو کا اخبار رہنمائے دکن اور دیگر اخبارات کو جن سے کچھ پرانی دشمنی تھی انکو بھی اس حیلے سے اشتہارات بند کرنے کیلئے خفیہ سرکیولر جاری کیا گیا - بڑے افسوس کی بات ہے کہ ہمارے منسٹر صاحب جو تلنگانے کے ہیں اور اچھی طرح سے ہر چیز سے واقف ہیں مجھے بڑا تعجب ہوا کہ اسمیں لنک پیاٹریٹ اور اردو کا اخبار رہنمائے دکن اس لسٹ میں آئے لیکن مجھے تعجب ہوا کہ نہ آرگنائیزر آیا نہ مدر انڈیا، دیگر اور نہیں آئے، آیا تو لنک اور پیاٹریٹ اور اخبار رہنمائے دکن آیا - جس رہنمائے دکن کے تعلق سے آپ نے کئی مرتبہ مقدمہ چلانے کی کوشش کی لیکن لا ڈپارٹمنٹ نے اسکے خلاف رائے دی - اڈیٹر کو نظر بند کرانیکی کوشش کیگئی لیکن کوشش کے بعد بھی نہیں کرسکے - خود آپکے کانگریس ایم-ایل-اے نے بیان دیا مسٹر کمال الدین احمد اور پاگل ریڈی صاحب نے ان اخبارات کے تعلق سے بیان دیا کہ خواہ مخواہ اسکا

پیچھا اٹھایا جارھا ھے۔ اگراخبار یہ کرتا کہ منسٹر کو نزلہ ھوجائے چھینک آئے تو اخبار میں یہ خبر دے کہ یہ فلاں ھوا تو شاید وہ اس زمرہ میں نہیں آتا۔ جو کچھ بھی اسکی رپورٹنگ کی گئی حالیہ فسادات کی جو رپورٹنگ کیگئی وہ کسی مسلم نے نہیں کی بلکہ ایک شریف دیانتدار ھندو شری چندر سریواستو کی ھے پھر اسکے اوپر بھی فرقہ پرستی کا الزام دینا جبکہ چین اور پاکستان دو وقت جنگ ھوئی تو اسوقت ان اخبارات کیلئے ایسے خطرناک حالات نہ تھے کہ لسٹ نکالی گئی۔ کیا اس جنگ سے بھی خطرناک حالات آج پیدا ھوچکے ھیں کہ ھمیں ایسا خفیہ سرکیولرنکالنا پڑا کہ ان اخبارات کو اشتہارات نہ دئے جائیں۔ صرف اس کا مقصد یہ ھے کہ اسطرح اپنی شہرت اور جبراً عوام پر خود کو مسلط کرنے کی پالیسی جبراً عوام پر خود کو مسلط کرنے کی پالیسی اور میں سمجھتا ھوں کہ جبکہ چیف منسٹرصاحب اس بات سے واقف ھوچکے ھیں تو ان تمام چیزوں کو دیکھیں کہ آخر منسٹرصاحب نے جو کارنامہ انجام دیا ھے۔ چونکہ یہ پوری کیابنیٹ کی ذمہ داری ھے میں سمجھتا ھوں کہ زیادہ بہتر یہ ھوگا کہ جب ایسے واقعات آئے ھیں تو منسٹر صاحب خود ھی استعفاء دےدین اور غور کرین کہ جب ایسے حالات پیش ھوچکے ھیں اور تمام اخبارات کے اوپر جمہوری طور کے اوپر آپ نے جسکا گلا کاٹنے کی کوشش کی۔ واقعی میری تلخ نوائی کا مجھے افسوس ھے کہ منسٹر صاحب سن نہ سکے میری آتش نوائی کو اور باھر چلے گئے اسکے باوجود چونکہ چیف منسٹر صاحب موجود ھیں میں ان سے کہونگا کہ وہ اس بات پر غور کرین اور اخبارات کے خلاف جو پالیسی انہوں نے اختیار کی ھے اسکو ختم کرین اور اس جی او۔ کو واپس لے لیں۔

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య:— అధ్యక్షా! మన స్వాతంత్రియం ప్రజాస్వామికం కావాలన్నప్పుడు అందులో ప్రదానభాగం పత్రికా స్వాతంత్ర్యం. పత్రికా స్వాతంత్ర్యం కోసం మనం జాతీయోద్యమంలో మహోత్తరమైన పోరాటాలు సాగించాం. ఈరోజు ఈ circular లో రెండు ప్రధాన అనుమానాలు కలుగుతున్నాయి. ఒకటి ఈ ప్రభుత్వం పార్లమెంటరీ డెమొక్రసీలో నడుస్తున్నదా? లేక American Presidential Democracy లో నడుస్తున్నదా అని. పార్లమెంటరీ డెమొక్రసీలో అన్ని పార్టీలను సమానంగా చూడాలి అన్నది general అభిప్రాయం. కాని అమెరికాలో వున్న Presidential Democracy లో ఎవరు అధికారంలో వుంటారో వారే ప్రభుత్వంలోని అన్ని అధికారాలు

తీసుకుంటారు. ప్రెసిడెంటు అధికారంలోకి రాగానే అంతకు ముందువున్న వాళ్లను తొలగించి తన యిష్టం వచ్చిన వాళ్లను వేసుకుంటారు. ఇప్పుడు మన Democracy ఆ భాగం తీసుకున్నారా, ఈ భాగం తీసుకున్నారా అని అడుగుతున్నాను. చాలా ఇష్టంవచ్చిన పత్రికలవారికి చాలా advertisements యిచ్చుకోమనండి మాకు బాధలేదు. కాని మనం integration కావాలని కోరుకుంటున్నాం. Integration అంటే communal harmony అని ముఖ్యమంత్రిగారు యిందాకా చెప్పారు. అటువంటి communal harmony ని break చేస్తున్నాయని లింకూ, పేట్రియాట్, ఆంధ్రజ్యోతి పేటిని నిషేధించడం చాలా విచారకరం. వాటికి Advertisements యివ్వకపోయినా నాకు బాధలేదు. వారి అభిమాన పత్రికలకు వారు యిచ్చుకోవచ్చు. కాని వాటిని categorise చేసి the Janasambhandha Sakha reported that several news papers had adopted very unhealthy trend which has likely to endanger communal harmony and public peace అని అంటే అసలు వారు ఆ పత్రికలు చదివారనుకోవాలా? లేక చదివి అర్థం చేసుకోలేకపోయారనుకోవాలా? లేక ఈ పత్రికలలో జాతీయ నాయకులు ఎవరూ లేరని అనుకున్నారనుకోవాలా? Patriot మీద, Link మీద నేరం వేస్తే అవి కాస్త left nationalist గా వుంటున్నాయని నేరం వేస్తే వేయాలిగాని communal గా నేరం మోపే అవకాశం ఏ మాత్రంలేదు. ఆంధ్రజ్యోతి ఒకప్పుడు ఈ ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించింది. దాని ఎడిటరు నార్ల వెంకటేశ్వరరావుగారిని తెలియనివారు ఆంధ్ర దేశంలోనే లేరు. వారి వ్రాతలకోసం, జాతీయోత్తేజం కోసం ఎదురుచూసే వారు ఎంతో మంది వున్నారు. ఆయన కాంగ్రెసు ideals ను communal aspect లో నడిపే వారుకూడా కాదు అటువంటి ఈ మూడు పేపర్లనూ communal గా చిత్రించారంటే ఎవరి వళ్లు అయినా జలదరిస్తుంది, ఎవరి మనస్సైనా కలతచెందుతుంది. జాతీయ భావం అనే పదవికే ఆది అవమానం. కనుక దీన్ని withdraw చేసుకోండి. ఒక మంత్రిగారేమో పత్రికలవారిని తన్ను మన్నారు, తిమ్మారెడ్డిగారు ఒక మంత్రిగారేమో ఆ పత్రికలన్నీ communal అన్నారు. ఇది ఎవరో ఒక మంత్రిగారి భావమా? ఇందాక ముఖ్యమంత్రిగారు దీనికి మొత్తం Cabinet responsibility అన్నారు. అది ఏరకమైన responsibility యో ముఖ్యమంత్రిగారు వివరించాలి. భారతదేశంలో ఆంధ్రుల గౌరవం దక్కాలంటే, మనముకూడా భారతదేశంలో తల ఎత్తుకు తిరగాలంటే వెంటనే దీన్ని withdraw చేసుకోవాలని కోరుతున్నాను.

(శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్షా! ప్రజాస్వామికంలో అధికారాన్ని దుర్వినియోగం చేసినట్లయితే దానికి మించిన దోషం మరొకటిలేదు. ఇది ప్రధానంగా గమనించాలని అధికారంలో వున్న మంత్రులను హెచ్చరిస్తున్నాము. అధికారం ఏ వ్యక్తి అయినా దుర్వినియోగం చేస్తే ఆ వ్యక్తి పైన చర్య తీసుకోవాలి గాని మూక ఉమ్మడిగా, Cabinet లో మేము ఈ నిర్ణయాన్ని తీసుకున్నాం. దీనిని ప్రశ్నించే వీలు లేదు అని, ఆ విధంగా ప్రజలను మాయ

చేద్దాం అనుకోవడం న్యాయం కాదు. ప్రజాస్వామికంలోని మూల సూత్రాలు అయిన వాక్ స్వాతంత్ర్యం, భావప్రకటనా స్వాతంత్ర్యంలను అరికట్టాలని ప్రయత్నం చేస్తే దానికోరకు పోరాడక తప్పదు. మీకు బలముంటే వుండవచ్చు కాక. కాని భావప్రకటనా స్వాతంత్ర్యాన్ని నాశనం చేస్తే పోరాడక తప్పదు. అసలు యిదంతా తిమ్మారెడ్డి గారితో ప్రారంభం అయింది కొన్ని పత్రికలు తిమ్మారెడ్డిగారు అన్న విషయం ప్రకటించారని, ఆ విషయాన్ని పార్లమెంటులో ప్రజాప్రతినిధులకు చర్చించడం మీకు తలనొప్పి అయిపోయింది. అందుచేత వెనుక పోటుగా దెబ్బతీయాలని చూస్తున్నారు. అధికారంలో వున్న వాళ్లు తమ అధికారాన్ని చలాయించడానికి సరాసరి పోరాటం చేస్తే నేను సంతోషిస్తాను. దాని వెనుక పోటుగా దెబ్బతీయాలంటే ఎవరూ సహించరు. ఇది Cabinet decision అయితే Chief Secretary ద్వారా issue చేయాలి పేపర్లను దాసోహం చేసుకోవడానికి మీరు ఈ విధంగా చేస్తున్నారు. అసలు కొన్ని పత్రికలు ప్రభుత్వానికి దాసోహంగా వుండబట్టే ఈ నాడు ఈ పరిస్థితి వచ్చింది. ఏవైనా కొన్ని పత్రికలు స్వేచ్ఛా ప్రకటనను పూనుకుంటే మీ ఆగ్రహానికి గురైపోతున్నాయి. What are those very unoealthy trendh? The Government have got to specify them. "In order to discourage to the extent possible" they said What is 'the extent possible'? They said 'we are favouring these people with public funds, wi h advertisements" Now, they say "these people are hostile and we do not like that and we shall withhold advertisements to thems" They have gone beyond that at exposed in the order. ఇది మీకు చాతకాక చేస్తున్నారా? గాజులు తొడిగించుకున్నారా అధికారంలో వున్నవారు? మాపైన కోర్టు వుందికదా! ఏమైనా తప్పు వుంటే కోర్టుకు పోవచ్చు గదా! ఏవిధంగా యిది communal అని చెప్పగలుగుతున్నారు? "likely to endanger communal harmony". Does the Government understand the implications of English language? నేనుకూడా పత్రికా రచయితనే గనుక భావప్రకటనయొక్క ప్రాధాన్యత నాకు బాగా తెలుసు. పత్రికలవారు స్వేచ్ఛగా తమ భావాలను ప్రజలముందు వుంచాలని చూస్తారు. అటువంటివారిని ప్రోత్సహించాలి. అంతేగాని ఈ పద్ధతిలో వెనుకనుండి వెన్నుపోటు పొడవడము అనేది మొత్తం ఆంధ్రరాష్ట్రానికే వెన్నుపోటు పొడవడము అవుతుంది. పత్రికలు ఏరి అనుగ్రహంమీద జీవించడంలేదు. వీరి అనుగ్రహం మాకుగాని, పత్రికలకుగాని లేదు. మీరు మాతో కుస్తీ పట్టండి అంతేగాని పత్రికలవారి మీద పడితే ఏమి ప్రయోజనం? వారు ఏమి పాపం చేశారు? వారు వున్న విషయాలను ప్రజలముందు వుంచుతారు. మీ విషయాలుకూడా వారు తెలియజేస్తారు. ముఖ్యమంత్రిగారికికూడా పత్రికలవారిమీద యీ చర్య తీసుకోవడము ఇష్టం లేదని నేను భావిస్తున్నాను. అందుకనే వారు మధ్యలో లేచి వెళ్లిపోయారు. వారైనా ఈ విషయమై మళ్ళీ బాగా ఆలోచించి దీన్ని withdraw చేయవలసిందిగా కోరుతున్నాను,

శ్రీ టి. నాగిరెడ్డి :--అధ్యక్షా, power corrupts అన్నారు. Absolute power corrupt absolutely అన్నారు. మన ఆంధ్రదేశానికి ఈనాడు ఆ దుర్గతి పట్టిందన్నమాట. లేకపోయినట్లయితే గత 4, 6 నెలలుగా ఆంధ్రదేశము భారత దేశములో కొంత చరిత్రప్రసిద్ధికి ఎక్కుతూవున్నది. ఆంధ్రదేశంలో ఉన్నటువంటి ప్రభుత్వము భూస్వాముల ప్రభుత్వమని నేను పలుసార్లు చెప్పాను. భూస్వాముల ప్రభుత్వానికి ప్రజాస్వామిక సాంప్రదాయం అంటూ ఉండదు. అసలు భూస్వాములు కాబట్టి వారికి అసి అర్థంకాదు. మరి భూస్వాముల ప్రభుత్వానికి ఎట్లా అర్థము అవుతుంది అందుచేతనే దేశములో రాజకీయ ఆర్థిక సంక్షోభము పెరిగేకొద్దీ దేశములో సాంఘిక బలానికితోడు, ఆర్థిక బలానికితోడు రాజకీయబలము అనేటటువంటిది భూస్వాములచేతికి చేజిక్కిన తరువాత ఈనాడు భూస్వాములయొక్క మొత్తం ఉధృతము గ్రామాలలో పెరుగుతున్నదనేదానికి ఈ మధ్యకాలములో ఈ వచ్చినటువంటి సంఘటనలు ఒక దృష్టాంతం. ఇది ఈనాటి ఈ G. O. కు కారణము. మనము దానికి కొంత back ground చూడాలి కదా! ఈ G. O. ఏదో బాపూజీగారి రిలలో పుట్టి పెరిగి తటాలున మాముందు పడిందని నేను అనుకోను. దానికి ఒక social back gr und ఉన్నది. దానికి ఒక పునాది ఉన్నది. actual గా ఈ పత్రిక మీద ఎందుకు కోపము వచ్చింది ముఖ్యమంత్రిగారికిగాని, Cabinet కు గాని. ఎందుకంటే, ఆయన అన్నారు ఇది Cabinet decision అని అన్నారు. వాస్తవముగా చూచినట్లయితే ఆంధ్రదేశముయొక్క కీర్తిప్రతిష్ఠలు కంచికచర్లతో ప్రారంభమై. ఆ కంచికచర్లను బ్రహ్మాండంగా ఒక శీర్షికక్రింద special correspondent చేత research చేయించి వ్రాయించినటువంటి "statesman" పత్రికకు దక్కాలి. కాని వీరు వీనినన్నింటిని చూడరు. పోనీ, మొండితనంగా ఇదిగో ఈ పత్రిక నీవు మామీద దాడి చేస్తున్నావుకాబట్టి నీమీద చర్య తీసుకొంటున్నాము అని చెప్పడానికి ఆగుండెకాయ ఉందా! లేదు. అంతకుగాను ఏమి చేశారు, నాకు ఆశ్చర్యం వేసిందన్నమాట. Because, Sir, a black deed must be done only in silence, in darkness. అందుచేతనే this most important, this most strictly confidential circular, this should be sent only by a special messenger. ఎందుకు? ఏ పత్రికలకయితే communal harmony అనే పేరుతో చర్య తీసుకోడానికి వీలులేదో దానిమీద ఆ పేరుతో చర్య తీసుకోడానికి ప్రారంభం అయినటువంటి ప్రభుత్వము ఈ చర్యము రహస్యంగా తప్పనిసరిగా light లోకి రావడానికి వీలులేకుండా తీసుకోవచ్చు. ఏవిధంగా అయితే కంచికచర్ల incident మొత్తము భారతదేశాన్ని ఆకర్షించిందో, ఏవిధంగా అయితే ఆతరువాత తిమ్మారెడ్డిగారి so called statement ప్రపంచ దృష్టిని ఆకర్షించిందో, అదేవిధంగానే ఈనాడు ఈ చర్యకూడా భారతదేశములో ఉన్నటువంటి ప్రముఖుల దృష్టిని ఆకర్షించింది. Every party in the country including Congress men, Ministers and their colleagues have condemned it as an action of a mad man. అందుకనే నేను అంటున్నాను. అసలు Communal అంటున్నావు హరిజనునిమీద దెబ్బలు తగిలితే, హరిజనుడని ఎందుకు అంటావు అని? ఇదేవిధంగానే అమెరికాలో నీగ్రోలకు తెల్లవారికి తగాదా వస్తే

race war అని ఎందుకు అంటారు, stop it అన్నారు. Can it be stopped by words ? Can it be stopped by law ? Can it be stopped by the Government? certainly not. ఎప్పుడు stop చేయగల్గుతుంది దానినంతు, ఎప్పుడైతే మనం దానివెనుక ఉన్నటువంటి economic and social background ను సరిచేయగలిగితే అప్పుడు దానిని stop చేయగలుగుతాము తప్ప ఇదేదో most strictly confidential, most important confidential circular అని పేరుపెట్టి దీసిని అదిమి పారేస్తాము, అధఃపాతాళానికి త్రొక్కి పారేస్తాము అని అంటే, ఇది జరిగేది కాదు. అట్లాగే ఇంకొక విషయంకూడా చెప్పాలి. One thing I must tell them. Every one of your acts in the past three months has been provocative. Of all the acts, this is the most provocative that can happen in the country. It is the most dangerous thing in a democracy. కాబట్టి ఈ provocative actions అనేటటువంటివి మొదట చిన్నవిగా మొదలుపెట్టి నిదానంగా ఒక దాని మీద ఒకటి పేర్చుకొంటూ పెద్దదై ఈ నాటికి ఇది most undemocratic, uncivilised, unconstitutional illegal actions కు దారితీసింది. ఇది ఇప్పటికైనా ప్రభుత్వము జాగ్రత్తగా కళ్లుతెరచి ఈ provocation ను మీచేతులారా తెచ్చుకొన్నటువంటి ఈ provocation ను stop చేసుకొంటారా? well and good for them for another few days. They might be sitting in power, but certainly they will not be ruling in a proper manner. Sitting in power is not enough. They will be responsible for a number of untoward incidents in the country with the behaviour of such a type emanating from the Cabinet and Cabinet Ministers. అందుకనే నేను మీకు ఆ విషయాన్ని కూడా చెప్పదలచుకొన్నాను. ఎందుకు ఇది జరుగుతూ ఉన్నది. నాకు ఒక అనుమానం ఉన్నది, చెప్పవద్దూ! ఎందుకంటే అనుమానం నేనే పెట్టుకొంటే మంచిది కాదు, చెప్పితే మంచిది. ఎప్పుడూ intellectual గా inefficient గా ఉన్నవాటికి కొంత arrogance ఎక్కువ. ఇదేదో జనసంబంధశాఖ నుంచి emanate అయిందని వ్రాసుకొన్నారు. Janasambanda Sakha has Reported....so and so అని. బాపూజీగారు అధికారంలోకి వచ్చినతరువాత దానికి కొంచెము Intellectual inefficiency పట్టింది. Arrogance ఒకటి develop అయింది. I see it not only on this question, but on a number of questions. It is my opinion that whole country sees it, even the members of the Congress Party including Congress Ministers. I would tell the Minister to have the decency to resign. If he does not he will be doing injustice not only to himself but to the Government and to Andhra Pradesh as a whole. Such kind of arrogance leading to issue of such G.Os. is not good for you.

(శ్రీ) కె బ్రహ్మానందరెడ్డి :— అధ్యక్షా, ఈ విషయానికి ఏదైనా సంబంధించినటువంటి మాటలుగాని, advise గాని ఇస్తే కొంచెము relevant గా ఉండేదేమో, గాని ... .

(శ్రీ) సి. వి. కె రావు :— మేము ఇచ్చాముగదండీ. అది ఉపసంహరించుకోమ్మని. అది ఒకసారి మీకు జ్ఞాపకం చేస్తున్నాను.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— నాగిరెడ్డి గారు ఇప్పుడెచెప్పారు, arrogance అని, ఇంతమంది మాట్లాడితే నేను ఎంతో ఓపికపట్టుకొని విన్నాను. నేను మొదట పెట్టగానె మీకు ఆ ఓపిక లేకపోతే ఎవరిది arrogance అని అడుగుతున్నాను.

(శ్రీ) సి. వి. కె. రావు :— నాదికూడా arrogance అంటారా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :— మిమ్మల్ను అనలేదు. మిమ్ములను అనే యోగ్యత కావద్దూ ! Impatience.

(శ్రీ) సి. వి. కె. రావు :— ఈ పరిపాలనలో మాకు తప్పదు ఆది. లేకపోతే, మేము పనికిరాము.

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—సంస్కారం కావాలి దానికి, ఆది first point ఎంత ఉన్నప్పటికి గౌరవ సభ్యులు నాగిరెడ్డిగారు చివరకు మాట్లాడుతూ, అసలు సంగతి వదిలిపెట్టి, యిదంతా భూస్వామ్య ప్రభుత్వం అన్నారు. ఇది ఎన్నిసార్లు వినియుంటామో ఎనం. He won't be tired out in going on repeating it. ఏమి ఉన్నా యీ దేశంలో ఉన్నది —భూస్వాములు కారు—నూటికి 2, 1 ఉన్నారు. మీరంతా ఏ సామాన్య ప్రజలచే ఎన్నిక అయి వచ్చారో మేము కూడ ఆ సామాన్య ప్రజలతోనే ఎన్నికై వచ్చాము. కాని భూస్వాములు, భూస్వాముల రిప్రెజెంటిటివ్స్ అనడంలో ఏమియూ అర్థంలేదని అనుగాని చాలా తక్కువగా ఉన్నది. ఇంకొక విషయం చెప్పారు: పత్రికలు, పత్రికలకు ఉన్నటువంటి స్వేచ్ఛ, డెమాక్రటిక్ సెటప్‌లో వాటి importance గురించి మాట్లాడారు. డెమాక్రసీకి lip-sympathy pay చేసేది నాగిరెడ్డిగారా లేక మా కాంగ్రెస్ సంస్థా ?—అనేది నేను వేరే చెప్పాలా ? అది లోక విదితం. ప్రపంచవిదితమైన సంగతి.

(శ్రీ) టి. నాగిరెడ్డి :—చూస్తూనే ఉన్నాంగదా ?

(శ్రీ) కె. బ్రహ్మానందరెడ్డి :—కాబట్టి ప్రజాస్వామ్యంలో నమ్మకం ఉన్న మాకు, మా సంస్థకు గాని, పార్టీకిగాని దేనికైనాగాని పత్రికలు సురక్షితంగా ఉండాలని, ప్రభుత్వ కార్యకలాపాలను, పాలసీస్‌ను సంపూర్ణ స్వేచ్ఛగా objective గా క్రిటిసిజమ్ చేయాలని, చేయవలసిన అవసరం ఉన్నదని ప్రజలకు మేలని, ప్రభుత్వానికి అవసరమని మేము గట్టిగా నమ్ముతున్నాము. మళ్లీ వినయపూర్వకంగా యీ ప్రభుత్వ వైఖరిని అందరికీ మనవి చేస్తున్నాను. మొత్తంగా చూస్తే అక్కడక్కడ కొన్ని ప్రభుత్వాలు వచ్చి పడిపోతున్నప్పటికి ఇప్పటికి 20 సంవత్సరాల నుంచి చేసే ప్రభుత్వాలు కేంద్రంలో గాని రాష్ట్రాలలో గాని ఉన్నాయి. యీ దేశంలో పత్రికలకు ఉన్న స్వేచ్ఛా స్వాతంత్ర్యాలు— ఏమి చెబితే అది చెప్పడానికి —ఇంకొక డెమాక్రసీలో ఉన్నవని అనుకోము. కాబట్టి కాంగ్రెసుపార్టీయిక్కడగాని, దేశం మొత్తంలోగాని పత్రికలస్వేచ్ఛా స్వాతంత్ర్యం

వా టి కి ఉన్న interest right to criticise in an objective way to get wrong policies or wrong methods corrected—దానిని మేము ఎక్కడా తగ్గించాలనిగాని, అరికట్టాలనిగాని interfere కావాలనిగాని యీ రోజువరకు మాకు లేదు, యిక ముందు ఉండదని మనవి చేస్తున్నాను కాని అనవసరంగా రత్నసభాపతిగారు చెబుతూ పట్టాభిగారి పేరు, ప్రకాశంగారి పేరు ఎందుకు తెచ్చారో అర్థం కావడంలేదు. Absolutely in my opinion it is irrelevant. పెద్దలు ప్రత్యేక సంపాదకులుగా గాని యింకొక విధంగా గాని పత్రికలు నడిపారు. పత్రికలను edit చేస్తున్న పెద్దలను గాని యింకొకరినిగాని న్యూనతగా చూడటంగాని గౌరవం లేకపోవడం అనే ప్రశ్నగాని arise కాదు. లేనిపోని విషయాలు ఏవో చెప్పి యింకొక విధంగా చిత్రించడానికి ప్రయత్నం చేస్తే చేయవచ్చును గాని సంపాదకులు అయితేనేమి, ఎవరైనా, వారిపైనఉండవలసిన గౌరవం ఉండనే ఉన్నది. మీరు యివాళ లేదన్నా, పోయేదికాదు. దురదృష్టవశాత్తు రాఘవరెడ్డిగారు నూట్లాడుతూ తమలో ఒక గ్రూపుకు ఆంధ్రజ్యోతి ఆధారపడిఉన్నది అన్నారు. మేము అనుకోవడం లేదు. ఆయన అనుకుంటున్నారేమో. ఆ పత్రికలో వ్రాసేదానికి అటువంటి లీడింగ్సు ఉన్నవేమో నేను ఎప్పుడూ పత్రికగురించి ఆలా అనుకోలేదు. దేశంలో ఏ పత్రిక గురించి అయినా—afterall ముఖ్యంగా ఆంధ్ర శాసనసభలో గాని, ఆంధ్రప్రదేశ్‌లోగాని—ఏదో patronage యిచ్చినంతమాత్రాన పత్రికలు బ్రతుకుతున్నవని ఎవరూ అనుకోవడంలేదు సరిదా patronage extend చేయకపోతే చచ్చిపోతాయని ఎవరూ అనుకోవడంలేదు. Nobody is under that misapprehension. అయితే దేశం మొత్తంపైన చూస్తుంటే ఏ ట్రెండ్స్ ఉన్నవో ఆలోచించాలి. దేశంలో సామరస్యం ఉండటానికి అనేక సంఘాలమధ్య శక్తుల మధ్య సామరస్యాన్ని పెంపొందించడానికి అనుగుణ్యంగా పోతున్నా, లేక యింకొక విధంగా కొంతమంది—వ్యక్తులు కావచ్చును, చిన్న చిన్న పత్రికలు కావచ్చును—యింకొక విధంగా నడుస్తున్నాయా, యిది సంఘానికి మంచిదా, లేదా, అనే అభిప్రాయం తప్ప, లేకపోతే ఎవరిపైనా నింద వేయాలనో, లేక condemn చేయాలనో, లేక యింకొక విధంగా చేసినందువల్ల మాకు కీర్తి ప్రతిష్ఠలు వస్తాయనో, లేకపోతే దీనివల్ల ప్రభుత్వ అధికారం బలం అవుతుందనో అనుకోవడం లేదు—Any ordinary man cannot think like that—If anybody thinks like that it is not only not proper, but it is a thing which can never succeed. We are not thinking like that. పూల సుబ్బయ్యగారు చెబుతూ national integration, disintegration సంగతి తెచ్చారు. ఇది national integration కు, disintegration కు సంబంధం లేదు—absolutely కమ్యూనిస్టులకు—కాంగ్రెసుకు ఎంత దూరం ఉన్నదో అంత దూరం ఉన్నది యిందులో. ఆ విధంగా చూడవచ్చు. మీరు ఆ విధంగా అనుకోవచ్చు. ఏదైనా యీ రాష్ట్రంలో—నాగిరెడ్డిగారు చెప్పారు—absolute power corrupts absolutely—Sir, If there is absolute power we have to be more careful. ఆ విధంగా మా పార్టీ గాని మేము గాని చెప్పము—అని

మనవిచేస్తున్నాను. రాష్ట్రంలో జరుగుతున్న విషయాలు వచ్చే factual information misleading గా ఉంటే బాగుగా ఉంటుంది. If facts are correct you may hold an opinion; I may hold a different opinion, but facts should not be so put as to mislead public opinion. That is very wrong. నేను మనవి చేసేది —తేనిపోని విషయాలు చెప్పకూడదు —ఉదాహరణకు చెబుతున్నాను. ఇది తిమ్మారెడిగారి వ్యవహారంతో జోడించాలని ప్రయత్నిస్తున్నారు. అది మీరు అనుకోవడం సమంజసంగా ఉంటుంది—I have done that attitude The point is, the decision was taken on 18-4-68 before Mr. Thimma Reddy ever gave an interview and nobody ever thought. Mr. Thimma Reddy would give an interview. Therefore, to connect one with another is not proper. For instance, Sir, some things are appearing which if they happened in some other State .....

Sri C. V. K. Rao :—If it is 18-4-68 the order was given on 21-6-68.....

Sri K. Brahmananda Reddy :—As soon as the Government thinks of something, it does not follow that the order follows in 5 minutes.

Facts must be reported correctly and whether it is criticism of the Government or apprehensions of the Government, it must be objective so as to correct things. That should not give scope for certain individuals or others to mislead public opinion and then create a situation or tensions within the Society. That is very wrong, whoever it may be.

Although it is entirely the discretion of the Government to give or not to give advertisements to any newspaper or periodical, the discretion was not being used arbitrarily. On the other hand, certain norms were being followed and a very fair attitude has been shown to all deserving papers and periodicals and a more sympathetic attitude has been adopted in the case of small papers. However, in giving advertisements, the considerations are that the main purpose of the advertisement is well served, and the papers otherwise serve public interest at large.

It has been noticed that a section of the newspapers and periodicals departing from the healthy norms and ethical standards that are Generally respected and observed by the press, freely indulges in "Character assassination' by employing scurrilous and defamatory language and indulging in cheap, malafide, distorted versions of news and views deliberately intended or otherwise to disturb public tanquillity, promote communal animosity, encourage partisan friction, foment disregard for the established regime by law and incite violence and thus aggravate the disruption of communal harmony and or public life and the security of the State at large. Some unhappy incidents took place in the country and the State in the recent past pertaining to communal disharmony and/or disregard for the law and order. Under the circumstances, the Government on 18-4-1968 thought it necessary to take effective measure against such trends and

while contemplating necessary measures it was also thought appropriate not to issue advertisements of the Government and quasi-Government institutions and public undertakings, to such of the newspapers or periodicals wherein one or more aforesaid unhealthly trends were found. Consequently this was applied to 19 newspapers and periodicals as the Government found one or more aforesaid tends in these newspapers and periodicals.

Recently i. e., in the month of June, 1968 the Sanchalak, Janasambandha Shaka, communicated the list of such papers to different Secretaries to Government, and the Secretaries in turn communicated to their concerns. However, the wording in the communications is not comprehensive and is very brief which does not indicate all the points the Government took into consideration in this regard. It being a confidential communication to the Secretaries to Government mainly intended to convey the names of newspapers and periodicals to be communicated to their concerns, perhaps it was not thought necessary to mention all the points that were taken into consideration by the Government Some one seems to have managed to get hold of these confidential communications and made them public and perhaps made available to some Honourable Members of this House also. To them and to many others who have gone through these communications, the brief wordings therein might have caused misunderstanding. But however, to say that by the said action the Government branded each of these newspapers or periodicals as a communal one, or as intended to encourage communal disharmony, will not be correct. The Government did not judge all these papers as communal ones. As a matter of fact when the representative of "Patriot" from New Delhi called on the Janasambandha Shramika Mantri recently had made it categorically clear to him that the Government did not brand "Patriot" and "Link" as communal papers. So also when certain persons met him on behalf "Andhra Jyothi" very recently, Itold them that the Government did not brand "Andhra Jyothi" as a communal paper. When the proprietor and the Editor of "Rahnuma-E-Deccan" called on him perhaps in the last week of April or first week of May he told them as to what opinion the Government formed about the 'Rahnum-E-Deccan". The Government's said action is based on individual character and specific grounds in respect of each of these newspapers or periodicals. The administration and the Government have a right to assess in the best interests of the public, the character of a particular newspaper or periodical in regard to its policy, trends and practices although there may be differences of opinion as to the correctness of such an assessment.

The Honourable Members, I hope, will note with satisfaction that Government had simultaneously decided to review the approved list of newspapers and periodicals every 3 months for inclusion or deletion of any paper or periodical in or from the list. The Honourable Members may note that from time to time inclusion or deletion of newspapers or periodicals in or from the approved list based on reasonable grounds has been in vogue from the very beginning and, therefore, the recent action of the Government should

not be construed as it is motivated by any other consideration. The action of the Government is neither politically motivated nor vindictive in character as is alleged or interpreted. It was done with a view to check the growth of unhealthy trends in the press to which I have made a reference at the outset and to promote as far as possible the commonweal of the community, the State and the country at large. It may also be noted in particular that the Government is not at all prejudiced against any of these newspapers and periodicals. On the other hand, the Government have an open mind and is prepared to give a second look. As stated above the Government will suo motu review every 3 months. In respect of these 19 papers, the 3 month period is ending soon and in the usual course the review will take place shortly. But however, if any representation is received by the Government in respect of any specific newspaper or periodical for a review earlier than the 3 month period, the Government may review the position and decide the case on its merits.

Sri C. V. K. Rao : --It is not convincing.

(శ్రీ జి. లచ్చన్న :— అప్పుడు issue చేసిన G. O. లో use చేసిన పదాలకు, ముఖ్యమంత్రిగారు యిచ్చిన statement కొంచెం self contradictory గా ఉన్నదని నామనవి. వారు స్పష్టంగా statement లో చెపుతున్నారు. జ్యోతివారు వచ్చారు. Link వారు వచ్చారు. Patriot వారు వచ్చారు. మిమ్మల్ని మేము communal గా భావించడం లేదు అని స్పష్టపరిచాము అంటున్నారు. G. O definite గా "which are likely to endanger communal peace" అని చెబుతున్నది. In order to discourage such news papers to the extent possible, apart from other action....ఈ దిగువ చర్య మేము తీసుకున్నాము అని స్పష్టంగా reason యిచ్చారు. Communal disharmony చేస్తున్నందువల్ల, వారు యిప్పుడు చేసిన ఉపన్యాసం గాని యిచ్చిన written statement గాని రెండూ general basis మీదే ఉన్నాయి. ఏ ఏ పేపర్లు ఎటువంటి communal disharmony ఏ సందర్భంలో ఏ విషయాల మీద ఏ విధంగా చేశారు అనేది ఒక statement ముఖ్యమంత్రిగారు place చేస్తే సభ్యులందరికి enlighten చెసినట్లు ఉంటుందని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker :—The Business Advisory Committee has decided to have the Excise Bill discussed at 4 p. m. today.

The House is now adjourned for Lunch till Four of the Clock.

[The House then adjourned for Lunch till Four of the Clock

[The Houss reassembled after Lunch at Four of the Clock.]

[Mr. Deputy Speaker in the Chair]

ANNOUNCEMENT

re:—MESSAGES FROM THE COUNCIL

Mr. Deputy Speaker:—I am to announce to the House that I have received the following messages from the Deputy Chairman, Legislative Council:

THE ANDHRA PRADESH (ANDHRA AREA) PROHIBITION (AMENDMENT) BILL, 1968

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I return herewith the Andhra Pradesh (Andhra Area) Prohibition (Amendment) Bill, 1968 (L. A. Bill No. 8 of 1967) which was passed by the Legislative Assembly at its sitting held on 27-6-68 and transmitted to the Legislative Council for its recommendation, duly signed by me and state that this House has no recommendation to make to the Legislative Assembly in regard to the said Bill."

THE ANHRA PRADESH CIVIL SERVICES (DISCIPLINARY PROCEEDINGS TRIBUNAL) AMENDMENT BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Civil Services (Disciplinary Proceedings Tribunal) Amendment Bill, 1968 (L. A. Bill No. 2 of 1968) as passed and agreed to by the Legislative Council without any amendment and signed by me."

THE ANDHRA PRADESH MEDICAL PRACTITIONERS REGISTRATION BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Medical Practitioners Registration Bill, 1968 (L. A. Bill No 6 of 1967) as passed and agreed to by the Legislative Council on 10-7-68 without any amendment and signed by me."

THE PAYMENT OF WAGES (ANDHRA PRADESH) AMENDMENT BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the payment of Wages (Andhra Pradesh) Amendment Bill, 1968 (L A. Bill No. 9/68) as passed and agreed to by the Legislative Council on 11-7-68 without any amendment and signed by me."

THE INDUSTRIAL DISPUTES (ANDHRA PRADESH) AMENDMENT BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Industrial Disputes (Andhra Pradesh) Amendment Bill, 1968 (L. A. Bill No. 5/67) as passed and agreed to by the Legislative Counil on 11-7-68 without any amendment and signed by me."

THE ANDHRA PRADESH LAND ENCROACHMENT (AMENDMENT) BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Land Encroachment (Amendment) Bill, 1968 (L. A. Bill No. 4 of 1968) as passed and agreed to by the Legislative Council on 11-7-68 without any amendment and signed by me."

THE ANDHRA PRADESH SPLITTING UP OF JOINT PATTAS (AMENDMENT) BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Splitting up of Joint Pattas (Amendment) Bill, 1968 (L. A. Bill No. 17 of 1967) as passed and agreed to by the Legislative Council on 11-7-68 without any amendment and signed by me."

THE ANDHRA PRADESH PUBLIC PREMISES (EVICTION OF UNAUTHORISED OCCUPANTS) BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Public Premises (Eviction of unauthorised occupants) Bill, 1968 (L. A. Bill No. 25 of 1968) as passed and agreed to by the Legislative Council on 13-7-68 without any amendment and signed by me."

THE ANDHRA PRADESH OBJECTIONABLE PERFORMANCES PROHIBITION (AMENDMENT) BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules I transmit a copy of the Andhra Pradesh Objectionable Performance Prohibition (Amendment) Bill, 1968 (L. A. Bill No. 3 of 1967) as passed and agreed to by the Legislative Council on 13-7 1968 without any amendment and signed by me."

THE ANDHRA PRADESH PAYMENT OF SALARIES AND REMOVAL OF DISQUALIFICATIONS (AMENDMENT) BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Payment of Salaries and Removal of Disqualifications (Amendment) Bill, 1968 (L. A. Bill No. 16 of 1968) as passed and agreed to by the Legislative Council on 13-7-1968 without any amendment and signed by me."

THE INDUSTRIAL EMPLOYMENT (STANDING ORDERS) ANDHRA PRADESH AMENDMENT BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Industrial Employment (Standing Orders) Andhra Pradesh Amendment Bill, 1968 (L. A. Bill No. 8 of 1968) as passed and agreed to by the Legislative Council on 12-7-1968 without any amendment and signed by me."

THE ANDHRA PRADESH MUNICIPALITIES (AMENDMENT) BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I transmit a copy of the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 1968 as passed and agreed to by the Legislative Council, without any amendment and signed by me."

THE ANDHRA PRADESH SHOPS AND ESTABLISHMENTS (AMENDMENT, BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules. I transmit a copy of the Andhra Pradesh Shops and Establishments (Amendment) Bill, 1968 (L. A. Bill No. 18/68) as passed and agreed to by the Legislative Council on 12-7-1968 without any amendment and signed by me."

THE ANDHRA PRADESH ELECTRICITY DUTY (EXTENSION AND AMENDMENT) BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rdles, I return herewith a copy of the Andhra Pradesh Electricity Duty (Extension and Amendment) Bill, 1968 (L. A. Bill No. 11 of 1968) which was passed by the Legislative Assembly at its sitting held on 6-7 68 and transmitted to the Legislative Council for its recommendation, duly signed by me and state that this House has no recommendations to make to the Legislative Assembly in regard to the same Bill."

THE ANDHRA PRADESH OUTPORSTS LANDING AND SHIPPING FEES (AMENDMENT) BILL, 1968.

"In accoreance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I return herewith the Andhra Pradesh Outports Landing and Shipping Fees (Amendment) Bill, 1968 L. A. Bill No. 7 of 1968) which was passed by the Legislative Assembly and transmitted to the Legislative Council for its recommendation, duly signed by me and state that this House has no recommendation to make to the Legislative Assembly in regard to the same Bill."

THE INDIAN PORTS (ANDHRA PRADESH AMENDMENT) BILL, 1968.

"In accordance with Rule 174 of the Andhra Pradesh Legislative Council Rules, I return herewith the Indian Ports (Andhra Pradesh Amendment) Bill, 1968 (L. A. Bill No. 6 of 1968) which was passed by the Legislative Assembly at its sitting held on 4-7-1968 and transmitted to the Legislative Council for its recommendation, duly signed by me and state that this House has no recommendation to make to the Legislative Assembly in regard to the same Bill."

All the Bills are signed. The messages are signed by the Deputy Chairman.

GOVERNMENT BILL

THE ANDHRA PRADESH EXCISE BILL, 1968.

(శ్రీ జి. లచ్చన్న:— ఒక చిన్న సందేహం. ఎక్సయిజు బిల్లు చర్చించుతున్నప్పుడు ప్రొహిబిషను బిల్లు గురించి చెప్పడం బాగుండదేమో?

(శ్రీ కె. రామనాధం (ముదినేపల్లి) :— మాలో మరొకరికి అవకాశం యివ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— త్వరలో ముగించండి.

(శ్రీ) సి. జంగారెడ్డి :— ఇప్పుడుఒరిజినలుగా సాయంత్రం సెషన్సులేకున్నా కూర్చుంటున్నాం. కమ్యూనలు డిస్టర్బెన్సును మీరు చర్చకు బిజినెసు అడ్వయిజరీ కమిటీలో ముఖ్యమంత్రిగారు ఒప్పుకోలేదు. ఇప్పుడు నాలుగు గంటలు కూర్చోనయినా సరే సభ్యులు అందరికి మాట్లాడడానికి అవకాశం యివ్వాలని కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— తమరు కూడా అక్కడ ఉన్నారు. I cannot do anything beyond that. You were there; you were one of them. What is the good of raising that objection.

(శ్రీ) సి. జంగారెడ్డి :— 15 వ తేదీనాడు 2 గంటలు డిస్కషను అలౌచేస్తామని స్పీకరుగారు అన్నారు.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య :— ఆ విషయం గురించి డిస్కషను ఎలా చేస్తున్నారో? చేస్తే మేము కూడా మాట్లాడాలి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— లేదు.

(శ్రీ) కె. గోవిందరావు :— ఈ బిల్లు మీద మాట్లాడడానికి పూలో కూడా ఒకరిద్దరికి అవకాశం యివ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :— రెండు రోజులు తుణ్ణంగా చర్చ జరిగింది.

(శ్రీ) కె. గోవిందరావు :— అమెండుమెంట్సు మీద మాట్లాడడానికి అవకాశం యివ్వండి.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అమెండుమెంట్సు త్వరగా ముగించడం మంచిది. As a matter of fact I never wanted that there should be any discus ion.

(శ్రీ) కె. గోవిందరావు :—అధ్యక్షా! అమెండుమెంట్సు మీద మాట్లాడ్డానికి మాకు అవకాశము ఇవ్వండి. How can we pass without amendments?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ :—అది వద్దు. Amendment పైన amendment ఇస్తే చెప్పేది. ఏమి వుంది అని అడుగుతాము. Not on every amendment. It cannot be on every amendment and on every item.

(శ్రీ) బి. సత్యవారాయణరావు :— 2 రోజులు discuss చేశామ్కదా అధ్యక్షా!

(శ్రీ) కె. రామనాధం :— అధ్యక్షా! చట్టము లేక వో, చట్టములో లోపాలు వుండో ఈ excise bill రాలేదు. కావలసిన కట్టుదిట్టాలతో పరిపక్వ చట్టాలు వున్నవి. ఈ చట్టాలను అమలుపరిచేవారి చిత్తశుద్ధి లోపము వల్ల కొత్త కొత్త చట్టాలను తీసుకునిరావలసిన అవసరము వర్వడిపడి కాని చట్టాలము తెచ్చినంతమాత్రాన మనకు కావలసిన ఫలితాలము జరగదు. వాటిని సరిగా

అమలు జరుపుట వల్ల మాత్రమే మనము pass చేస్తున్న చట్టాల యొక్క ధ్యేయము నెరవేరుతుంది కాని చట్టాలను ఎక్కువగా తీసుకుని రావడము వల్ల కాదని మనవి చేస్తున్నాను. పవర్సును పెద్ద ఆఫీసర్సుకు ఇవ్వడము వల్ల అది నీతి ఎక్కువే అవుతుంది కాని తగ్గించడానికి ఏ మాత్రము దోహదపడదు. ప్రత్యేకించి Excise Department లో constables వేలాది రూపాయలు సంపాదించడం జరుగుతున్నది. ఇలా చట్టాలు చేసి ఎక్కువ అధికారాలు ఇస్తూ లక్షల రూపాయలు సంపాదించడానికి అవకాశము కల్పిస్తున్నాము కాని కావలసిన ధ్యేయాలను నెరవేర్చలేకుండా పోతున్నాము. ప్రతి పార్టీకి సిద్ధాంతాలు వున్నట్లుగానే ప్రతి చట్టములోను మంచి ఉద్దేశ్యముతో కొన్ని క్లాజులను పెడతాము. ఈ బిల్లు యొక్క objects and reasons లో వెంటనే ఇది తెలంగాణాలో అమలులోకి వస్తుందని, as and when prohibition is replaced ఆంధ్ర ప్రదేశ్ లో అమలులోకి వస్తుందని చెప్పారు. Prohibition ఆంధ్ర ప్రదేశ్ లో వుండడము. తెలంగాణా ప్రాంతములో లేక పోవడము కొంచము బాగుండని విషయము. ఆంధ్ర ప్రదేశ్ లో prohibition ని ఎత్తి వేస్తామని చెప్పడము జరుగుతున్నది. prohibition ని scrap చేయాలని 140 మంది కాంగ్రెసు సభ్యులు సంతకాలు చేసిన సంగతి అందరికీ తెలిసిందే అయినప్పటికి ప్రభుత్వమువారు అక్కడ ఇంకా prohibition ని కొనసాగిస్తున్నారు అంటే అందరము గర్వించదగిన విషయము prohibition ని ఎత్తివేస్తూ మొత్తము రాష్ట్రాన్ని అంతకు ఒక comprehensive bill ని తీసుకుని వస్తే బాగుండేది. ఈ చట్టములో వున్న లోపాలను చాలమంది మిత్రులు చెప్పారు Law and order లోపించిన సందర్భములలో ఈ licenced shops ని బలవంతాన మూయించడానికి సెక్షను 21 (3) ప్రకారము ప్రభుత్వము అధికారము తీసుకొన్నది, అదే సెక్షనులో 3 వ సబ్ క్లాజులో అట్లా బలవంతాన మూయించినపుడు తిరిగి pro-rata compensation గాని, దానితో మినహాయింపులు గాని ఇవ్వడమనేది లేదని చెప్పారు. అక్కడ ఏదో గల్లంతు జరుగుతున్నదని కొట్లు మూసివేస్తే campensation ఇవ్వము అంటే సబబుకాని ప్రభుత్వము ఏదో దొంగదెబ్బ అల్లర్లు జరుగుతున్నవని వారికి వ్యతిరేకము అయిన వారువున్నపుడు వేరేకారణాల పలన మూయించేటప్పుడు pro rata గా ఆ మూసివేయబడిన రోజులకు తగ్గించుకొనడముగాని compensation గాని ఇస్తే బాగుంటుంది కాని బలవంతాన మూయించి compensation లేదని చెప్పడము ఏమాత్రము న్యాయమైన విషయముకాదు. Free tax ని ప్రభుత్వమే వసూలు చేసి ఆ owner కి ఇవ్వడమనేది సెక్షను 27 లో చెప్పారు. ప్రభుత్వము వసూలు చేసి తిరిగి రైతులకు ఇవ్వడమంటే చాల ఆలస్యముగా జరిగేపని. 10,20,25 రూపాలు ప్రభుత్వము వద్దకు వెళ్ళి తెచుకోవాలి అంటే చాల ఖర్చు పెట్టవలసి వుంటుంది. Direct గా tappers రైతులకు ఇచ్చే ఏర్పాటు చేస్తే బాగుంటుంది. సెక్షను 43 గురించి చాలగట్టిగా చెప్పవలసి వుంటుంది.

The natural principle of criminal jurisprudence is that one is deemed to be innocent till it is proved thathe is guilty.ఉన్న న్యాయాన్ని తారుమారు చేయడానికి ప్రభుత్వము వారు ప్రయత్నం చేస్తున్నారు See 43

ప్రకారం "In prosecutions under section 35, it shall be presumed, until the contrary is proved, that the accused person has committed the offence punishable under that section in respect of: (a) any intoxicant; or (b) any still, utensil, implement or apparatus whatsoever in the manufacture of any intoxicant other than today or (c) any meterial which have undergone any process towards the manufacture of an intoxicant or from which an intoxicant has been manufactured, for the possession of which he is unable to account satisfactorily". ప్రభుత్వము వారు వారికి యిష్టము లేని ప్రతి వారిని దోషిగా భావించే విషయము ఇందులో పొందపరిచారు. ఇది చాల శోచనీయమైన విషయము. వారు guilty అని prove చేసే వరకు కూడ innocent అనేది తీసుకోవలసినది పోయి innocent అని మీరె నిరూపించుకోండి మేము మిమ్మల్ని దోషులని అన్నాము దొంగ తనము చేసినట్లే అని చెప్పేవిషయము నూర్చవలసిన అవసరము వున్నది. ఎంతమాత్రము కాదు. సన్మార్గులను అని నిరూపించుకోనే బాధ్యత ప్రజల మీద పెట్టడము అనేది గర్హించవలసిన విషయము ఈ క్లాజులను వుంచితే ప్రజలందరికి చిన్న తనము కల్గించే విషయమని మనవి చేస్తూ దీనిని తీసి వేయాలని మనవి చేస్తున్నాను. సెక్షను 47 కూడ గమనించాలని కోరుచున్నాను. Licence holder తరపున ఎవరు తప్పుచేసినా owner liable అని చెప్పేది సబబు కాదు. అది owner కి తెలిసి, ఆ సర్వీసులో వున్న నౌకరుగాని, వారి తరపున వున్న వారు గాని నేరము చేసినపుడు దానిని owner ని బాధ్యునిగా చేయడము సబబుగా వుంటుంది కాని ఏమాత్రము సంబధము లేకుండా చేసిన వేరానికి owner ని బాధ్యునిగా చేయడము తగిన పని కాదు. ఈ క్లాజును ఉపసంహరించు కోవాలని మనవి చేస్తున్నాను. మొత్తము మీద ఈ ఆబ్కారీ ఆక్టు గవర్నమెంటు వారికి లైసెన్సు ఇచ్చే రూపేణా గాని, లైసెన్సు రద్దు చేసే రూపేణా గాని ఆఫీసర్లకు unlimited powers ఇచ్చినట్లుగా కనిపిస్తున్నది. వాటిని గమనించాలని కోరుతూ, ఈ అవకాశము యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు చెబుతూ శలవు తీసుకొంటున్నాను.

శ్రీ ప్రగడ కోటయ్య :—అధ్యక్షా ! ఈ ఆబ్కారీ చట్టాన్ని, తరువాత ఈ Prohibition చట్టం, ఈ రెండు చట్టాలూ సక్రమంగా నిర్వహించడానికి చాలా సిబ్బందిని ఏర్పాటుచేశారు. ఇంకా యిప్పుడు, మనం మున్నట్టువంటి చట్టంతో కమీషనరు, డిప్యూటీ కమీషనరు, సూపరింటెండెంటు, అసిస్టెంటు సూపరింటెండెంటు, ఎక్సయిజు యిన్‌స్పెక్టరు, సబ్ యిన్‌స్పెక్టరూ కాక ఇంకా అవసరమైనటువంటి సిబ్బందిని నియమించడానికి ప్రభుత్వం అధికారాన్ని తీసుకుంటుంది. అవసరమైన సిబ్బంది ఉన్నప్పుడు అది ఎన్ని రూపాలతో, వుంటుందో స్పష్టంగా నిర్వచనం మనం ఏమీ చేయలేము. కాని యిప్పటికి చట్టం క్రమంగా అమలు జరుగుతున్నదా అంటే ఆబ్కారీ చట్టం తెలంగాణాలో ఏ విధంగా అమలుజరుగుతున్నదో చెప్పలేం కాని యిక్కడ Prohibition చట్టం మాత్రం క్రమంగా అమలుజరగడం లేదు ఎందుకంటే ప్రతి 10 యిండ్లకు, ప్రతి వీధికి ఒక యిల్లిసిట్ లిక్కర్ షాపు వుంటుంది. వారు ధైర్యంచేసి, సాహసంచేసి యిల్లిసిట్ లిక్కర్ షాపులు పెడుతున్నారా అంటే అది కాదు, అధికారుల పూర్తి తోటి, పెలహారీ వ్యవహారాలతోటి,

ఈ దుకాణాలన్నిటినీ నిర్వహిస్తున్నారు అలానే కాపు సారా కాయడం కూడా అధికారుల మద్దతుతోటే జరుగుతున్నది. అయితే ఎక్సయిజు డిపార్టుమెంటు వారు పదో నెలకు యిన్ని కేసులు పెట్టాలిదా అనే ఆలోచనతోటి ముసలి, ముతకను తీసుకువచ్చి ఎప్పుడో ఒకసారి కోర్టులోపెట్టి వారికి జరిమానాలు, శిక్షలు వేయించడం జరుగుచున్నది. తప్పు నేరాలకు కారకులయినటువంటి వారిని మాత్రం యీ Excise Department వారు యెప్పుడు కూడా పట్టుకోవడం లేదు. యెందుకంటే వారిని నిజంగా పట్టుకుంటే మళ్ళీ తిరిగి వారికి రావలసిన మామూళ్లురావు ఈ విధంగా అక్రమాలన్నీ నిరాటంకంగా జరుపుతూవుంటే వాటికి కావలసినటువంటి కట్టుదిట్టాలు మన ప్రభుత్వమేమి చేస్తున్నది? అని ఆలోచించినప్పుడు యేమీ చేయకపోగా, ఈ ఆబ్కారీ చట్టాన్నికూడ తిరిగి ఆంధ్రాకు వర్తింపజేయాలనే ఆలోచన కలిగివున్నట్లు కన్పిస్తున్నది. యెందుకంటే సరాసరి prohibition scrap చేస్తున్నామన్నమాట చెప్పకుండగ ఈ చట్టంలో statement of objects and reasons గనుక చదివినట్లుగావుంటే చాలా స్పష్టంగా కన్పిపిస్తున్నది. "It is however proposed to extend the unified law only to the Telangana Area in the first instance and to expend it to any local area in the Andhra Area only as and when a notification is issued under the proviso to section 2 of the Andhra Pradesh (Andhra Area) prohibition Act. 1937, declaring that the provisions of the Act, shall cease to be in force in that local area." అంటే పరోక్షంగా ప్రభుత్వం కావాలనుకున్న రోజున ఈ prohibition ను ఒక జిల్లాలోకాని, రెండు జిల్లాలలోకాని, లేక ఆంధ్రా ప్రాంతంలోకాని తీచట్టాన్ని ప్రవేశపెడుతున్నట్లుగా కన్పిస్తున్నది తప్ప యిదేదో unified law అని చెప్పడం, ఆంధ్ర ప్రదేశ్ అంతటికీ కూడ ఒకే చట్టం వుండాలనేటటువంటి సాకు చెప్పడమే తప్ప—దాదాపు prohibition ను రద్దు చేయడానికి యిది ప్రాథమిక చర్యగా కన్పిస్తున్నదే తప్ప యిదేదో excise ను కట్టుదిట్టంగా అమలు జరపాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నట్లుగా కన్పించడంలేదు. ఈవేళ excise చట్టాన్ని అమలు జరపడంలో తెలంగాణా ప్రాంతంలో వున్నటువంటి సాధకబాధకాలు యేవైతే వున్నాయో వాటిని పరిష్కారం చేసుకోడానికి కావలసిన విధంగా చట్టాన్ని రూపొందించాలి. కాని అవసరం అయితే ఈచట్టాన్ని ఆంధ్ర ప్రాంతానికి పొడిగించేదానికి కొన్ని పరిషత్తులకు లోబడి కావలసిన అధికారాన్ని ప్రభుత్వం తీసుకొంటూవున్నది. అంటే కావాలని చాటుగా ఈ prohibition ను scrap చేయడానికే ప్రభుత్వం వుద్దేశపడుతున్నట్లుగావున్నది. ఇది Constitution కు చాలా విరుద్ధమైనటువంటి విషయం Constitution కు చాలావిరుద్ధమైనటువంటి విషయం మాత్రమే కాదు, అసలు తెలంగాణాలో యేరీతిగా prohibition ను ప్రవేశపెట్టడానికి అవకాశం వుంటుంది? అని ఆలోచించవలసిన సమయంలో మనం prohibition ను రద్దుచేస్తున్నాము. దీనిని మనవారు కొంతమంది చెప్తున్నారు. అటు ప్రతిపక్షంలోవున్నవారు కాని లేక Congress లో వున్నటువంటి మరికొంత మందికాని డబ్బు సంపాదించడానికికాని. డబ్బు సంపాదించడానికి చాలా మార్గాలున్నాయి. అయితే అన్ని మార్గాలూ ప్రభుత్వం అనుసరించడం సాధ్యమా? అన్న విషయాన్ని ప్రభుత్వంవారు చాలా జాగ్రత్తగా ఆలోచించాలి. ఎందుకంటే పాపపు సొమ్ము-మొన్ననే చెప్పాడు.

లాటరీస్ వ్యవహారంలో, లాటరీసును అమలు పరచడం ద్వారా అక్రమమైనటు వంటి విధంగా అంటే ఆపాపపు సొమ్ము తీసుకువచ్చి ప్రజాభ్యుదయం కోసం ప్రజల అభివృద్ధి కోసం ఖర్చు పెట్టడం న్యాయం కాదని కమ్యూనిష్టుపార్టి సభ్యుడు మొన్ననే పూలసుబ్బయ్యగారు చెప్పారు. ఒక లాటరీసువ్యవహారంలోనే అది పాపపు సొమ్ముగా అది పరిగణించబడుతున్నప్పుడు మరి prohibhition ను scrap చేసి కల్లు సారాయి ఇవన్నీకూడా అమ్మి ఏదో నూటికి 10 మందిగానో, 8 మందిగానో లేకపోతే నూటికి 12 మంది గా వున్నటువంటి పేదప్రజలనుండి వచ్చేడబ్బుతో 4½ కోట్లమంది అభ్యుదయాన్ని సాధించా లని చెప్పడం అంతకంటే మరొక ఘోరమైన వధకం మరొకటి వుండ బోదు అనేటటువంటి అభిప్రాయముతో నేను విభేదిస్తున్నాను. అందువల్ల మనం ప్రొహిబిషనుగురించి ఆలోచిస్తున్నప్పుడు ప్రభుత్వం చాలా confused గా వున్నది, clear out thinking అసలు ప్రభుత్వానికి వున్నట్లుగా కన్పించడంలేదు. Prohibition అమలుజరపాలా లేదా అనే విషయంలో చాలా స్పష్టమైనటు వంటి అభిప్రాయముండాలి. Constitutionally అయితే చాలా మంది అంటున్నారు, మనం ఉద్దేశించినటువంటి వున్నతలక్ష్యాలను సాధించాలన్నప్పుడు ఈచట్టాలు ఎందుకు అనేటటువంటివాదాన్నికూడా మనవారు ప్రవేశపెడు తున్నారు. నిజమే ఏ ఉన్నతమైనటువంటి లక్ష్యాన్ని సాధించడంకోసమైనా చట్టాలు పూర్తిగా ఉపయోగపడతాయి, ఉపయోగపడుతున్నాయనే మాట ఒక నిదర్శనంద్వారా చెప్పలేం. అయితే ఆలక్ష్యాన్ని పూర్తిగా సాధించలేక పోవచ్చుకాని, అక్రమాలను నిరోధించడానికి చట్టం అవసరం. ఏలక్ష్యానయితే మనం సాధించాలనుకుంటున్నామో ఆలక్ష్యాన్ని సాధించడంలో ఏఅవరోధాలైతే వస్తున్నాయో, ఏఅక్రమాలైతే వస్తున్నాయో వాటినన్నింటినీ నిరోధించడానికి చట్టం అవసరము. చట్టం లేకుండా అక్రమాలను నిరోధించడం సాధ్యంకాదు. దానికోసమే చట్టం ప్రతిఉన్నత లక్ష్యాన్ని మనం చట్టంద్వారా సాధిస్తున్నామంటే ఈవేళమనం చేస్తున్నటువంటి వందల చట్టాలు ఆంధ్రప్రదేశ్‌లో వున్నాయి. వాటిలో ఏచట్టం క్రమంగా అమలు జరపబడుతున్నదని నేను అడుగుతున్నాను. ఏఒక్క చట్టమైనాసరే ఈవేళ సక్రమంగా సాగుతున్నదని గుండెమీద చేయి వేసుకొని ప్రభుత్వంకాని ప్రజా ప్రతినిధులు చెప్పవచ్చా? ఈవేళ మన police depertment వున్నది. ఊరూరా పోలీసులే కన్పిస్తారు. దొంగతనాలు పెరిగి పోతున్నాయి. దోపిడీలు పెరిగిపోతున్నాయి. హత్యలు పెరిగిపోతున్నాయి, యింకా ఎన్నో జరిగిపోతున్నాయి. అంతమాత్రంచేత, ఈ అక్రమాలను, ఈ చర్యలను నిరోధించలేకపోయింది. ఈచర్యలను అరికట్టలేక పోయింది కాబట్టి పోలీసు బలగాన్నంతాకూడా తీసివేద్దామనే స్థితికి రాలేదు. అవన్నీ జరుగుతూనే వున్నాయి. అక్రమాలను మొదలైనటువంటి వాటిని నిరోధించడానికి చేసే ప్రయత్నం సంపూర్ణంగా కాకున్నంత మాత్రాన చట్టాన్ని రద్దు చేయవలసి నటువంటి అవసరంలేదు. అందువల్ల ప్రభుత్వం ఏదో తన అభిష్టాన్ని మరొక మార్గంలో సాధించుకోవడం కోసమే ఈచట్టాన్ని ప్రవేశపెట్టినట్లుగా తెలుస్తూంది తప్ప యిదేది excise చట్టాన్ని మాత్రమే, ఆబ్కారీ చట్టాన్ని తెలంగాణాలో కట్టుదిట్టంగా సాగించాలవేది కాకుండగా దీనిని అవసరమైనప్పుడు prohibition

act లోని రెండవ chapter ప్రకారం 1, 3, 6 సెక్షనులకు కూడా పక్కకునెట్టే notified area లో కూడా తిరిగి అక్కడ వీల్లు, సారా అమ్మడంగోసంగాను దీనిని వర్తింపచేయాలనే ఆలోచన ప్రభుత్వానికి వున్నదని కన్పిస్తున్నది. ఇది చాలా అన్యాయమునేటటువంటి విషయమని నేను మనవి చేస్తున్నాను. అధ్యక్షా యింక ఒక్కటే విషయం మనవి చేసి ముగిస్తాను. ఇక్కడ తెలంగాణాలో sweet toddy అమ్మడానికి గాని, లేకపోతే నురోకటికి గాని co-operatives కు encourage చేస్తున్నారు. అంటే toddy tappers అందరూ కూడా సహకార సంఘాలుగా ఏర్పడే ట్లుగా వుంటే వారికి సంవత్సరానికి ఏదో యింత fees అనే పద్ధతి మీద యిస్తున్నారు. అలానే sweet toddy విషయంలో ఆంధ్ర ప్రాంతానికి వచ్చేటప్పటికల్లా పాటలు పెడుతున్నారు. ఏ విధంగా యిది సమన్వయం కదుకుతూ వున్నది? ఇక్కడ ఒక చోట పేద ప్రజల ప్రయోజనం కోసం అనుసరించుచున్నటువంటి విధానం మరొక ప్రాంతంలో పెట్టుబడిదారులకు ప్రయోజనం కల్గించేదిగా అనుసరించవలసినటువంటి దుష్పాత్యం మనకు ఏ విధంగా పట్టిందని నేను అడుగుతున్నాను. ఆంధ్ర ప్రాంతంలో కూడా సారా దుకాణాలు పెట్టవలసివచ్చినప్పుడు వాటికి పాటలు పెట్టి వ్యక్తులయొక్క లాభాలకోసం, వ్యక్తులయొక్క ప్రయోజనాల కోసం పుపయోగించే దానికంటే అక్కడ కూడా పడిపోయినటువంటి ex-toddy tappers యొక్క co-operatives పెట్టి వారికి కూడా ఏదైనా పాటల మీద ఎందుకు యివ్వకూడదనినే నడుగుతున్నాను అంతే కాకుండా మాకు డబ్బు సంపాదించే ఉద్దేశ్యం లేదు, ప్రజలనందరినీ నీతివంతులుగా చేయాలని ఒక ప్రక్క చెప్తూ మళ్ళీ తాటిచెట్లకు ఫీజు వేస్తున్నాము. అలాగే ఈతచెట్లకు, కొబ్బరి చెట్లకు వేస్తున్నాం. మనం తాటి చెట్లకు పెంచుతున్నాం, ఈత చెట్లకు పెంచుతున్నాం, కొబ్బరి చెట్లకు పెంచుతున్నాం. దేని కోసం యివన్నీ పెంచుతున్నాం? వారి వద్ద నుంచి డబ్బు సంపాదించాలనే సరైన సామెత కూడా వున్నది, తాగేవాడే కడతాడు తాటి పన్ను అని చెప్పిన చందంగా ఈ వేళ ప్రభుత్వం అనుసరించేటటువంటి విధానం కూడా తాటి చెట్ల పన్నుకు. ఈత చెట్ల పన్నుకు మొదలైన చెట్ల పన్నులకు విధించి కొబ్బరి చెట్ల పన్నుకు పెంచి ఈ విధంగా పేద ప్రజానీకం వద్ద నుండి మనం డబ్బు తీసుకువచ్చి ఈ పాపపు సొమ్ముతో ప్రభుత్వాన్ని నడిపించాలని అనుకోవడం చాలా అన్యాయం, అన్యాయం అని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి. లచ్చన్న :— అధ్యక్షా, మన ఆంధ్ర ప్రదేశ్ వచ్చి ఇప్పటికి 11 సంవత్సరములు అయిపోయింది. ఎప్పుడో నైజాం కాలంనాడు చేయబడినటువంటి excise బిల్లు చట్టంనకు ఈనాడు ప్రభుత్వం సవరణనకు పూనుకున్నది. ఈ సవరణకు ఎందుకు పూనుకున్నది అనేది, ఈ చట్టం చదువుతూవుంటే, నైజాం ప్రభుత్వవారు యిచ్చిన సర్వాధికారాలు మాకు సంతృప్తిగా లేవు, యింకా అంతకుమించిన సర్వాధికారాలు మా చేతుల్లో వుంటే గాని, ఇప్పుడు Excise Department ఉద్యోగులకు ఉన్నటువంటి demand యింకా చాలడం లేదు, యింకా మరింత ఎక్కువ చేసుకుందాం అనే సంకల్పం ఈ ప్రభుత్వానికి

వున్నట్లుగా కనిపిస్తున్నది. అధ్యక్షా నాకు తెలిసిందే Excise Department లో భంట్రోతు పనిగురించి మన public sector లో market rate చాలా ఏపరీతంగా వున్నది. ఇటువంటి పరిస్థితుల్లో ఈ చట్టం సమర్థవంతంగా అమలులోకి వస్తే చాలా విపరీతమైన పరిస్థితులు దేశంలో ఏర్పడతాయి. సర్వాధికారాలు Excise Department లో పెట్టి, ఈ Assembly చేస్తున్నటువంటి ప్రజాస్వామ్యం ఏదో నాకు అర్థం కావడం లేదు. అందువల్ల నేను మొట్టమొదట, ఈ 1 వ Section లో వున్నటువంటి 3 వ క్లాజులో "It shall come into force on such date as the Government may, by notification, appoint." అన్నారు అంటే Government వారు ఏ తేదీ ప్రకటిస్తే అనాటి నుంచి ఈ చట్టం అమలులోకి వస్తుంది అని. కాని objects లో మాత్రం దీనికి వ్యతిరేకంగా చెప్పారు. In other words it extends to the Telengana area immediately after it is brought into force."....." Objects లో ఈ చట్టంపై గవర్నరుగారి సంతకం, పోరపాటున, పడిన మరుక్షణం నుంచి ఈ చట్టం అమలులోకి వుందని అన్నారు. "While it extends to the Andhra area only as and when the prohibition is lifted in that area. The bill is intended to give effect to the above proposals." ఈ Objects ను చూస్తే ఈ దొడ్డిదారి పద్ధతిని ఎప్పుడు ముఖ్యమంత్రిగారు ప్రారంభించారో కాకు తెలియదుగాని, మొత్తం మీద prohibition ఆంధ్రలో ఎత్తి వేయడానికి ప్రభుత్వం సిద్ధమైంది అని మేము అర్థం చేసుకోవచ్చునా అన్న ప్రశ్న సూటిగా అడగవలసి వస్తున్నది. ఏమైనా, మొత్తం Act ఏమో, ఒక date ప్రకటిస్తామంటున్నారు. Objects లో, తెలంగాణాకి సంబంధించి వెంటనే అమలులోకి వస్తుందని అంటున్నారు. అది సవరించుకుంటే బాగుంటుందేమోనని నేను భావిస్తున్నాను. అధ్యక్షా, పోతే ఈ section కు సంబంధించిన financial memorandum మాత్రం ప్రకటన చేయలేదు. నాకు తెలిసినంతవరకు ఏ బిల్లు అయినా మనం చట్టం చేసుకుంటే దానివల్ల ప్రభుత్వానికి ఆదాయం గాని వ్యయంగాని ఏ ఏ రూపంలో ఎంతెంత ఖర్చు అవుతుంది అనేది ఒక financial statement యివ్వడం అనేది ఆచారంగా వస్తున్నది. అది తప్పనిసరి అయినటువంటి ఒక బాధ్యత అటువంటిది ఈ బిల్లులో లేదు. ఈ బిల్లులో ఏమన్నారంటే, "It may be necessary to appoint the staff as specified in clauses 3 (1), 5, 6 (1) and (2), 7 (1) and (2) in addition to the existing staff in the Excise and Prohibition Department, to carry out the purposes of this Bill."

"It is not possible to estimate at this stage the exact expenditure that may have to be incurred for the above purposes from the Consolidated Fund of the State." ఇంతటి అంచనా లేని, గుడ్డితనంగా ఒక చట్టం pass చేసుకునే పద్ధతి, ఇది గుడ్డి తనం అంటే అధ్యక్షా, మీరు తప్పు పట్టరని నేను అనుకుంటాను—ఎంత ఖర్చు అవుతుందో, ఎంత ఆదాయం వస్తుందో లెక్కా లేదు, డొక్కా లేదు. మాడావిడిగా ఏదో అధికారాలు మనకు యిప్పుడు చాలవు, మరికొన్ని తీసుకుందామనే ఆతురత తోటి, తొందరపాటుతో చేసినటువంటి బిల్లు అని చెప్పడానికి యింతకంటే ప్రబల నిదర్శనం మరొకటి లేదు. ఇది స్పష్టంగా ఇందులో బుజువు అవుతున్నది.

అందువల్ల నేను మనవిచేసేది, ఇది న్యాయంగా Select Committee కి, కనీసం, public opinion కు న్యాయంగా పంపాలి. ఎందువల్లనంటే ఇది ఉభయ ప్రాంతాలకు, prohibition వున్న ప్రాంతాలకు, లేని ప్రాంతాలకు ఉద్దేశించి చేయబడిన బిల్లు యిది. ఈ బిల్లు చట్టం అయితే ఉభయప్రాంతాలకువర్తిస్తుంది. అందువల్ల ఆయా ప్రాంతాల్లో ఉన్న పరిస్థితులు ఆయా ప్రాంతాల్లో ఉన్నటువంటి ప్రజలకు ఏ రూపంగా దీనివల్ల ఫలితాలు, పరిణామాలు వుంటాయి అనేది ఆ ప్రజలు గమనించుకొనడానికి, కనీసం ప్రజాభిప్రాయానికి విడిచిపెట్టడానికి ప్రభుత్వం అంగీకరించవలసివుంటుంది. ఈ చట్టం ఇప్పుడు pass కాకపోతే ప్రభుత్వ పరిపాలన స్థంభించిపోతుంది, ప్రమాదం వస్తుంది, యీ చట్టం లేకపోతే మా పరిస్థితి ఏమీ నడవదు అనే పరిస్థితి ఏమిలేదు. చాలా విషమ పరిణామాలు ఇందులో వున్నాయి. అందువల్ల తప్పనిసరిగా, నేను మొట్టమొదట మనవిచేసేది ఏమంటే ఇది తప్పకుండా పునఃపరిశీలన చేసి, కనీసం Select Committee కి పంపడానికైనా అంగీకరించడం చాల అవసరం అని నేను మనవిచేస్తున్నాను. ఇందులో చాల far reaching effects వున్నాయి అధ్యక్షా! ఉదాహరణకు నేను మనవి చేయాలంటే section 18 తమరు పరిశీలించండి. ఇందులో ఉన్నటువంటి పరిస్థితి ఎక్కడైనా, ఇంతవరకు ఏ చట్టం అయినా ఇట్లా చేసివుంటుందని నేను అనుకోను. "The Government may, subject to such conditions as they may deem fit to impose, grant for a fixed period to any person, at any place a lease jointly or severally for the supply, manufacture or sale of any intoxicant." అధ్యక్షా! దీనిలో యిప్పుడు మనకు కనిపిస్తున్నదేమంటే, ఈ section గవర్నమెంటుకు ఒక అధికారం యిస్తున్నది. ఎటువంటి అధికారమంటే యీ గవర్నమెంటుకు ఎప్పుడు, ఎటువంటి బుద్ధిపుడితే ఆ బుద్ధిని అనుసరించి వారికి ఆనాడు అనుకున్నటువంటి, రాత్రిపూట కలలో వచ్చిన conditions అన్నీ తెల్లవారి G. O. లో పొందుపరచి వారి యిష్టం వచ్చిన conditions పెట్టి, ఇష్టంవచ్చినట్లు లైసెన్సులు యిచ్చుకొనడానికి సర్వాధికారం ఇస్తున్నది. ఇటువంటి unvested powers, బుద్ధివున్న ఏ గవర్నమెంటు అయినా, ప్రజాస్వామ్యంమీద ఏమాత్రమైనా నూటికి ఒక్కవీసం అయినా విశ్వాసంవున్న ఏ గవర్నమెంటు అయినా, మా యిష్టంవచ్చిన conditions లో మా ఇష్టంవచ్చినప్పుడు మా యిష్టంవచ్చినట్లు లైసెన్సులుఇచ్చుకొనడానికి అధికారం యివ్వమని అడుగుతున్నదంటే, ఇంతకంటే అపసవ్యమైనది, ప్రజాస్వామ్య చరిత్రకు పాపభూయిష్టమైనది మరొకటి వుండదు అని నేను మనవి చేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు దీనిని చాల serious గా ఆలోచించాలి. Excise department యొక్క demand రోజురోజుకు పెరిగిపోతున్నది. ఇది మరింత పెంచుతున్నది. వారి ఇష్టంవచ్చిన conditions ను, ఇష్టంవచ్చినప్పుడు పరధ్యానంగా మంత్రిగారు వున్నప్పుడు సంతకం పెట్టవచ్చు. అందువల్ల యిది చాల విపరీతమైన పరిస్థితి అని నేను మనవిచేస్తున్నాను. ఎప్పుడైనా ఒక చట్టం చేస్తున్నామంటే, ఆ చట్టానికి మనం ఒక లైసెన్సు పద్ధతి ఏర్పాటుచేస్తున్నామంటే, ఆ లైసెన్సును ఫలానా conditions మీద ఇవ్వడం అనేది ఆ చట్టమే స్పష్టపరచాలిగాని, ఈ చట్టంలో లేకుండా ఇష్టంవచ్చిన conditions ను, యిష్టం

వచ్చినట్లు అమలుపరచుకొనడానికి మాకు అధికారం యివ్వండి అని శాసన సభలు అడగడం చాలా అన్యాయం అయినది. అందువల్ల దీనికి సంబంధించి మేము ఇచ్చినటువంటి amendmentను తప్పనిసరిగా ప్రభుత్వంగమనించవలసి వుంటుందని మనవిచేస్తున్నాను. "The Government shall grant licences on an uniform policy under prescribed rules for a fixed period to the persons who are professionals". ఏవరైతే వ్యాపారం చేసుకొని బ్రతుకుతున్నారో వారికి స్పష్టమైనటువంటి conditions ఏమిటో, చట్టంలోను schedule లోను స్పష్టపరచడం ధర్మంగాని మా యిష్టం వచ్చినట్లు చేసుకుంటామని చెప్పడం తప్పు.

ఇకపోతే section 20 ని చూడండి అధ్యక్షా! పిల్లలుగాని, ఆంటురోగులుగాని, చెట్టుగీత వృత్తిలోగాని, కల్లుసారాయి వ్యాపారంలోగాని employ చేయడానికి వీలులేదని ఒక నిషేధం చేసారు. Labour Act లో ఒక నిషేధ order వున్నది. Labour Act లో కూడా 12 సంవత్సరాల వయస్సులోపు వాళ్ళు ఉద్యోగులుగా, నౌకర్లుగా చేరడం తప్పు అని. పసిపిల్లలు మేధస్సు బాగా వికసించాలని మన ప్రభుత్వం రాత్రిపూట ఆలోచిస్తూ వుంటుంది. ఆ ఆలోచన ప్రకారంగా ఈ conditions అన్నీ పెట్టారు. కాని నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. ఈరోజున చదువుకొనడానికి శక్తిలేక తినడానికి తిండిలేక, గతిలేక వున్నటువంటి పిల్లల్ని ఏ విధంగా బ్రతకమంటారో నాకు అర్థం కావడం లేదు. ప్రభుత్వం కనుక పూచీ పడితే నేను హృదయపూర్వకంగా అంగీకరిస్తాను. ఈ సిద్ధాంతం మంచిదే. వారినందరిని compulsory గా. S.S.L.C. వరకు చదివిస్తామని పూచీ యిచ్చి, చదువుకున్న వాడికి కనీసం బజార్లో అడుక్కు తినడానికైనా లైసెన్సు యిస్తే—అదికూడా ఒక ఉద్యోగమే—ఇప్పుడు మన ప్రజాస్వామ్యంలో అడుక్కు తినేవాడికి కూడా అవకాశం యిస్తే అదికూడా ఒక employment. అటువంటి అవకాశం ఏదైనా యిస్తే ఈ నిషేధానికి అర్థం వున్నదిగాని, లేకపోతే, మీకు తెలుసు అధ్యక్షా. ఈ నాడు వ్యవసాయదారులుకూడా రెండు, మూడు ఎకరాలు పొలంవున్న వ్యవసాయదారుడు తనకు ఒక ఆడమిడ్డ పుడితే, పేడ ఏరుకోడానికి పొలాలకు పంపి, పిడకలు చేసుకుని అమ్ముకు తింటే గాని గతిలేని స్థితిలో ఈరోజు వ్యవసాయదారులు వున్నారు. అటువంటి పరిస్థితుల్లో ఈ చెట్టుగీతగాళ్ళు తినడానికి తిండిలేక, చదువుకొనడానికి అవకాశంలేక వుంటున్న దౌర్భాగ్యమైన అదృష్టహీనులను, ఈ వృత్తిలో వ్యాపారంలో పెట్టకూడదని విషేధించడం సరియైన, వాస్తవమైన practicalగా ని, ఆలోచన కాదని నేను మనవి చేస్తున్నాను. ఇది మరొక బ్లాక్ మార్కెట్టుకు అవకాశం ఇస్తుంది. ఉద్యోగస్తులకు ప్రయివేటు ఖర్చులకు యిబ్బందిగా వున్నప్పుడల్లా కేసులు పెట్టడం ప్రారంభిస్తారు. అటువంటి అవకాశం వారికి మీరు కల్పించినవారు అవుతారు. అందువల్ల అది సరైన ఆలోచన కాదని మనవి చేస్తున్నాను. 21వ క్లాజులో" the District Magistrate may, by notice in writting to the licensee, require that any shop in which any intoxicant is sold shall be closed at such times or for such period as he may think necessary for the preservation of the public

peace." అని ఉన్నది. పబ్లిక్ పీస్ (Public Peace) గురించి ఏ District Magistrate అయినా దుకాణాన్ని ఎప్పుడైనా, ఎంతకాలమైనా మూసివేయించడానికి అధికారం కలిగివున్నాడు. శాంతి భద్రతలు రక్షణకు జిల్లా మెజిస్ట్రేట్లకు అధికారం వుండకూడదని నా ఉద్దేశ్యం కాదు. ఒక వేళ అట్లా మూసివేయడమే జరిగితే నష్ట పరిహారం యివ్వనంటున్నది ప్రభుత్వం. ఎంత బుద్ధి గల ప్రభుత్వమో ఆలోచన చేయండి. కంట్రాక్టరు బాధ్యత గాని ఏ అశాంతి పరిస్థితులైనా కంట్రాక్టరు మీద పెనాల్టీ వేయడం ఏమి న్యాయము? మొన్న మనం ఒక సందర్భం గురించి చర్చించాము. చంద్రాయణగుట్ట పోలీసు స్టేషను సమీపంలో రెండు గ్రూపులవారు కొట్టుకుంటే ప్రక్కనే వున్న కొట్టును మూసివేశారట. ఆ కొట్టు మూసివేసినంత కాలం ఆ దుకాణదారుకు వచ్చే నష్టానికి ప్రభుత్వం బాధ్యతకాదట! బ్రహ్మానందరెడ్డిగారి finance పద్ధతులు పోలాక్ పద్ధతులకు మించి పోతున్నది. ఇది భూలా అపసవ్యమైనది. ఇది రాజకీయ దురుద్దేశ్యాలు మనస్సులో పెట్టుకుని కొంత వ్యక్తులమీద కక్ష సాధించడానికి ఉపయోగపడుతుంది. ఎల్సన్ పెమ్ములో ఎవరైనా దుకాణదారు డబ్బు యివ్వకపోతే అతని కొట్టు మూసి వేయమని చెప్పవచ్చు. సత్యనారాయణగారు అట్లా చేయరనుకోండి. కాని రేపు నాలాంటి వాడు ఎక్సైజు మంత్రిఅయితే అడిగిన డబ్బుయివ్వనివాడి మీదకక్ష సాధించడానికి ఈ సెక్షను ఉపయోగపడుతుందా లేదా అనే ఆలోచన చేయండి. పూర్తి అవకాశం యిస్తుంది. ప్రతివారిని సాధించి లొంగదీసుకోడానికి ఈ సెక్షను పూర్తి అవకాశం ఇస్తుందనే విషయాన్ని బాగా అర్థం చేసుకోవాలని మనవి చేస్తున్నాను.

సెక్షను 21 పరిశీలిస్తే డిసక్లోషనుకు సంబంధించి—ఎవరైనా ఒక భూకామందు తన చెట్లు గీయించడానికి యిష్టం లేకపోతే అభ్యంతరం చెప్పే అవకాశం యిందులో కల్పించారు. దీనికి నా అభ్యంతరం ఏమీ లేదు. కాని దానికి అనుసరించిన పద్ధతులు ఎట్లా వున్నాయి? "The owner or other person in possession of the excise trees in that area, who is unwilling to have his excise trees tapped or to allow the drawal of toddy therefrom, shall, before the date notified in this regard by the authority empowered to grant a licence under section 13, intimate his unwillingness in writing to the said authority." దీన్నిబట్టి చెట్లువున్న వారంతా ఎక్సైజు ఆఫీసర్ల చుట్టూ తిరిగి ఏరోజున తమ చెట్లు గీచుకోవడానికి మరొక లైసెన్సు యిస్తారో తెలుసుకోవాలి. ఎప్పుడు ఎవరి చెట్టు notify అవుతుందో తెలుసుకోవాలి. తెలుసుకుని ఆ date కు ముందుగా unwlling వ్రాయాలి. ఆ date తరువాత వ్రాస్తే చెల్లదు అంటున్నారు. అందులో వున్న మరొక condition "Any such intimation shall not be revoked during the period of seventeen months from the dates so notified." అని ఇక్కడ 17 మాసాలు అని ఎందుకు పెట్టారో అర్థం కావటం లేదు. ఒకవేళ పంచవర్ష ప్రణాళికలాగా దీనికి కూడా ఒక ప్రణాళిక వేశారేమో నాకు తెలీదు. ఒక చెట్టు నుండి 4 మాసాలు వరకే కల్లు తీయబడుతుంది. 17 మాసాల వరకూ కల్లు గీయడానికి వీలు వుండదు. ఆ నాలుగు మాసాలైనా రోజువారీ గీయడానికి వీలులేదు ఒక చెట్టు ఒక సంవత్సరంలో 4 మాసాలే కల్లు యిస్తుంది; మొత్తం 4 మాసాల కాలంలో 60 రోజులు గీస్తే కల్లు యిస్తుంది ఆ చెట్టుకు దానికి 17 మాసాలు

time limlt ఎందుకు పెట్టారో తెలీడంలేదు. ఈ time limitation చాలా vague గా ఉంది. కనుక 4 మాసాలు అని పెట్టడం సబబుకాదు 17 మాసాలు అని పెట్టడం సరైంది కాదని మనవి చేస్తున్నాను.

రైతులకు యిస్తున్న మొదట పన్ను యిప్పుడు కంట్రాక్టరుకు గాని, గీసుకునే వారు గాని సరాసరి రైతులకు చెల్లించుకుంటున్నారు. కాని యిప్పుడు మా ట్రెజరీలో కట్టండి అంటున్నాడు 27వ సెక్షను పరికారం అక్కడ కడితే ఆ డబ్బు రాబట్టుకోడానికి ఎంతమందికి ఎన్ని మామూళ్లు ముట్టచెప్పాలో అనేది ఎక్సైజు మంత్రి గారు, ముఖ్యమంత్రి గారు ప్లాను వేశారేమో వాళ్ళకు తెలీదం లేదు. ట్రెజరీలో కట్టిన ఈ డబ్బు చారు తెచ్చుకోవాలంటే దరఖాస్తు పెట్టాలి; దానికి స్టాంపు డ్యూటీ కట్టాలి; వాళ్లచుటూ వందసార్లు తిరగాలి. ఈ అత్తగారి పెత్తనం అంతా ఎందుకు? చెట్టుగల వానికి డబ్బు యిస్తే అతనే permission యిస్తాడు గదా! మధ్యలో మీ పెత్తనం ఎందుకు? గనుక ఇది withdraw చేయడం న్యాయమని మనవి చేస్తున్నాను.

ఇకపోతే 32, 33 clauses చాలా చిత్రంగా వున్నాయి. "Power to cancel or suspend licence etc.,-"Subject to such restrictions as may be prescribed, the authority granting any licence or permit under this Act may cancel or suspend it,-

(a) If any duty or fee payable by the holder thereof is not duly paid;"

ఇందాక నేను చదివిన 18వ క్లాజు లాంటిదే యిదీను. అక్కడ లైసెన్సు యివ్వడానికి తన యిష్టం వచ్చిన conditions పెట్టుకున్నది ప్రభుత్వం. ఇక్కడ cancellation కూడా అదే పద్ధతి. వారు ఎప్పుడు ఏ పద్ధతిలో యిష్టం అనుకుంటే ఆ పద్ధతిలో నోటిఫై చేసి, ఆ పద్ధతులను అనుసరించి లైసెన్సు కాన్సిల్ చేసే అధికారం తమ చేతుల్లో వుంచుకుంటాం అంటున్నారు. ఇందులో కొన్ని యిక్కడ specify చేశారు. If any duty or fee payable by the holder thereof is not duly paid. ఇప్పటికే హైకోర్టులో చాలా తగవులు ఉన్నాయి. ఇదివరకు నైజాం గవర్నమెంటులో ఎక్సైజు కంట్రాక్టర్లు బకాయిలు ఉన్నారంటే, మేము బకాయి లేము, మేము చెల్లించము ఎక్సైజు డిపార్టుమెంటు వారు మమ్మల్ని అన్యాయం చేసి బకాయిలు వసూలు చేయడానికి చూస్తున్నారని హైకోర్టులో తగాదాలు వున్నాయి. అటువంటి అనుభవం మన ఎదుట వుండగా ఈ రోజున సర్వాధికారాలు తమ చేతుల్లో పెట్టుకోవాలని చూస్తున్నారు. డిపార్టుమెంటు వాళ్ళు. ఎవరు బాకీ ఉన్నారో నిర్ణయించి లైసెన్సు రద్దు చేసే అధికారం ఎక్సైజు ఆఫీసర్ల చేతుల్లో పెడుతున్నారు. ఇది చాలా ప్రమాద పరిస్థితికి దారితీస్తుంది. లైసెన్సు cancel చేసినప్పుడు వారికి నష్టపరిహారం యివ్వనక్కర లేదంటున్నది 33 వ క్లాజులో "Whenever the authority which granted any licence under this Act considers that such lincence should be withdrawn for any case other than those specified in section 32, it may withdraw the lincence on the expiration of not less than thirty days notice" అని ఉంది. అక్కడ నోటీసు లేకుండా లైసెన్సు కాన్సిల్ చేసే అధికారం; యిక్కడ

నోటీసు యిచ్చి లైసెన్సు withdraw చేసే అధికారం రెండు కత్తులూ తమ చేతుల్లోనే పెట్టుకుంటున్నారు. ఒక కత్తికి తప్పిపోయినా రెండవ కత్తితో వారి పీకలు కోయడానికి. అది చాలా అపవ్యంగినుక దాన్ని ఉపసంహరించవలసిందిగా మనవి చేస్తున్నాను. పోతే— ఈ రెండూ చాలక Surrender of license అని మూడవది పెట్టారు.

Any holder of licence granted under this Act to sell an excisable article may surrender his licence on the expiration of one month's notice in writing given by him to the Excise Superintendent of his intention to surrender the same but the licence fee proportionate to the unexpired portion of the term of the licence for which it would have been current but for such surrender shall not be refunded.

ఎపరైనా నష్టం వస్తోందని సరండర్ చేసుకుంటే, సరండర్ చేసుకున్న పార్టీ తాలూకు లైసెన్సు ఫీజు refund కోరే హక్కు లేదంటున్నారు. ప్రభుత్వం గనుక withdraw చేస్తే యిస్తామంటున్నారు. కాన్సిల్ చేస్తే యివ్వము అంటున్నారు. పరస్పర విరుద్ధంగా ఈ క్లాజులను పొందుపరచారు. 22వ సెక్షను యొక్క షెడ్యూలును తమరు ఒకసారి పరిశీలించాలి. ఇప్పుడు ఏమంటున్నారంటే కొత్తగా మన schedule ప్రకారం Arrack అంటే మన స్వదేశీ సారాయి, ఈ స్వదేశీ సారాయి litre ఏమో 8 రూపాయలు ఖరీదు అంటున్నారు. Litre అంటే నాకు తెలిసినంతవరకు 1 న్నర సీసా. ఈ 1 న్నర సీసా 8 రూపాయలు గవర్నమెంటు ఏమో వేస్తున్నారు. అంటే ఆది ఎంతకు అమ్మితే గవర్నమెంటుకు ఇచ్చిన rentals చెల్లుతాయి. గవర్నమెంటు మామూలుకు సరిపోయి వారి స్వంత ఖర్చులన్నీ పోయి ఎంతకు సరిపోతుందని.... మొన్న పత్రికలలో చూస్తే మన prohibition మంత్రిగారు మన council లో ఒక చక్కని సలహా ఇచ్చినారు, మంచిసారాయి supply చేయడానికి మేము ఈ చట్టము పెట్టామని అన్నారు. మంచిసారాయి supply చేయడానికి 10 ఇంతలు డబ్బు రాబట్టుకోడానికి ఈ చట్టము చేస్తున్నారు అనేది నేను ఇక్కడ మనవి చేయవలసియున్నది. అందువల్ల ఈ రేట్లను కూడా నేను మనని చేయవలసియుంటుంది. నేను ఒక లెక్క తయారుచేసినాను. ఈనాడు మామూలుగా ఈతచెట్టుకు 10 రూపాయల వరకు మీరు పన్ను పెంచుతున్నారు ఈతచెట్టుకు పదిరూపాయలు పన్ను పెంచితే, ఒక tapper ఎంత సొమ్ము గవర్నమెంటుకు కడుతున్నాడు అనేది మరొకసారిగా ఈ సందర్భంలో నేను తమ ద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచుకొన్నాను. మీరు దయచేసి ఆలోచిస్తే, ఒక గీతగాడు సంవత్సరానికి 150 చెట్లు గీస్తాడు. ఒక term 4 మాసాలు. 4 మాసాలకు 50 చెట్లు గీస్తాడు, అంటే రోజు విడిచి రోజు ఒక చెట్టుగీస్తాడు. అందువల్ల ఆ లెక్కలో చూస్తే 4 మాసాలకు 50 చెట్లు అయితే 12 మాసాలకు 150 చెట్లు గీస్తాడు. ఇప్పుడు గవర్నమెంటు వేస్తున్న పన్ను పాత పన్ను కాకుండా కొత్త పన్ను రేటు మనవి చేస్తున్నాము. 10 రూపాయలు చెట్టు పన్ను, మొదలు పన్ను ఏమో 50 percent అంటున్నారు, అంటే చెట్టుగల

భూకామందుకేమో 5 రూపాయలు ఇవ్వాలి, చెట్టు గీసినందుకుచెట్టు పన్ను 10 రూపాయలు ఇవ్వాలి. Rentals 42 రూపాయలు అవుతున్నది ఒక చెట్టుకు. Rentals ఎంత అవున్నది అనేదానికి ప్రభుత్వం దగ్గర ఒక లెక్క, ఒక form ఉన్నది. అది మంత్రిగారు గమనించారో లేదోగాని Department లో ఒక form ఉన్నది. ఒక చెట్టుకు సంవత్సరానికి rental ఎంత కట్టవలసివస్తుందని నేను ఉదాహరణకు మనవి చేయాలంటే, మన హైదరాబాదుకు పక్కనే ఒక చిన్న group ఉన్నది, 2 గ్రామాలకు సంబంధించినది, ఎర్రగడ్డ అనేది. దానికి 50 70 చెట్లు కేటాయించినారు, వాళ్లకు quota. దానికి మొత్తము rentals ఎంత అంటే నెలకు 1900 రూపాయలు. ఆ కొట్టేవాళ్ళకు కేటాయించిన చెట్లు ఏమో 50 70 చెట్లు. సంవత్సరానికి దానిమీద ఎంత పడుతున్నదంటే 2,28,000 రూపాయలు. ఆ రెండు గ్రామాలకు సంబంధించి ఈ 5 వేలు చెట్లు ద్వారా Government rental పుచ్చుకొంటున్నది, అంటే ఒక చెట్టుకు rental సంవత్సరానికి 41.63 రూపాయలు ఇస్తున్నారు అన్నమాట ఈ లెక్కలో ఏదైనా పొరబాటు ఉంటే మంత్రిగారు ఎదైనా సవరణ చేస్తే నేను దిద్దుకోడానికి అభ్యంతరం లేదు. నేను వేసిన లెక్క ప్రకారం ఒక చెట్టుకు averageన ఎంత కనీసం అయినా 3 రూపాయలు మామూళ్ళ క్రింద ఖర్చు అవుతుంది. చెట్టు వెల కాక, 42 రూపాయలు rentals, 3 రూపాయలు మామూళ్లు, మొదలు పన్ను 5 రూపాయలు చెట్టు పన్ను 10 రూపాయలు, అంటే 60 రూపాయలు. అంటే 150 చెట్లకు, చెట్టు ఒక్కంటికి 60 రూపాయలు అయితే, సంవత్సరానికి ఒక వేద వాడు, ఒక పెంటు భూమికూడా లేని గర్భదరిద్రుడు గవర్నమెంటుకు కట్టేది 9000 రూపాయలు అన్నమాట. ఈ proportion లో ఏ బిర్లావాడు కడుతున్నాడు? లేక ఏ తాతావారు కడుతున్నారని అడుగుతున్నాను. ఈ చెప్పిన లెక్కలో ఏదైనా తప్పు ఉంటే దిద్దండి. ముక్తాదార్లు ఉన్నచోట contractors rentals ఇవ్వరు. కాని అక్కడ ఉన్నటువంటి tappers ను జీతాలకు పెట్టుకొని ఉన్నటువంటి ముక్తాదార్లను నేను అనను. కాని ఆంధ్ర ప్రదేశానికి సంబంధించినంత వరకు చాలా ప్రాంతాలలో ఏ గ్రామానికి ఆ గ్రామముతోనే వాళ్లేమో కొట్టు పాడుకొని చెట్లు గీచుకొని తామే డబ్బు చెల్లించుకొని జీవించుకొనేటటువంటిది చాలా ప్రాంతాలలో ఉన్నాయి. మరొక విషయము మీరు ఆలోచించండి. ఒక చెట్టు ఎంత కల్లు ఇస్తుంది. 4 మాసాలకు, రోజు విడిచి రోజు గీస్తే మహా ఇచ్చేది 80 సేర్లు ఇస్తుంది average గా మంచి చెట్టు అయితే. 80 సేర్లు అంటే 70 litres అవుతుంది. ఒక సీసా 55 పైసలు చొప్పున అమ్ముతున్నారు. ఒక litre కు 1½ సీసాలు అన్నమాట. మొత్తంమీద చూస్తే, ఒక చెట్టు 4 మాసాలకు ఇచ్చేటటువంటి కల్లు ఏమో 40, 50 రూపాయలకు వస్తున్నది. గవర్నమెంటు వాళ్ల పన్ను ఏమో 60 రూపాయలుకు వెళ్లుతుంది. అంటే మీరు అడగవచ్చు; అదనపు భూమి శిస్తుమీద పైతుకునట్టం వస్తూఉంటే, ఎందుకు భూమి దున్నుతున్నారనే ప్రశ్న వస్తున్నట్లే ఒక చెట్టు మీద 40 రూపాయలు ఆదాయం ఉంటే 60 రూపాయలు పన్ను ఎలా కట్టగలుగుతారని అనవచ్చును. కాని లోకానికంతకు తెలుసు, మన chloride మహాత్మ్యం. పన్ను పెంచక విధానం chloride

చలామణి ఎక్కువ చేయడానికిగాని ప్రజలను రక్షించడానికి మాత్రం కాదు అందువల్ల ఈ దృష్టితో మీరు ఆలోచించండి. ఈ లెక్కలను మీరు పరిశీలించండి. మన కాంగ్రెసు పార్టీ పేదలు గురించే, గాంధీగారు చచ్చిపోయిన తరువాత మాకు licence యిస్తే మేము అది పట్టుకొని పుట్టామంటున్నారు. పేదల గురించే పుట్టినటివంటివారు ఈ పేదవాడిమీద సంవత్సరానికి 9000 రూపాయిలు tax ఎందుకు వసూలు చేస్తున్నారు. వారికి వచ్చేది 40 రూపాయ్లలు అయితే 60 రూపాయలు పన్ను వేస్తున్నారు. ఇంతకంటె ఘోరం అయింది ప్రపంచంలో ఎక్కడైనా ఉంటుందేమో అలోచించండి. అందువల్ల నేను మొదవిచేసేది, తొందరపడద్దు, ఇప్పుడు కొంపలు మునిగించేమీలేదు ఒక Select Committee వేయండి. దానివల్ల Government prestige పెరుగుతుంది. పోయినసారి 160 మంది వస్తే మీ పార్టీవారు, బొరబాటునో ప్రమాదాటునో ఇప్పుడు 200 మంది మీవాళ్లు అవుతున్నారు. మీ మాట పోవడానికి వీలుంటుందా? అందువల్ల మీ మాట పోతుందనే పట్టింపుతో పోకుండా దయచేసి మీరు ఆలోచించి చేయండి. unilatoral powers ఇస్తున్నారు, చాలా అన్యాయం. ఇది ఏవిధంగా వస్తుందో మీరు ఆలోచించండి. ఇది మళ్ళీ writ కు వెళ్ళకుండా ఉంటుందా? High Court కు? "In prosecution, under Section 35, it shall be presumed, unless the contrary is proved, that the accused person has committed the offence punishable under the section in respect of" నిందితునికి ఎప్పుడూ benefit of doubt ఉండవలెను అనే law ఈరోజు establish అయింది. నింద రుజువు అయ్యేవరకు నిందితుని అమాయకునిగానే గుర్తించకున్నదేగాని law, ఈ విధంగా చెప్పలేదు. ఈ నాడు ఏమో quite contrary గా అంటున్నాను. మేము ఎవరిమీద అయితే charge పెట్టామో అతనిని నిందితునిగా స్థిరపరుస్తున్నాము. వాడు నిందితుడు కాదని రుజువు పరచుకోవలసిన బాధ్యత వాడిదట, గవర్నమెంటుది కాదట. ఇంతకంటె అన్యాయమైన law ఇక ప్రపంచంలో ఎక్కడ ఉంటుంది! అందువల్ల దీనిని మీరు దయచేసి ఆలోచన చేయాలని కోరుతున్నాను. దీనిలో అనేక లోపాలున్నాయి. మామూలు న్యాయశాస్త్ర ధర్మాన్నిబట్టి చూచినా, సామాన్యుని యొక్క జీవితపరిస్థితులనుబట్టి చూచినా చాలా లోపాలు ఉన్నాయి. అసలు Excise D partment రేపు ప్రొద్దున మొత్తం cabinet అందరినికూడా వాళ్లకు money purse లో పెట్టి బజార్లలో త్రాగడానికి వీలు ఇచ్చే అధికారాలు Excise Department లో ఉన్నాయి. మంత్రిగారుకూడా రేపు ఏమి చేయలేరు. ముఖ్యమంత్రిగారు కూడా Excise commissioner కు దండంపెట్టుకొని తిరగాలి తప్ప మరొక అవకాశం రాదు. అందువల్ల, కనీసం ఒకసారి Select Committee దీనిని refer చేయడానికి అంగీకరించాలని తమద్వారా పదేపదే ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను నేను.

శ్రీ జి. శివయ్య:—వారు ఏదో 3 రూపాయలు మామూలు అన్నారు. నాకు అర్థం కావడంలేదు.

శ్రీ జి. లచ్చన్న :—మామూళ్లు అంటే అర్థం కాకపోతే చాలా అన్యాయం. ఈరోజు గవర్నమెంటు రినన్యూ secondary aspect. మామూలు అనేది first aspect.

శ్రీ వి. సత్యనారాయణరావు :—అధ్యక్షా, ఈ బిల్లుమీద దగ్గర దగ్గర 3 రోజులు చర్చ జరిగింది. 27 మంది గౌరవ సభ్యులు పాల్గొని చక్కని సలహాలు ఇచ్చినారు. చాలా సంతోషము. చాలా సూచనలుకూడా చేసినారు. ప్రత్యేకంగా నిన్న మొన్న జరిగిన చర్చలలో, ఎక్కువ Excise భాగానికి, prohibition భాగానికి సంబంధించి చెప్పారు. దాంట్లో ఎక్కువగా opposition వారు చెప్పింది ఏమిటంటే, prohibition ను scrap చేస్తే తప్ప రాష్ట్రానికి, దేశానికి మోక్షం లేదని చెప్పారు.

శ్రీ జి. లచ్చన్న :—అధ్యక్షా, opposition ఎక్కడ ఆ విధంగా చెప్పిందని అనడం అన్యాయం. 160 మంది చెప్పారు.

శ్రీ వి. సత్యనారాయణరావు :—మరి మీకు తెలుసు అధ్యక్షా, ఈ అసెంబ్లీలోనే Prohibition amending Bill మనము pass చేసుకొన్నాము. దాంట్లోకూడా ఈ prohibition area లో ఈ దొంగసారా బట్టీలను జాగ్రత్తగా సక్రమంగా అదుపులోకి తీసుకువచ్చేందుకు punishment ఎక్కువ చేసి కట్టుదిట్టాలు చేయడానికి మనము నిర్ణయించుకొని దానిని pass చేసుకొన్నాము. దానిని కూలంకషంగా Select Committee లో చర్చించుకొన్నారు, ఇక్కడ కూడా చర్చించుకొన్నారు. దానిని pass చేసినాము. Punishment ఉన్నంత వరకు నూతనంగా తీసుకువచ్చిన Excise Act లో కూడా అదే punishment దీంట్లోకూడా పెట్టినాము. పోతే ప్రొహిబిషన్ ఏ విధంగా అమలుజరుగుతోందనేది చర్చనీయాంశం కాదుగాని మిత్రులు చాలా సలహాలు ఇచ్చారు. సరిగా అమలు జరుగుటలేదని, లంచాలు బాగా ఉన్నవని చెప్పారు. అసలు లేవని చెప్పనుగాని లంచాలు అరికట్టుటకు కట్టుదిట్టము చేస్తామని యిదివరకు చెప్పాను, మరొకతూరి చెబుతున్నాను—(interuption) తక్కువ చేయడానికి ప్రయత్నము చేస్తాము. మధ్యపాన నిషేధం ఉన్నప్రాంతాలలో ఏళేపాలు మిత్రులు నిరంజనరావుగారు, యింకా కొందరు చెప్పారు. Model జిల్లా తీసుకున్నదానిలోకూడ ఎక్కువగా సాగుతోందన్నారు. దానితో నేను ఏకీభవించలేను—కృష్ణాజిల్లా తీసుకోని ఆంతకు ముందు పద్ధతికీ యిప్పటి పద్ధతికి కంపేరిటివ్‌గా చూస్తే తెలుస్తుంది. ఆ fact కూడ యిస్తాను. ప్రొహిబిషన్ పాలసీని జాగ్రతగా అమలు చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. లోటుచేయుటలేదు. తుమ్మపాలకేసు విషయం ప్రభుత్వం శ్రద్ధతీసుకుంటున్నది. మాకుసంబంధించిన సిబ్బందిమీదచర్య తీసుకొంటున్నాము. ఫ్యాక్టరీ మానేజిమెంటు మీద కూడ చర్యతీసుకోమని హెచ్చరించాము. దానికి సంబంధించి సంతవరకు గట్టిగా చర్య తీసుకొనుటకు వెనుకాడటలేదు. ఆయుర్వేద మందులద్వారా నాటుసారాపాటలుపెట్టించి అమ్మిస్తున్నారన్నారు. వాస్తవం అడిగట్టుకొన్నాము. చర్యఎంతవరకు తీసుకోవలసిన అవసరం ఉన్నదో అది తీసుకొంటున్నామని మనవిచేస్తున్నాను. ఆయుర్వేద మందుల వంటకు సంబంధించి లైసెన్సులు

యివ్వవలసివచ్చింది. ఇచ్చినప్పటికీ జాగ్రత్తవహించి, ఆ మందులు తయారుచేసే ఫార్మసీస్‌మీద గవర్నమెంటుకూడ కన్నువేసి జాగ్రత్తగా చూడటానికి ప్రయత్నం చేస్తుంది.

ఇక్కడఉన్న ఆబ్కారీ ఆక్ట్ ఎప్పుడో pre-con titution time లో చేసిన చట్టం. హైకోర్టువారుకూడ యిది constitution క్రింద చేసిన ఆక్టు కానందు వలన తదనుగుణ్యంగా యిందులో కొన్ని లేనందువలన సక్రమంగా సరిదిద్దవలసిందని చెప్పినందువలన ఆ ప్రకారం చేయవలసివచ్చింది. ఆంధ్రప్రాంతానికి విస్తరణ చేయాల్సివచ్చినప్పుడు దీనిలో స్వల్పంగా ఉన్నది. అంటే ప్రొహిబిషన్ ఎత్తివేస్తామని కాదు యిప్పుడు మద్యనిషేధం రద్దుచేయాల్సిన అవసరం వచ్చి వప్పుడు—దానికి వత్తిడితెస్తున్నారుగనుక ఆ సమస్య పరిష్కారానికి వచ్చినప్పుడు ప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నప్పుడు ఒక లెజిస్లేషన్ లేకుండా దీనిద్వారా ఒక నోటిఫికేషన్‌లో మద్యపాననిషేధం రద్దు చేసి ఆంధ్రప్రదేశ్‌కు వర్తింపజేయడానికి సంకల్పించాము. దీని మీద రకరకాల ఉపన్యాసాలకు అవకాశంలేదు.

శ్రీ జి. లచ్చన్న :—Notification ద్వారా scrap చేసే అధికారంయిచ్చే సెక్షన్ ఏదో చెబుతారా?

శ్రీ వి. సత్యవారాయణరావు :—చెబుతాను. ఈ Act లో ఉన్న కొన్ని లోపాలు గురించి చెప్పారు. సెక్షన్ గురించి చెప్పారు. Closing of shops గురించి ఉన్నది. First class Magistrate గాని, second class magistrate గాని స్థానిక శాంతికి భంగకరమైన సమయాలలో షాపు మూసివేయాలనే ఆర్డరుయిస్తే ఆకాల ములో లైసెన్సు చార్జుకు rentals యివ్వడమా లేదా అనే సమస్య గురించి గౌ. సభ్యులు చెప్పారు. దానికోసం ప్రభుత్వం అమెండ్‌మెంట్ తెచ్చి మేజిస్ట్రేట్స్ ఎవరైనా పరే ఆ షాపు మూసి వేయాలనే ఆర్డరు యిచ్చినప్పుడు రెంటల్స్ ముదరాయివ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. పిల్లకాయలకు ఉద్యోగాలు యిచ్చే అవకాశం ఉండవప్పుడు, లచ్చన్నగారు చెప్పారు. ప్రభుత్వ ఉద్దేశం కూడా అదే అందువల్ల క్లాజు పెట్టడం సంభవించింది. వారు చెప్పినప్పుడు ప్రత్యేకంగా ఉద్దేశముతో చెప్పారు. గీత పని వారు ఆచరించడానికి కూడ వీలులేదని కూలి తెచ్చుకొంటూ వారావస్థలు పడుతూ, గోచి పెట్టుకొని రాత్రింబవళ్లు కష్టపడే వారి చిన్న పిల్లలకు విద్య లేకుండ చేయడం మంచిది కాదని చెప్పినందున సెక్షన్ పెట్టాము. ఇప్పుడు ఫీజు లేకుండ సౌకర్యం కలుగజేయబడింది. చిన్న పిల్లలు చదువుకొనుటకు అనేకశాలు ఉన్నవి. School Final వరకు ఫీజు లేకుండ చదువుకొనుటకు ప్రభుత్వం ఆవకాశాలు కలిగించింది. తండ్రులవలె అవస్థ పడకుండ విజ్ఞానం సంపాదించుకుని లోటు లేకుండ యితరులతో కూటు ఉండాలనే అభివృద్ధిలోకి రావాలని ప్రభుత్వ ఉద్దేశం వారు విజ్ఞానం సంపాదించుకొని వారి మార్గం వారు చూసుకొనుటకు ఆ సెక్షన్ పెట్టాము. కొంచరు గౌ. సభ్యులు ఆడ వారిని యీ పనులలో నిషేధిస్తే బాగుంటుదని చెప్పారు. భర్తతో కూటు ఆడవారికి భర్తతో కూటు కల్పించడం మంచిదని ఉద్దేశం.

(శ్రీ డి. శివయ్య :—ఆడవారికి సానుభూతి చూపిస్తున్నారు. తెలంగాణాను సై చేస్తారా?

(శ్రీ వి. సత్యనారాయణరావు :—నేను చెప్పింది వారు అర్థం చేసుకోలేదు. ఆడవారికి ఉద్యోగభృతి లేకుండా చేయాలి అన్నారు. అది మంచిది కాదని చెబుతున్నాను. ఇందులో, తెలంగాణా ఆంధ్ర అనే వ్యత్యాసం కాదు; వారికి కూడా భృతి వుంటే మంచిదనే ఉద్దేశ్యమేతప్ప యింకేమీ కాదు.

పోతే, లచ్చన్నగారు ట్రీ టాక్స్ గురించి చెప్పారు. నేను బిల్లును ప్రవేశ పెడుతూ వివరంగా అన్ని విషయాలు చెప్పాను. మాక్సిమమ్ పదయితే పెట్టామో అంతా వెయ్యాలని ప్రభుత్వ ఉద్దేశం కాదు. క్రిందటి దానిలో గైడ్ లైన్స్ లేవు కాబట్టి గైడ్ లైనుగా పెట్టాము తప్ప షెడ్యూలులో వున్న రేట్సుఅంతా విధించాలని ప్రభుత్వ ఉద్దేశం కాదు.

(శ్రీ జి. లచ్చన్న :—'మాక్సిమమ్ ఎంత వున్నా, అంతా వెయ్యం' అన్నారు. దానిని మేము ఎస్యూరెన్స్‌గా తీసుకోవచ్చునా? పది రూపాయిలకు మించితే సంవత్సరానికి గీత పారిశ్రామికుడు తొమ్మిదివేల రూపాయిలు చెల్లించ వలసి వస్తుంది, అది న్యాయమంటారా?

(శ్రీ వి. సత్యనారాయణ రావు :—ఇప్పుడు పేలం చేస్తున్నాం; కో-ఆపరేటివ్ సొసైటీస్‌కు యిస్తున్నాం. వేలంలో పాడుకోవచ్చు తక్కువకు.

(శ్రీ జి. లచ్చన్న :—నూటికి జరుగుతున్నదేమిటో దృష్టిలో పెట్టుకుని చెప్పడం న్యాయం, పన్ను భారం తగ్గించమంటే. వేలంలో తక్కువకు పాడుకోవిచ్చుగదా అంటారేమిటి? మూడు నాలుగు నెలలు తిప్పి తిప్పి పన్ను వేస్తున్నారు. ఆ పద్ధతి అయినా మానుకుంటారా?

(శ్రీ వి. సత్యనారాయణరావు :—దానిని గురించి నేను పెద్దగా చెప్పవలసిన అవసరం లేదనుకొంటాను. వారికి విషయం తెలుసు ఒక గైడ్ లైన్‌గా మాక్సిమమ్ ఫిక్స్ చేస్తున్నామేతప్ప, తప్పకుండా అంత వెయ్యాలని లేదని మనవి చేస్తున్నాను. సొసైటీలకయివ్వడానికే ప్రయత్నిస్తున్నాం. ఇవిధంగా జరుగుతున్నది కూడా. తెలంగాణాలో 18 వేల సొసైటీస్ పని చేస్తున్నవి.

తెలంగాణాలో వున్న గ్రూప్స్ విషయం చెప్పారు. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకునే, గీత కార్మికులకు సహాయం చేయవలయువనే ఉద్దేశంతో, చిన్న చిన్న గ్రూప్స్‌గా వున్నట్లయితే వారికి ఎక్కువ సౌకర్యంగా వుంటుందని క్రిందటి సంవత్సరం 876 గ్రూప్స్ వుంటే—వారు పాడుకొనడానికి అవకాశం వుండాలని, సాధ్యమైనంత వరకూ చిన్న చిన్న గ్రూప్స్ అవసరమని ప్రభుత్వం నిర్ణయం తీసుకుని, వాటిని విడదియ్యాలని ప్రభుత్వం ఆర్డర్స్ జారీ చేసినది, దాని ద్వారా 576 గ్రూప్స్ ఏర్పడ్డాయి, ప్రతి గ్రామానికి షాపు వుండాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. చెట్లులేని ప్రాంతాలలో వారు దూర ప్రాంతాలనుండి వెళ్ళి తెచ్చుకోవడం కష్టమనే ఉద్దేశంతో యీ సౌకర్యం కల్పించబడుతున్నది. ఈ సంవత్సరం 800 వరకూ గ్రూప్స్ చేయాలని చూస్తున్నాం.

అందుకు ప్రయత్నిస్తున్నాం. ఇందులోవచ్చే లాభం గీత కార్మికులు అనుభవించాలనే తప్ప, పెట్టుబడి దారులకు లాభం కలిగించాలని కాదని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. పురుషోత్తమరావు (వర్ధన్నపేట):—ఇప్పుడు ఎన్ని సొసైటీస్, ఎన్ని గ్రూప్స్ వున్నాయి?

శ్రీ వి. సత్యనారాయణరావు:—1855 సొసైటీస్ యిప్పుడు పని చేస్తున్నవి. ఫారిన్ లిక్కర్ షాప్స్ గురించి డాక్టర్ మూర్తిగారు చెప్పారు. వాటిని కూడా అక్కడక్కడ ఎక్కువ చేశాము. ఇంకా పెంచాలను కుంటున్నామని మనవి చేస్తున్నాను.

జి. లచ్చన్నగారు క్లాజు-18 గురించి చెప్పారు. అది మేము కొత్తగా పెట్టిన క్లాజు కాదు. పాత ఆక్టు సెక్షన్ 4 చూస్తే తెలుస్తుంది. అదే తప్ప, కొత్త దేమీకాదు. లైసెన్స్ యిచ్చే పద్ధతికి సంబంధించి రూల్సు వున్నవి. రూల్సు చేసేటప్పుడు.....

శ్రీ జి. లచ్చన్న:—రూల్సు తయారుచేసేది ఆఫీసర్సేగదా, ఆఫీసర్స్ డిస్క్రిమినేషన్‌కు వదిలిపెడుతున్నారు.

శ్రీ వి. సత్యనారాయణరావు:—ప్రభుత్వం చేస్తుంది. శాసనసభ ముందు పెడుతుంది.

శ్రీ జి. లచ్చన్న:—చేసిన తరువాత మా నెత్తిమీద పెడతారు, సరే, చేసేది వారేగదా.

శ్రీ వి. వి. కె. రావు:—లైసెన్సు యిచ్చేటప్పుడు క్వాంటిటీ నిర్ణయిస్తారా?

శ్రీ వి. సత్యనారాయణరావు:—రూల్సు తయారు చేసినప్పుడు ఆ వివరాలు సభ్యులకు తెలియజేస్తాను. ప్రత్యేకంగా పిలువుంటే రూల్సు తయారు చేసేటప్పుడు వారిని కూడా సంప్రదిస్తాం. లచ్చన్నగారిని కూడా సూచనలుంటే యివ్వమనండి. అవి కూడా ఆలోచిస్తాం.

పోతే, సెక్షన్-32 గురించి కూడా వారు చెప్పారు. పవర్ టు కాన్సిల్ లైసెన్సు. ఇది కూడా పాత ఆక్టులో వున్నదే. వారు తప్పుగా వ్యవహరిస్తున్నప్పుడు రూల్సు ప్రకారం అమలుచేయనప్పుడు దానిని చెక్ చేయడానికి యీ అధికారం వుండడం అవసరం. ఇది కొత్త దేమీకాదు. పాత క్లాజే.

శ్రీ జి. లచ్చన్న:—కనీసం 'ని లైసెన్సు ఎందుకు కాన్సిల్ చేయగూడదు? అని నోటీసు యిచ్చి, ఆ అవకాశమైనా కల్పించి చేస్తారా?

శ్రీ వి. సత్యనారాయణరావు:—32-1 లో ఒక ప్రొవిజన్ వుంది. ఆ అవకాశం యిచ్చి చెయ్యాలని వుంది. అది రూల్సులో కూడా పెట్టడానికి ప్రయత్నిస్తామని మనవి చేస్తున్నాను.

ఆలాగే విత్‌డ్రాయల్ ఆఫ్ లైసెన్సు విషయం కూడా. ఏవయినా వార్ బాటున ఎరిక్షా లైసెన్స యిచ్చివుంటే దానిని విత్‌డ్రాచేసే అధికారం కూడా వుండాలి. ఇది చాలా అవసరమని భావించి పెట్టాము. అలాగే లైసెన్సు దారుడు తన లైసెన్సును ఉపయోగించి చేసుకోలేనప్పుడు, ప్రభుత్వానికి తిరిగి అప్పగించే అవకాశం పాత క్లాజెస్‌లో లేదు. కొత్త క్లాజులో సరెండర్ చేసే అవకాశం కలగజేస్తున్నాం.

శ్రీ జి. లచ్చన్న :—30 రోజులు నోటీసు యిచ్చి విత్‌డ్రా చేసే అధికారం ప్రభుత్వం తీసుకుంటున్న దేతప్ప అందులో కారణాలు చెప్పే పద్ధతి వున్నట్లులేదు. కారణాలు కూడా చెప్పేటట్లు చేస్తారా ?

శ్రీ వి. సత్యనారాయణరావు :—కారణాలు యివ్వనక్కరలేదు. సరెండర్ చేస్తున్నప్పుడు....

శ్రీ జి. లచ్చన్న :—విత్‌డ్రావల్‌కు సంబంధించి నేను అడుగుతున్నాను.

శ్రీ వి. సత్యనారాయణరావు :—కారణాలు చెప్పకుండా విత్‌డ్రా చేస్తారనే అనుమానం వుండవలసిన అవసరంలేదు. రూల్సులో అది కూడా పెడతాము.

ఇంక, పాత ఆక్టుప్రకారం, యితర దేశాలనుంచి, యితర రాష్ట్రాలనుంచి దిగుమతి చేసుకుంటున్న లిక్కర్స్‌పై పన్ను విధించే అవకాశంలేదు. వాటితో బాటు మనవద్ద తయారయ్యేవాటి దెబ్బతగలకుండా, రెంటి ధరలనూ సమన్వయ పరచవలసిన బాధ్యత ప్రభుత్వంపై వున్నది. ఆ అవకాశం యిందులో తీసుకొనడం జరుగుతున్నది.

పనిష్‌మెంట్సుకు సంబంధించి క్రిందటిదానిలో వున్నవే యిందులో కూడా పెట్టాము. అక్రమంగా జరుగుతున్నప్పుడు వాటిని అరికట్టాలని యీ కఠినమైన శిక్షలద్వారా చెక్ చేయాలని ఉద్దేశం.

శ్రీ సి. వి. కె. రావు :— ఒక చిన్న క్లారిఫికేషను. కెమిస్టు షాప్‌లో అమ్మవచ్చు; కాని అక్కడ త్రాగడం నేరం అంటున్నారు.

శ్రీ వి. సత్యనారాయణరావు :—పర్మిషన్ యిచ్చినప్పుడు వారు అమ్ముకోవచ్చు. అక్కడ త్రాగి గలాభాచేయగూడదని యీ నిబంధన పెట్టాము. అక్కడ మందుగా త్రాగేవారు కొనుక్కుంటారు.

శ్రీ డి. వెంకటేశం :—సెక్షన్ -18, సబ్-సెక్షన్-3ను కూడా క్లారిఫై చేస్తారా ?

శ్రీ వి. సత్యనారాయణరావు :—చెబుతాను. వేజెస్సి ప్రాంతంలో వీకొండజాతులవారికి యిప్పుడు కూడా అది అమలులోవున్నది సాధా కాచుకొని త్రాగవచ్చు మన పర్మిషన్. అక్కరలేదు,

(శ్రీ) డి. వెంకటేశం :—నా పాయింట్ అది కాదు. విశేజెన్స్‌లో నూటికి 90 మంది మాన్యుఫాక్చర్ చేసే వారు వుంటారు. ఏజెన్సీ వారికి యిచ్చిన అవకాశం వీరికి కూడా యివ్వకపోవడం శోచనీయం. తెలంగాణాలో కూడా గుడుంకా, వారు లైసెన్సు లేకుండా కాచుకొనడానికి ప్రభుత్వం అవకాశం యిస్తుందా ?

(శ్రీ) వి. సత్యవాగాయణరావు :—ఏ పరిస్థితిలోనూ యివ్వదు. ఇది ప్రత్యేకంగా ఏజెన్సీ ప్రాంతానికి సంబంధించినది.

చెట్ల రిజర్వేషను విషయం లచ్చన్నగారు చెప్పారు. రైతు తను స్వంతానికి ఉంచుకోవాలనుకున్నప్పుడు, ప్రభుత్వానికి నోటిఫై చేసేముందు తెలియబరచాలి. ఆది 17 మాసాలవరకూ అమలులో వుంటుంది. ఇందులో సందేహపడవలసిన దేమీలేదు. ఇది చాలా అవసరమని, యీ అవకాశం కల్పించవలసినదిగా తెలంగాణా గీత కార్మికులు చాలామంది అడుగుతున్నారు. ఈ అవకాశం యిందులో కల్పిస్తున్నాం. దీనివలన రైతుకు నష్టంలేదు. ఇంతవరకూ ఆంధ్రలో యిది అమల్లోలేదు, దీనివలన, యీ పద్ధతిలో ఆంధ్రలో కూడా అమలులోనికి వస్తుంది.

(శ్రీ) జి. లచ్చన్న :—రైతు ఏదయినా చెట్టు గీసుకొనడానికి యిష్టం లేకపోతే గవర్నమెంటుకు తెలియజెయ్యాలన్నారు. 17 మాసాలు అనే దానిలో నాకింకా సందేహం వుంది. ఈ మధ్యలో అతనికి గీసుకొనడానికి వీలు కలిగితే, వాలుగు మాసాలతరువాత, అతను తీసుకుంటానని తెలిపితే, గవర్నమెంటు ఒప్పుకోవడం వలన వచ్చేమీ లేదుగదా. ఈ క్లైమ్‌ఫిక్సేషన్ యిట్లా ఎందుకు వుండాలి ? దీనిని పునఃపరిశీలిస్తారా ?

(శ్రీ) యి. వాడపల్లి (శ్రీకాళహస్తి) : —ఇప్పుడు గీసేవారిపైన ఒత్తిడిలేదు. అమ్మేవారిపై కూడలేదు,. ప్రతాగేవారు హరిజనులపైన, గిరిజనులపైన సంబంధీ ఖాతాలో చెట్టడానికి సవరణలు చేయాలని కోరుతున్నాను. దానివల్ల వచ్చే ఆదాయంకూడ ఈరెండుజాతులకే ఎక్కువగా వినియోగించాలనికూడ కోరుతున్నాను.

(శ్రీ) వి. సత్యవాగాయణరావు: —లచ్చన్నగారు చెప్పారు. వారికి ఆ సందేహం వుండవలసిన పనిలేదని మనవిచేస్తున్నాను.

(శ్రీ) వావిలాల గోపాలకృష్ణయ్య : —వాడపల్లిగారు ప్రతాగడమనేది హరిజనులకే మోవాపలి యిస్తున్నారు. గీచేవారిమీద నేరంలేదు, అమ్మేవారి మీద లేదు. ప్రతాగేవారిమీద నేరం పెట్టారు కనుక హరిజనులమీద ఎక్కువ పడుతుంది అంటున్నారు. ప్రతాగడ్డి ఒక్క హరిజనులేకాదు, తక్కినవారుకూడ వేసుకుంటున్నారు.

(శ్రీ) జి. లచ్చన్న:—అందరూ ప్రతాగుతున్నా, కేసులుమాత్రం హరిజనుల మీద మాత్రమే ఎక్కువపెడతారని వారిద్దరు.

(శ్రీ) వి. సత్యనారాయణరావు :—చెట్లుగురించి కంప్లయింట్సు వస్తున్నాయి. దానినిగురించి నిర్ణయంకూడ తీసుకున్నాను. భూకామందులు యిష్టపడకుండా, రిజర్వుచేసుకుంటామని మొదట డబాయించడం, తరువాత చాటుగా ఎక్కువరేటు వచ్చినప్పుడు యివ్వడం జరుగుతోందని కంప్లయింట్సు వస్తున్నాయి. అందువల్ల ఒకసారి రిజర్వుచేసుకున్న చెట్లు ఆసంవత్సరంలో మళ్లా గీసుకోడానికి అవకాశంలేకుండా, మూడవసంవత్సరం వచ్చేవరకు రిజర్వుగానే వుండాలని పెట్టాము.

(శ్రీ) సి. వి. కె. రావు :—చెట్లుకు ఎంతకట్టు వస్తుంది?

(శ్రీ) వి. సత్యనారాయణరావు :—ఆలెక్కలు అచ్చన్నగారు చెప్పారు కదా. హాక్కేమాలికానా చెట్టు ఆసామికి రావలసినభాగం—నూటికి రు. 25 లు యివ్వాలనివుంది. ఆక్టులో గైడ్‌లైన్‌గా రు. 50 లు అనిపెట్టాము. అంతే అంతకంటే మించకూడదని మాక్జిమం పెట్టాము తప్ప మరేమీకాదు. రైతులకు సరిగ్గా అందే పద్ధతిగురించి సభ్యులు సూచనలు చేశారు. రాజేశ్వరరావుగారు చెప్పారు-రూల్సు ఫ్రేమ్ చేసేటప్పుడు జాగ్రత్తగా ఆలోచించి రైతులకు సరాసరి డబ్బు అందేటట్లు చేస్తామని మనవిచేస్తున్నాను. సెలక్టుకమిటికి పంపించవలసిందని మిత్రులు చాలామంది చెప్పారు. దీనిని గురించి చాలచర్చ జరిగింది. పబ్లిక్ ఒపినియన్‌కు పంపించమని చెబుతున్నారు. మనమంతా పబ్లికు ఒపినియను రిప్రజెంటు చేస్తున్నాము. దీనిని సెలక్టుకమిటీకిగాని, పబ్లికు ఒపినియనుకుగాని పంపించవలసిన అవసరం లేదని మనవిచేస్తూ అమెండుమెంట్సు లేకుండా దానిని pass చేయాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh Exise Bill, 1968, be read a first time."

The motion was adopted.

Sri V. Satyanarayana Rao :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Excise Bill, 1968, be read a second time."

Mr. Deputy Speaker :—Motion moved.

Sri R. Mahananda :—Sir, I beg to move :

"That the Bill be circulated for eliciting public opinion."

Mr. Deputy Speaker :—Motion moved.

(Pause)

Mr. Deputy Speaker :— The question is :

"That the Bill be circulated for eliciting public opinion:"

The motion was negatived.

Sri K. Govinda Rao :—Sir, I beg to move :

"That the Bill be referred to a Select Committee '.

Mr. Deputy Speaker :—Motion moved.

Sri Ch. Rajeswara Rao :—Sir, I move :

"That the Bill be referred to a Joint Selection Co mittee."

Mr. Deputy Speaker :—Motion moved.

Sri Ch. Rajeshwara Rao :—Sir. I beg to move :

"That the Bill be referred to the Regional Committee."

Mr. Deputy Speager :—Motion moved.

శ్రీ కె. గోవిందరావు :—అధ్యక్షా, దీనిని సెలక్టు కమిటీకి పంపించాలని కోరడంలో మొదటికారణం ఏమంటే—ఇంతకు చుందు ఆంధ్ర ఏరియాలో మనం తెచ్చిన బిల్లును సెలక్టు కమిటీకి పంపించాము. ఇది ఆంధ్రప్రదేశ్ కంతటికీ సంబంధించిన బిల్లు. చాల బ్రహ్మాండమైన బిల్లు. ఇది సామాన్యుల కెవ్వరికీకూడ అర్థము కాదు. దీని డైరెక్షను ఏమిటో—ఇది క్రమక్రమముగా ప్రొహిబిషను తీసేయడానికి పెట్టిన బిల్లో—క్రమంగా ఎప్పుడో ఒకప్పుడు ఒక చిన్న నోటిఫికేషనుతో దీని పని కాస్తా అయిపోతుందన్నట్లుగా అబ్జక్ట్స్ అండ్ రీజన్సులో చెప్పారు. తరువాత, వారు చెప్పినదానినిబట్టి చూస్తే మాకు అటువంటి ఉద్దేశమేమీ లేదు, నోటిఫికేషను పెట్టాముతప్ప—దానితో సంతృప్తిపడండి అంటున్నారు. ఇది రెండు తలల పామువలాగా కనుపిస్తోంది. దీనినెలా అర్థం చేసుకోవాలో మాకు తెలియడంలేదు. క్రమముగా అసలు ఏమి చేయబోతున్నారో, ఎక్సైజ్ ఇంస్పెక్షను చేయబోతున్నారో, లిబరలైజేషనో, రిలాక్సేషను చేయబోతున్నారో లేక బ్రుయరీస్ కొత్తవి తేబోతున్నారో, అవి పెట్టినతరువాత అవి ఎవరినీ క్రాగవద్దు అని, క్రాగితే అరెస్టులు చేస్తామని, జుల్మానాలు వేస్తామని చెబుతున్నారో తెలియడంలేదు. కొంచెం కాకపోతే కొంచెమైనా అర్థం కావాలిగదా. ఇటువంటి చట్టం స్టాట్యూట్ బుక్‌లో పెట్టితే వండర్‌ఫుల్‌గా వుంటుంది. ఏరాష్ట్రంలోనైనా ఇటువంటి చట్టము తయారవుతుందని నేను అనుకోవడంలేదు. ఆంధ్ర ఏరియాకు ఒకటి పెట్టారు, ఆంధ్ర ఏరియాలో ఆపరేషనులో వున్నది అది అల్లా వుండగా ఆంధ్రప్రదేశ్ కోసం ఇంకొకటి చేస్తున్నాము అంటున్నారు. దీని అర్థము ఏమిటి? వారి మనసులో వున్నది ఏమిటో మాకు అర్థం కానక్కరలేదా? తెలంగాణాలో మాత్రమే వర్తిస్తుందంటున్నారు తెలంగాణా ఏరియా బిల్లు అని ఎందుకు అనకూడదు అంటే ఇది రీజినల్ కమిటీకి పోకుండా చేయడంకోసము, దీనిని సర్కంవెంట్ చేయడానికి పెట్టారేమోనవే అనుమానంకూడ కలుగుతోంది. ఇది రీజినలు కమిటీకి వెడితే అక్కడ వున్న సభ్యులంతా కాదంటారేమోనవే అనుమానంతో ఇట్లా చేశారవే మా అనుమానం. యూనిఫార్మిటీ తెస్తామని ప్రతిసారీ అంటూ వుంటారు. లాండ్ రెవెన్యూ విషయములో—నీటిపన్ను తెలంగాణాలో ఎక్కువ వుంటే ఆంధ్రప్రాంతానికికూడ తెచ్చి యూనిఫార్మిటీ అంటారు. ఆంధ్రప్రాంతంలో ఎక్కువ వుంటే యావ్‌రేజ్ చేసి కోతి ఉన్నముక్క పంపకమువలె చేస్తారు. ఇప్పుడు ఇక్కడ ఎక్సైజు డ్యూటీని పెంచారు—పది రూపాయలు ఈతచెట్టుకు, 12 రూ. లు కాడిచెట్టుకు పెట్టారు. ఇక్కడ 15 రూ. లు పెట్టారు. ఇదేమి యూనిఫార్మిటీ?

Mr. Deputy Speaker :—I cannot give you enough time.

శ్రీ కె. గోవిందరావు :—మా హాక్కులు మీరు కాపాడకపోతే ఎట్లా? ఇది ఒక పెద్ద—ఆంధ్రప్రదేశ చట్టము. ప్రొహిబిషన్ను రద్దు చేయమంటున్నారు. వారు చెప్పిన argument బాగానే వుంది. చేయకపోతే ఆంధ్రదేశములో alternative గురించి ఏమి ఆలోచిస్తున్నారు. తెలంగాణాలో ప్రొహిబిషన్ లేకపోయినా illicit distillation గురించి ఏమి ఆలోచిస్తున్నారు? ఆంధ్రప్రదేశ్ మొత్తములో illicit distillation సమస్యను ఏవిధముగా పరిష్కారము చేయ బోతున్నారు? మీరు ఒక పరిష్కారము చెబుతున్నారు; మేము ఒక పరిష్కారం చెబుతున్నాము. కేపలం శిక్షలు వేస్తే అంతా పరిష్కారము అవుతుందని మీరు అంటున్నారు. బొంబాయిలోను మిగతాచోట్ల cheap liquor ను తయారుచేసే ప్రయత్నం చేస్తున్నారు ఆవిధంగా ప్రజలకు అందజేస్తే కొంత అయినా illicit distillation తగ్గడానికి అవకాశము వుంటుంది. మేము ఈరకంగా పరిష్కారము చేయాలని అంటున్నాము. మేము helpful suggestions జాగ్రత్తగా ఆలోచించి చేస్తున్నాము. వాటిని ఆలోచించండి. ఇంతకుముందు చెళ్ళే పద్ధతిలోనే రెండు తలకాయల వ్యవహారముగా ఆలోచిస్తే ప్రజలలో ప్రభుత్వముపై confidence పోతుంది. ఇంతకుముందు ఒక మిత్రుడు చెప్పినట్లు Excise officials కు డిమాండ్ పెరిగిపోయింది. కొన్నాళ్ళు ఇట్లాగే పోతే Excise portfolio కు డిమాండు ఎక్కువ అవుతుందని మనవిచేస్తున్నాను.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—దీనిని integrated Act అని చెస్తున్నాము. దానిని self-concerted Act అంటే బాగుంటుంది. ఆంధ్ర ఏరియాలో ప్రొహిబిషన్ lighten చేస్తున్నాము అన్నారు. ఆంధ్ర ఏరియాకు దానిని extend చేస్తాము అన్నారు. ఎప్పుడు అంటే ఎప్పుడో!! ఎందులోను sincerity అనేది లేదు. Excise అమలు చేయడంలోకాని ప్రొహిబిషన్ అమలు చేయడంలోకాని sincerity ఎక్కడా లేదు. ఉద్యోగులనుకూడా మొదట excise కు తీసుకున్నారు; తరువాత సేల్సుటాక్సుకు పంపారు; చివరకు పోలీసుకు hand over చేశారు. దానిలో ప్రొహిబిషన్ అన్నారు; తరువాత క్రింద ఉద్యోగులు పైకి వెళ్ళారు; పైవాళ్ళు క్రిందకు వచ్చారు. సంపాదించుకునే వాళ్లసంగతి అట్లా ఉంచితే మర్యాదగా ఉండేవాడికి cadre లో నష్టము వచ్చింది. పైకి వచ్చినవాళ్ళుకూడా పరమపద సోపానపటంలో పామునోట్లో పడ్డట్లు క్రిందకు దిగిపోయారు. Bill ను integrate చేసేటపుడు లా కమిషన్కు పంపి వుంటే బాగుండేది. Integration లోని ఇబ్బందులను వారు చూసేవారు. లా కమిషన్కు పంపక, సెలక్టు కమిటీకి పంపక Executive తయారు చేసిన బిల్లును యిక్కడే ఒప్పుకోవాలంటే ఎట్లా? సెలక్టు కమిటీకి అయినా పంపితే కొంతవరకు బాగా ఉంటుందని మనవిచేస్తున్నాను.

Mr. Deputy Speaker :—The question is :

"That the Bill be referred to a Select Committee."

The motion was declared negatived.

Sri Vavilala Gopalakrishnayya demanded division.

the House then divided.

Ayes :—30 Noes : 86

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

' That the Bill be referred to a Joint Select Committee."

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That the Bill be referred to the Regional Committee."

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That the Andhra Pradesh Excise Bill, 1968, be read a second time."

The motion was adopted.

CLAUSE 2

Sri V. Satyanarayana Rao :—Sir, I beg to move :

" In sub clause 9 (d) of clause 2 after the words "narcotic drugs" insert the word "and".

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause 9 (d) of clause 2 after the words " narcotic drugs " insert the word "and".

The motion was adopted.

Mr. Deputy Speaker :—The question is :

"That clause 2, as amended, do stand part of the Bill."

The motion was adopted.

Clause 2 as amended, was added to the Bill.

CLAUSE 3

Sri R. Mahananda :—Sir, I beg to move :

"In sub-clause (1) of clause 3 after the words 'appoint an officer' insert the words "a member of the Board of Revenue."

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause 1 of clause 3 after the words 'appoint an officer' insert the word "a member of Board of Revenue."

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That clause 3 do stand part of the Bill."

The motion was adopted.

Clause 3 was added to the Bill.

CLAUSE 4

Mr. Deputy Speaker :—The question is :

"Clause 4 do stand part of the Bill."

The motion was adopted.

Clause 4 was added to the Bill.

CLAUSE 5

Sri R. Mahananda :—Sir, I beg to move :

"In clause 5 after the words 'Deputy Commissioner' insert the words "one of the Secretaries of the Government as an ex-officio."

Mr. Deputy Speaker :—Amendent moved :

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"In clause 5 after the words 'Deputy Commissioner' insert the words "one of the Secretaries of the Government as an ex-officio."

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 5 do stand part of the Bill."

The motion was adopted.

Clause 5 was added to the Bill.

CLAUSE 6

Sri R. Mahananda :—Sir, I beg to move :

"In sub-clause 1 of clause 6 after the words 'Excise Superintendent' insert the words "the Revenue Divisional Officer of the area as an ex-officio."

Mr. Deputy Speaker :—Amendment moved :

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (1) of clause 6 after the words 'Excise Superintendent' insert the words "the Revenue Divisional Officer of the area as an ex-officio."

The motion was negatived.

Sri R. Mahananda :—Sir, I beg to move :

"In sub-clause 2 of clause 6 after the words 'Assistant Excise Superintendents' insert the words "the Tahsildars of the area as an ex-officio."

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause (2) of the clause 6 after the words 'Assistant Excise Superintendents' insert the words "the Tahsildars of the area as an ex-officio."

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 6 do stand part of the Bill."

The motion was adopted.

Clause 6 was added to the Bill.

CLAUSE 7

Sri R. Mahananda : Sir, I beg to move :

"In sub clause 1 of clause 7 after the words 'Excise Inspectors' insert the words "taking from the list of retrenched personnel of the Government."

"Delate Sub-clause 2 of Clause 7".

"Delete Sub-section 3 of Clause 7".

Mr. Deputy Speaker :—Amendments moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"In sub-clause 1 of clause 7 after the words 'Excise Inspectors' insert the words "taking from the list of retrenched personnel of the Government."

The motion was negatived

Mr. Deputy Speaker :—The question is :

"Delete sub-clause 2 of clause 7".

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"Delete sub-clause 3 of clause 7."

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 7 do stand part of the Bill."

The motion was adopted.

Clause 7 was added to the Bill.

CLAUSES 8 TO 15

Mr. Deputy Speaker :—The question is :

"That clauses 8 to 15 do stand part of the Bill."

The motion was adopted,

Clauses 8 to 15 were added to the Bill.

CLAUSE 16

Sri V. Satyanarayana Rao :—Sir, I beg to move :

"Delete clause 16, re-number the subsequent clauses suitably and alter the internal references in the Bill to the clauses so re-numbered accordingly."

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

"Delete clause 16, re-number the subsequent clauses suitably and alter the internal references in the Bill to the clauses so re-numbered accordingly."

The motion was adopted.

Clause 16 was deleted.

CLAUSE 17

Mr. Deputy Speaker :—The question is :

"That clause 17 do stand part of the Bill."

The motion was adopted.

Clause 17 was added to the Bill.

CLAUSE 18

Sri T. Purushotham Rao :—Sir, I beg to move :

"For clause 18 substitute for following :

"The Government shall grant licences on auniform policy under prescribed rules for a fixed period to the persons who are professionals."

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is :

For clause 18 substitute the following :

The Government shall grant licences on a uniform policy under prescribed rules for a fixed period to the persons who are professionals."

The motion was negatived.

Sri N. Raghava Reddy :—Sir, I beg to move :

"Add the following as sub-clause 2 of clause 18.

'A lease shall be given to the Tappers co-operative society whenever a Co-operative Society applies for the grant of lease to the appropriate authority."

Mr. Deputy Speaker :—Amendment moved.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :—మంత్రిగారు స్వయంగా చెప్పారు. కో ఆపరేటివ్ సొసైటీలకు యివ్వడానికి ఉద్దేశ్యము ఉంది అని చెప్పినారు. కనుక యీ సవరణను యాక్సెప్టు చేయడం మంచిది. టాపర్సుకి యిచ్చే పద్ధతి ఉన్నది అని చెప్పినారు. కాబట్టి యెక్కడయినా రిజిస్టరయిన సొసైటీ కోరితే తప్పని సరిగా వారికి యివ్వాలని చేర్చే క్లాజు కనుక దీనిని తప్పనిసరిగా అంగీకరించాలని కోరుతున్నాను.

(శ్రీ పి. సత్యవారాయణరావు :—కొన్ని షెడ్డు ప్రోగ్రాముగాయిస్తున్నాము

Sri D. Venkatesam :— Even in the reply, the Minister has agreed that it will be leased out to co-operative societies, that preference will be given to co-operative societies.

(శ్రీ పి. సత్యనారాయణరావు :—ప్రిఫరెన్సు అని చెప్పలేదు. షేడ్జు ప్రోగ్రాము క్రింద యిస్తామన్నాము. ఆంతకంటె యేమీ చెప్పలేదు.

Mr. Deputy Speaker :— The question is :

"Add the following as sub-clause (2) of clause 18.

"A lease shall be given to the Tappers co-operative society whenever Co-operative Society applies for the grant of lease to the appropriate authority.,"

The motion was declared negatived.

Sri N. Raghava Reddy demanded division.

The House then divived thus.

Ayes: 31 Noes: 78.

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is:

"That Clause 18 do stand part of the Bill.

The motion was adopted.

Clause 18 was added to the Bill.

CLAUSE 19

Mr. Deputy Speaker :—The question is:

"That Clause 19 do stand part of the Bill."

The motion was adopted.

Clause 19 was added to the Bill.

CLAUSE 20

Sri T. Purushotham Rao :— Sir, I beg to move:

"For clause 20 substitute the following:

"The licence shall be free to employ children under such age as may be prescribed with a remuneration who come from the poor tapper class."

Mr. Deputy Speaker :— Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is:

"For clause 20 substitute the following:

"The licencee shall be free to employ children under such age as may be prescribed with a remuneration who come from the poor tapper class."

The motion was negatived.

Mr. Deputy Speaker :— The question is:

"That Clause 20 do stand part of the Bill."

The motion was adopted.

Clause 20 was added to the Bill.

(శ్రీ డి. అచ్యుత్ :—ఈ చెట్ల ఫీజు ఆరోజుకు సంబంధించినదే ముఖ్యమంత్రి యిప్పుడున్న పాయింటు అర్థీకరించడానికి వీలుకాదు.

(శ్రీ) పి. సత్యనారాయణ రావు :—లైసెన్సు ఫీజు అంటే రెంటల్.

(శ్రీ) జి. లచ్చన్న : —పూర్తి నష్టపరిహారం యిస్తామని చెప్పండి.

Sri V. Satyanarayana Rao :—Sir, I beg to move:

"Omit the provision to sub-clause (2) of clause 21."

"For sub-clause (3) of clause 2 substitute the following:

"(3) The licensee shall not on account of the closure of his shop under this section be entitled to any compensation, except to the refund of such licence fee paid by him in respect of the shop as is proportionate to the period during which the shop is required to be kept closed under this section.'

Mr. Deputy Speaker :—Amendments moved.

(Pause)

Mr. Deputy Speaker :—The question is:

"Omit the proviso to sub-clause (2) of clause 21."

The motion was adopted.

Mr. Deputy Speaker :—The question is:

"For sub-clause (3) of clause 21 substitute the following:

"(3) The licensee shall not. on account of the closure of his shop under this section. be entitled to any compensation, except to the refund of such licence fee paid by him in repect of the shop as is proportionate to the period during which the shop is required to be kept closed under this section."

The motion was adopted.

Mr. Deputy Speaker :—In view of the Government amendments, I do not think Mr. Mahananda's amendments are necessary. The question is:

"That Clause 21, as amended, do stand part of the Bill."

he motion was adopted.

Clause 21, as amended, was added to the Bill,

CLAUSES 22 TO 24

Mr. Deputy Speaker :—The question is :

"That Clauses 22 to 24 do stand part of the Bill."

The motion was adopted.

Clause 22 to 24 were added to the Bill.

CLAUSE 25

Sri N. Raghava Reddy : — Sir, I beg to move:

"Delete sub-clauses (1) and (2) of clause 25."

"In sub-clause (3)' of clause 25 for the words 'Where the owner or.... ..so notified, he" substitute the words "the owner or other person in possession of the excise trees tapped".

Mr. Deputy Speaker :—Amendment moved.

(శ్రీ ఎన్. రామవరెడ్డి :—రిజర్వు చేసుకొనే అధికారం ఉండవద్దు అని సవరణ సారాంశము. తెలంగాణాలో ప్రత్యక్ష అనుభవం ఉంది. వాస్తవంగా రైతులు గీసుకోకుండా పెట్టుకోవాలని కోరడంలేదు. యే గ్రామంలోనైనా సరే భూ స్వాములకు వ్యతిరేకంగా వేలంలో పాల్గొంటున్నవారిని అప్పులు పెట్టడానికి వచ్చే సంవత్సరం నా వారికి వేలంలో యివ్వకుండా లేకపోతే మొత్తం రిజర్వు చేయించుకుంటామని చెప్పడం, వేయి రెండువేలు కాజేయడం జరుగుతుంది. అందుకోసం యీ అధికారం అవసరం లేదనేది యీ సవరణ యొక్క ఉద్దేశ్యము. ఎట్లాగు యిచ్చే డబ్బు యిస్తున్నప్పుడు యిది ఉండవలసిన అవసరం లేదు ఆయితే ఒక విషయం విచారణీయంగా ఉంది. సెక్రటరియేటులో అధికారి దగ్గర వ్రాయబడి వచ్చినదానిని చూస్తారు తను సంఖ్యాబలంతో పాసు చేయించుకోవాలని చూస్తున్నారు తప్ప ప్రజాప్రతినిధులైన మేము చెప్పే మాటలను వినిపోవడం ఘోరంగా ఉంది. ఇకనైనా అక్కడ ఉండే వాస్తవ పరిస్థితులను గుర్తిస్తారని ఆశిస్తున్నాను.

Mr. Deputy Speaker :—The question is :

"Delete sub-clauses (1) and (2) of clause 25."

The motion was negatived.

Mr. Deputy Speaker ; —The question is :

"In Sub sub-clause (3) of clause 25 for the words "Where the owner or . so notified, he " substituted the words 'the owner or other person in possession of the excis- trees tapped.'

The motion was negatived.

Mr. Deputy Speker : — The question is :

"That Clause 25 do stand part of the Bill."

The motion was adopted.

Clause 25 was added to the Bill.

CLAUSE 26

Sri V. Palavalli :— Sir, I beg to move:

"In clause 26 delete the words or if the excise trees do not belong.. knowledge".

Mr. Deputy Speaker :—Amendment moved.

(Pause)

Mr. Deputy Speaker : The question is :

"In clause 26 delete the words or if the excise trees do not belong.... knowledge".

The motion was negatived.

Mr. Deputy Speaker :—The question is :

"That Clause 26 do stand part of the Bill."

The motion was adopted.

Clause 26 was added to the Bill.

CLAUSE 27

Sri T. Purushotham Rao :—Sir, I beg to move :

"In clause 27 for the words "fifty percent" substitute the words "twenty five percent".

Sri Ch. Rajeswara Rao :—Sir, I beg to move:

"In clause 27 for the words" and shall be deposited as may be prescribed substitute the words and shall be paid directly by him to the owner or other person in possession of excise trees who is entitled to it.

Mr. Deputy Speaker :—Amendments moved.

